అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

www.navatelangana.com

శనివారం 20-1-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 | సంచిక : 19 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | www.navatelangana.com | 16 పేజీలు | వెల : 6.50

రాహుల్ యాత్రపై అసోంలో కేసు

- నిబంధనలు పాటించలేదని ఎఫ్ఐఆర్
- తప్పుబట్టిన కాంగ్రెస్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ తలపెట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర'పై అసోంలో కేసు నమోదైంది. జోర్హాట్ పట్టణంలో అనుమతించిన మార్గంలో కాకుండా ఇతర మార్గంలో వెళ్లారన్న ఆరోపణలపై యాత్ర చేస్తున్న రాహుల్, యాత్ర ప్రధాన నిర్వాహకుడు కె.బి. బైజూలపై జోర్హాట్ సర్దార్ పోలీసు స్టేషన్‌లో ...15లో



యజమాని మోడీనా? మిశ్రానా?

- పూజారులు, ఆలయ ట్రస్ట్ చీఫ్, వేడుకలో నిమగ్నమైన వ్యక్తుల విరుద్ధ ప్రకటనలు
- అయోధ్యలో 'ప్రాణప్రతిష్ట' కర్త విషయంలో గందరగోళం

న్యూఢిల్లీ : ఈనెల 22న అయోధ్యలోని రామమందిరంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం జరగనున్నది. జనవరి 16 నుంచి ప్రాణప్రతిష్ఠ కోసం ఆచార కార్యక్రమాలు ప్రారంభమైనప్పటి నుంచి ఆలయ ట్రస్ట్ సభ్యుడు అనిల్ మిశ్రా, ఆయన భార్య యజమానుల లాగా మతపరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అయితే, ప్రాణ ప్రతిష్ఠను పర్యవేక్షించే పూజారులు, ఆలయ ట్రస్ట్ చీఫ్‌తో సహా ఆచార వ్యవహారాల్లో నిమగ్నమైన వ్యక్తులు జనవరి 22న యజమానిగా మోడీ ఉంటారా? లేదా మిశ్రా ఉంటారా? అనే దానిపై పరస్పర విరుద్ధమైన స్వరంతో మాట్లాడారు.

లౌకిక దేశంగా ఉన్న భారత్‌కు ప్రధానిగా ఉన్నప్పటికీ, 2020 ఆగస్టులో జరిగిన ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో మోడీ యజమానిగా వ్యవహరించారని విమర్శలు వచ్చాయి. ఇటీవల, ప్రతిపక్ష పార్టీలు, హిందూత్వ మద్దతుదారులు కూడా ...15లో

తీవ్ర అధికార దుర్వినియోగం !

- 22న ఒక పూట సెలవుపై సీపీఐ(ఎం) విమర్శ



న్యూఢిల్లీ : అయోధ్యలోని రామ మందిరంలో జరిగే రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఉద్యోగులు పాల్గొనేందుకు వీలుగా ఈ నెల 22న ఒక పూట సెలవును ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను ...15లో

రాష్ట్రానికి పెట్టుబడులు

రూ. 40,232 కోట్లు

- 200 సంస్థలతో సీఎం రేవంత్ సంప్రదింపులు
- విజయవంతంగా ముగిసిన దావోస్ పర్యటన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవంతమైంది. రూ.40,232 కోట్ల పెట్టుబడుల ఒప్పందాలతో తెలంగాణ కొత్త రికార్డు నెలకొల్పింది. గత ఏడాది దావోస్‌లో తెలంగాణ రాష్ట్రం సాధించిన పెట్టుబడుల మొత్తం కంటే ఇది రెండింతలు ఎక్కువ. అదానీ గ్రూప్, జేఎస్ డబ్ల్యూ, వెబ్‌వర్క్స్, టాటా టెక్నాలజీస్, బీఎల్ ఆగ్రో, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్స్ గ్రూప్ హెూల్డింగ్స్, గోడి ఎనర్జీ, అరజెన్ లైఫ్ సైన్సెస్, ఇన్నోవెరా ఫార్మాస్యూటికల్స్, క్యూ సెంట్రియో, సిస్ట్రా, ఉబర్, ఓ9 సొల్యూషన్స్ తదితర కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ ఫోరమ్‌లలో మాట్లాడారు. చిన్న, సన్నకారు రైతుల పక్షాన నిలబడాలని ప్రపంచ దిగ్గజ కంపెనీలకు పిలుపునిచ్చారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే ప్రక్రియకు సహకరించాలని కోరారు. మరో సదస్సులో మాట్లాడుతూ హైదరాబాద్‌ను ఆసియా మెడికల్ టూరిజం రాజధానిగా మార్చడానికి హెల్త్ కేర్‌ను సాఫ్ట్‌వేర్‌తో సమ్మిళితం చేయాలన్నారు. ఖరీదైన హెల్త్ కేర్ సేవల ఖర్చులను తగ్గించేందుకు అమెరికా, యూరప్ దేశాలు పని చేస్తున్నాయని తెలిపారు. హెల్త్ కేర్ సేవలను అందరికీ అందుబాటులో ఉంచేందుకు, అధునాతన వైద్య సేవలను మారుమూల ప్రాంతాల ప్రజలకు చేరుకోడానికి డిజిటల్, సాంకేతికను ఉపయోగించాలని సీఎం సూచించారు. ముఖ్యమంత్రితో సమావేశమైన భారతీయ పారిశ్రామికవేత్తలు, గ్లోబల్ బిజినెస్ లీడర్లందరూ తెలంగాణలో కొత్త ప్రభుత్వం అనుసరించిన వ్యాపారం, స్నేహ దృక్పథానికి సంపూర్ణంగా మద్దతు ప్రకటించారు. దావోస్‌కు రావడం.. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన వ్యాపారవేత్తలను కలుసుకోవటం సంతోషంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 'అభివృద్ధితో పాటు సంక్షేమం అందించాలంటే పెట్టుబడులు, వృద్ధి కలిసి రావాలి. తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు నిరంతరం మా ప్రయత్నం కొనసాగుతుంది. పారిశ్రామికవేత్తలందరూ హైదరాబాద్‌కు రావాలి...' అని సీఎం స్వాగతం పలికారు.



థేమ్స్ రివర్ పాలక మండలి అధికారులతో రేవంత్‌రెడ్డి చర్చలు

ప్రపంచ సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం



- లండన్‌లో ఎంపీల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి 3లో..

మూసీకి పునరుజ్జీవం..

- లండన్ టూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి
- థేమ్స్ రివర్ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీతో చర్చలు వివరాలు 3లో
- రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కోసం కుదిరిన ఒప్పందం



అది నిజంకాదు..

కేఆర్ఎంబీకి ప్రాజెక్టుల అప్పగింతపై మంత్రి ఉత్తమ్

- సీతారామ ప్రాజెక్టుపై కేసీఆర్ అబద్ధాలు చెప్పారు
- అదో భారీ కుంభకోణం : భట్టి విమర్శ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ పరిపాలనలో ప్రజాధనం దుర్వినియోగమైం దని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పగించడానికి ప్రభుత్వం అంగీకరించలేదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ పదేండ్ల కాలంలో ప్రాజెక్టులకు జాతీయ హోదా కోసం ఫార్మాట్‌లో దరఖాస్తు చేయలేదని విమర్శించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై సచివాలయంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రంలోని ఒక్కో ప్రాజెక్టుపై సమీక్ష చేస్తున్నాం. ఇందులో భాగంగా శుక్రవారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సీతారామ, ఇతర సాగునీటి ప్రాజెక్టు పనుల వేగవంతంపై చర్చించాం. అన్ని నీటిపారుదల ప్రాజెక్టుల్లో జరిగినట్టుగానే ఇందులో భారీ కుంభకోణం జరిగింది. ప్రాజెక్టుల పేరిట భారీమొత్తంలో ప్రజాధనం దుర్వినియోగమూంది. ఈ ప్రాజెక్టు గతంలో రాజీవ్ దుమ్ముగూడెం, ఇందిరాసాగర్ అని రెండు వేర్వేరుగా ఉండేవి. ఆ రెండింటిని ఏవిధంగా ఒక్కటి చేసి సీతారామ ప్రాజెక్టుగా తీర్చిదిద్దారో తెలియడం లేదు. దీనిపై వేల కోట్లు ఖర్చు చేశారు. గత ప్రభుత్వంలో సీఎం గా ఉన్న కేసీఆర్ సైతం సీతారామ ప్రాజెక్టుపై అసెంబ్లీలో అబద్ధాలు చెప్పారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి రూ.1400 కోట్ల నుంచి రూ.1500 కోట్లు ఖర్చు చేసిఉంటే దుమ్ముగూడెం, ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు పూర్తయ్యేవి. 3.32 లక్షల ...15లో

లోక్‌సభ ఎన్నికలకు ముందే జమిలిపై కమిటీ నివేదిక

ఈ నెల 21న కమిటీ మూడో భేటీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో ఒకేసారి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్న మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ తుది దశలో ఉన్న తన నివేదికను వచ్చే లోక్‌సభ ఎన్నికలలోపు కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాలని యోచిస్తోంది. 'ఫిబ్రవరి లేదా మార్చిలో ఎప్పుడైనా నివేదిక సమర్పించే అవకాశముంది' అని కమిటీ సభ్యులు తెలిపారు.

ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానంపై ఉన్నత స్థాయి కమిటీ (హెచ్ఎల్‌సీ) ముందున్న ప్రధాన కర్తవ్యం - నివేదికను ఖరారు చేయడంలో ఎన్నికల సంఘం (ఈసీ), రాజ్యాంగ న్యాయస్థానాల మాజీ న్యాయమూర్తులు, ప్రముఖ న్యాయనిపుణులు, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజలు, 22వ లా కమిషన్ వివిధ భాగస్వాముల నుంచి వచ్చిన సూచనలను చేర్చడమని చెప్పారు.

హెచ్ఎల్‌సీ ఇప్పటికే సంప్రదింపుల ప్రక్రియను ప్రారంభించింది. మద్రాస్ హైకోర్టు ...15లో





సరెండర్ అవ్వండి

- 'బిల్కిస్ బానో' దోషులకు సుప్రీంకోర్టు ఆదేశాలు..

న్యూఢిల్లీ : 'బిల్కిస్ బానో' కేసులో దోషులకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. లొంగిపోవటానికి మరింత సమయం ఇవ్వటం కుదరదనీ, సరెండర్ అవ్వాలని ఆదేశించింది. ఈ విషయంలో వారు (దోషులు) దాఖలు చేసిన పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేసింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బాధితురాలు బిల్కిస్ బానోపై సామూహిక లైంగికదాడి, ఆమె కుటుంబ సభ్యులను హత్య చేసినందుకు దోషులకు జీవిత ఖైదు ...15లో

వ్యవసాయ వర్సిటీ భూమిలో

హైకోర్టు వద్దు

- ఇతర ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మించాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయానికి చెందిన వందెకరాల భూమిని హైకోర్టు నిర్మాణానికి కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 55 జీవోను గతనెల 21న జారీ చేసిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. వ్యవసాయ విశ్వవిద్యాలయ భూముల్లో కాకుండా ఇతర ప్రభుత్వ భూముల్లో హైకోర్టు నూతన భవనాన్ని నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వం కేటాయించిన ఈ భూమిలో వ్యవసాయం దాని అనుబంధ రంగాలైన పశు సంవర్ధన, ఉద్యానవన, పట్టుపరిశ్రమ తదితరాలపై పరిశోధనలతోపాటు, 'బయో డైవర్సిటీ ప్లాంటేషన్' కొనసాగుతున్నదని వివరించింది. ఈ విశ్వవిద్యాలయ భూములను హైకోర్టు భవన నిర్మాణం కోసం తీసుకోవడం సరైందికాదని తెలిపింది. గతంలో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి కేటాయించిన భూములు కూడా ఇతర సంస్థలకు కేటాయించడంతో లక్ష్యం దెబ్బతిన్నదని గుర్తు చేసింది. దీనివల్ల భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. హైదరాబాద్ చుట్టు పక్కల వివిధ రకాల ప్రభుత్వ భూములున్నాయని పేర్కొంది. వాటిని కొంతమంది ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించింది. రెవెన్యూ శాఖ ద్వారా సర్వే చేయించి హైకోర్టుకు అవసరమైన భూమిని హైదరాబాద్ చుట్టు పక్కల కేటాయించాలని ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ కోరింది.

ఈ అంశంపై ఒక్కటిగా కొట్లాడదాం

కేఆర్ఎమ్‌బీ పరిధిలోకి ఆ ప్రాజెక్టులు వెళితే రాష్ట్రానికి తీరని నష్టం

- ప్రభుత్వానికి మాజీ మంత్రి హరీశ్‌రావు విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ, ఆంధ్రా మధ్యనున్న ఉమ్మడి సాగునీటి ప్రాజెక్టులు కేంద్రం చేతిలోకి వెళతాయనే వార్తలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా వాటన్నింటినీ కేఆర్ఎమ్‌బీ పరిధిలోకి తెచ్చేందుకు ఢిల్లీలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో కేంద్రం ప్రతిపాదించిందని ఆయన తెలిపారు. ఇదే జరిగితే ఏపీకి లాభం, తెలంగాణకు తీరని నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో రాజకీయాలను పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఒక్కటిగా కొట్లాడదామంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాలకు గొడ్డలిపెట్టుగా మారబోతున్న అంశాలపై దృష్టి పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. కేఆర్ఎమ్‌బీ పరిధిలోకి ఉమ్మడి ప్రాజెక్టులను ...15లో



చల్లారని హింస

- మణిపూర్‌లో కాల్పులు..ఐదుగురు మృతి



వివరాలు 15లో



మరణం లేని మహానేత అంబేద్కర్


- సామాజిక సమతా భారీ సభలో ఏపీ సీఎం
- విజయవాడలో 125 అడుగుల భారీ విగ్రహం ఆవిష్కరణ వివరాలు 15లో

ధరణి లీల..అంకెల గోల

భూమి విలువ మార్పిడితో బీఆర్ఎస్ నేత మాయ?

- ఎకరం రూ.4.50 లక్షల భూమిని రూ.30 లక్షలుగా మార్పిడి
- జిన్నింగ్ మిల్లు రుణం కోసం భూ విలువ పెంచినట్టు ఆరోపణలు
- ఆగస్టులో కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు.. ఐదు నెలల తర్వాత విచారణ
- ధరణిలో ఇలాంటి మాయలెన్నైనా చేయొచ్చంటున్న నిపుణులు





ఖమ్మం జిల్లా రాజేశ్వరపురం నుంచి కె.శ్రీనివాసరెడ్డి

ధరణిని అడ్డుపెట్టుకుని కొంతమంది బీఆర్ఎస్ నేతలు చేసిన లీలలు ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. గత ప్రభుత్వం ఓ ప్రయివేటు సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతలు అప్పగించడంతో దానిలో రాత్రికి రాత్రే అనుకూల చేర్పులు మార్పులు చోటు చేసుకున్నట్టు ఆరోపణలున్నాయి. తాజాగా ఇలాంటి ఉదంతం ఒకటి ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంలోని రెవెన్యూ సర్వే నంబర్ 474లో వెలుగు చూసింది. ఈ గ్రామ రెవెన్యూలోని అన్ని సర్వే నంబర్లలో రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఎకరం భూమి రూ.4.50 లక్షలు ఉండగా 474 సర్వే నంబర్‌లో మాత్రం రూ.30.49 లక్షలుగా పేర్కొనడం వివాదానికి దారితీసింది. దీనిపై ఆ సర్వే నంబర్‌లో 14 ఎకరాల వరకు భూమి ఉన్న 13 మంది రైతులు జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్‌కు గతేడాది ఆగస్టు 3న ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఐదు నెలల తర్వాత దీనిపై రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు శుక్రవారం విచారణ నిర్వహించారు.

బ్యాంకు నుంచి అధిక రుణం కోసమే ఎత్తుగడ..!

కూసుమంచి మండలానికి చెందిన బీఆర్ఎస్ నేత ఒకరు బ్యాంకుల నుంచి అధిక రుణం పొందేందుకు తన భూముల విలువ పెంచుకోవడంలో భాగంగా ఈ వ్యూహం పన్నినట్టు సంబంధిత రైతులు ఆరోపిస్తున్నారు. సదరు ...3లో

ఎస్సీ వర్గీకరణపై కేంద్రం కమిటీ

ఐదుగురు సభ్యులతో ఏర్పాటు

- ఈ నెల 22న కమిటీ తొలి భేటీ..!

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శి రాజీవ్ గౌబా ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. కేంద్ర హెూం శాఖ, న్యాయ శాఖ, గిరిజన, సామాజిక న్యాయ శాఖల కార్యదర్శులను ఈ కమిటీకి సభ్యులుగా నియమించినట్టు ప్రభుత్వ వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఇక జనవరి 22న ఈ కమిటీ తొలిసారి సమావేశం కానున్నట్టు తెలుస్తోంది. మాదిగల వంటి షెడ్యూల్డ్ కులాల వర్గాల ప్రయోజనాల పరిరక్షణకు తీసుకోవాల్సిన పరిపాలనాపరమైన చర్యలను ఈ కమిటీ పరిశీలించనుంది. ప్రయోజనాల్లో వారి వాటాను సమానంగా పొందడం వంటి అంశాలు ఇమిడి ఉన్నాయి. అలాగే ఎస్సీ వర్గీకరణపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటుకు గతంలో సుప్రీంకోర్టు అంగీకారం తెలిపింది. ఈ నేపథ్యంలోనే దీనిపై కమిటీని ఏర్పాటుచేసింది.

सत्यमेव जयते

Goverment Of India

మాకు వేతనాలు పెంచండి

- సింగరేణి సీఎమ్‌డీకి ఎస్‌సీకేఎస్ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల వినతి



నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

సింగరేణి వ్యాప్తంగా వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలనీ, ఇతర సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఎస్‌సీకేఎస్–సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో నూతన సీఎమ్‌డీ బలరాంనాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సీఎమ్‌డీ నూతనంగా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దూలం శ్రీను, బి. మధు మాట్లాడుతూ కోల్ ఇండియాలో జేబీసీసీఐలో చేసిన అగ్రిమెంట్ ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేయాలనీ, లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. 2022 సెప్టెంబర్‌లో జరిగిన 18 రోజుల సమ్మె సందర్భంగా చేసిన అగ్రిమెంట్‌లోని మిగిలిన అంశాలు బోనస్ 20శాతం చెల్లించడం, నర్సరీ కార్మికులకు అగ్రికల్చర్ జీవో ప్రకారం వేతనాలు, బోనస్ చెల్లించడం, చట్ట ప్రకారంగా రావాల్సిన పండగ, ఆర్జిత సెలవులు ఇప్పించాలనీ, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరారని తెలిపారు. రూ.30 లక్షల ఇన్సూరెన్స్, ఈఎస్‌ఐ కుటుంబ సభ్యుల వైద్యానికి సంబంధించి చర్చలు జరుగుతున్నాయని సీఎమ్‌డీ బలరాం నాయక్ తెలిపారు.

వేతనాల పెంపు కోసం ప్రజావాణిలో సింగరేణి కాంట్రాక్టు కార్మికుల దరఖాస్తులు

సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్‌లోని ప్రజావాణిలో దరఖాస్తు చేయడానికి అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు పెద్దఎత్తున హైదరాబాద్‌కు వచ్చారు. ఎస్‌సీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీను, బి. మధు ఆధ్వర్యంలో ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 73 షెడ్యూల్ పరిశ్రమలకు సంబంధించిన కనీస వేతనాల జీవోలు 2021 జూన్‌లో విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ వాటిని గెజిట్ చేయలేదన్నారు. కనీస వేతనాల జీవోలను గెజిట్ చేయడం వలన ప్రభుత్వానికి రూపాయి ఖర్చు కూడా ఉండదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా వెంటనే సానుకూలంగా స్పందించి జీవోలను గెజిట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నర్సరీ, ఎస్ అండ్ పిసి, బెల్ట్ క్లీనింగ్, సేల్ పీకింగ్, రోడ్డు క్లీనింగ్, హౌస్ కీపింగ్, సివిక్ ఇతర విభాగాల కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

తమ పెట్టుబడులు పెట్టేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల విదేశీ పర్యటనలు : ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తమ పెట్టుబడులు పెట్టుకునేందుకు విదేశాలకు వెళ్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. వారు తెలంగాణకు పెట్టుబడులు తేవడానికి విదేశాలకు వెళ్లడం లేదని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్, రేవంత్‌రెడ్డి వ్యవహారం చూస్తే ఒకవైపు పెట్టుబడుల కోసం అదానీ బృందంతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని చెబుతున్నారనీ, ఆ పెట్టుబడులు ఎక్కడకు పోతున్నాయనే దానిపై స్పష్టత ఇవ్వడం లేదని విమర్శించారు. పెట్టుబడి కోసం అదానీ, అంబానీ, టాటాలతో భేటీ అయ్యి మళ్లీ వారిపైనా, మోడీపైనా రాజకీయ విమర్శలు చేయడం దుర్మార్గమన్నారు. తెలంగాణకు రూ. 21 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పిందనీ, అవి ఎక్కడకు పోయాయో చెప్పాలని నిలదీశారు. సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రాములు, మురళీధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

త్వరలో అందరినీ కలుస్తా

మంచి వైద్యం అందుతుంది : బి వెంకట్‌తో తమ్మినేని

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను శుక్రవారం సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి వెంకట్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, తమ్మినేని కుమారుడు సంఘమిత్ర పరామర్శించారు. ఈ సందర్భంగా తమ్మినేని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం బాగానే ఉందనీ, మీరేలా ఉన్నారంటూ తమ్మినేని మాట్లాడారంటూ బి వెంకట్ నవతెలంగాణతో చెప్పారు. ఏఐజీ ఆస్పత్రిలో మంచి వైద్యం అందుతోందని తమ్మినేని చెప్పినట్టు వివరించారు. త్వరలో అందరినీ కలుస్తామన్నారని అన్నారు. ఆరోగ్యం కుదట పడుతుందనీ, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరంలేదనే విషయాన్ని ప్రజలకు, కార్యకర్తలకు తెలియజేయాలంటూ సూచించారని చెప్పారు. ఈ సందర్భంగా పార్టీ కార్యక్రమాల గురించి ప్రస్తావించారని అన్నారు. పార్టీ శ్రేణులు ఎలా ఉన్నారంటూ తమ్మినేని అడిగారని గుర్తు చేశారు. ఎవరు ఆస్పత్రి రావొద్దని పార్టీ శ్రేణులకు బి వెంకట్ విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మీడియాతో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ తమ్మినేని ఆరోగ్యం మెరుగుపడుతున్నదని చెప్పారు.





తమ్మినేని సతీమణితో మాట్లాడుతున్న రాఘవులు, పోతినేని సుదర్శన్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ తదితరులు...

పరామర్శకు వెళ్లిన వారితో మాట్లాడుతున్నారని వివరించారు. బీపీ సాధారణస్థితిలో ఉందనీ, క్రియాటిన్ గతం కంటే తగ్గిందని అన్నారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

సందర్శకులు ఎక్కువగా వస్తే ఇబ్బంది కలుగుతుందని డాక్టర్లు చెప్తున్నారనీ, ఆస్పత్రికి ఎవరూ రావొద్దని కోరారు. కొద్దిరోజుల్లోనే ఆస్పత్రి నుంచి బయటికొస్తారనీ, అందరినీ కలుస్తారనీ, ప్రజాజీవితంలో, రాజకీయ జీవితంలో యధావిధిగా ఉంటారని చెప్పారు.



గుత్తాను కలిసిన ప్రసన్నకుమార్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర లెజిస్లేచర్ సలహాదారుగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రసన్నకుమార్ శుక్రవారం శాసనమండలి ప్రాంగణంలో చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుఖేందర్ రెడ్డికి ఆయన భారత రాజ్యాంగం పుస్తకాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డిప్యూటీ చైర్మెన్ బండ ప్రకాష్, తెలంగాణ లెజిస్లేచర్ సెక్రెటరీ డాక్టర్ నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

మూసీకి పునరుజ్జీవం..

లండన్ టూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

- రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కోసం కుదిరిన ఒప్పందం
- మరిన్ని దశల్లో చర్చలకు అంగీకారం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'నదులు, సరస్సులు, సముద్ర తీరం వెంట ఉన్న నగరాలన్నీ చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందాయి. హైదరాబాద్ సిటీకి ఆ ప్రత్యేకత ఉంది. అటు మూసీ నది వెంబడి, ఇటు హుస్సేన్ సాగర్, ఉస్మాన్ సాగర్ లాంటి నదీ వ్యవస్థ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి చెందింది. పునరుజ్జీవ ప్రాజెక్టు ద్వారా తిరిగి మూసీకి పునర్వైభవం తీసుకొస్తే నదులు, సరస్సులతో హైదరాబాద్ మరింత శక్తివంతంగా తయారవుతుంది' అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు.

మూసీ నది పునరుజ్జీవం, రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు రూపకల్పనలో భాగంగా ఇతర దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను తెలుసుకునేందుకు సీఎం లండన్‌లో శుక్రవారం పర్యటించారు. థేమ్స్ నదిని సందర్శించారు. థేమ్స్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు అభివృద్ధి చేసిన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. థేమ్స్ రివర్ పాలక మండలి, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ అధికారులు, నిపుణులతో దాదాపు మూడు గంటల పాటు సీఎం నేతృత్వంలోని బృందం చర్చలు జరిపింది. దశాబ్దాలుగా వివిధ దశల్లో థేమ్స్ నదీ తీరం వెంట చేపట్టిన సమగ్రాభివృద్ధి కార్యక్రమాలను రేవంత్‌రెడ్డికి అక్కడి కార్పొరేట్ అఫైర్స్ డైరెక్టర్ సియాన్ ఫోస్టర్, పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హెడ్ రాజ్ కెహల్ లివీ వివరించారు. అందులో భాగంగా ఎదురైన సవాళ్లు, పరిష్కారాలు, ఖర్చయిన నిధులు, భాగస్వామ్యమైన సంస్థలు, అందంగా తీర్చిదిద్దేందుకు అనుసరించిన అత్యుత్తమ విధానాలన్నీ ఈ సందర్భంగా చర్చించారు. తన విజన్ 2050కు అనుగుణంగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు ముఖ్యమంత్రి, లండన్ అధికారులతో సానుకూల వాతావరణంలో చర్చలు జరిపారు. నదీ ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలతో పాటు దాని సంరక్షణకు అత్యున్నత ప్రాధాన్యమిచ్చినట్టు అక్కడి అధికారులు వివరించారు.



ఓవైసీతో కలిసి లండన్ షార్డ్‌ను సందర్శించిన సీఎం రేవంత్‌రెడ్డి

ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి లండన్ షార్డ్‌ను శుక్రవారం సందర్శించారు. లండన్ అర్బన్ లేఔట్, అభివృద్ధిని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. 72 అంతస్తుల పైభాగం నుంచి 309 మీటర్ల పొడవున్న థేమ్స్ నది లండన్ ఉత్తర వైపున్న ప్రాచీన నగరాన్ని పశ్చిమ భాగంలో ఉన్న ఆధునిక లండన్‌ను ఎలా కలుపుతుందో పరిశీలించారు.

నదీ జలాలను సుస్థిరంగా ఉంచటం, ఎంచుకున్న ప్రాజెక్టు ద్వారా స్థానికులకు ఎక్కువ ప్రయోజనముండే రెవిన్యూ మోడల్‌ను ఎంచుకోవాలని సూచించారు. ఈ ప్రాజెక్టును మరింత అత్యుత్తమంగా తీర్చిదిద్దే కొత్త విధానాలను ఎప్పటికప్పుడు గమనించటంతో పాటు, ప్రాజెక్టు నిర్వహణపై నిరంతరం దృష్టి పెట్టాలన్నారు. హైదరాబాద్‌లో మూసీ నదిని పునరుజ్జీవింపజేసేందుకు చేస్తున్న అన్ని ప్రయత్నాలకు తమ మద్దతు ఉంటుందని పోర్ట్ ఆఫ్ లండన్ అథారిటీ హామీ ఇచ్చింది. ఇదే సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన అవుట్ లైన్, వివిధ సంస్థల భాగస్వామ్యంపైనా చర్చించారు.

ఈ ప్రాజెక్టుకు నిర్దిష్టమైన సహకారం అందించేందుకు భవిష్యత్తులో మరిన్ని చర్చలు జరిపేందుకు ఇరు పక్షాల మధ్య అంగీకారం కుదిరింది. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, పురపాలిక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్‌రెడ్డి, హెచ్ఎండీఏ జాయింట్ కమిషనర్, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ ఆమ్రపాలీ, ఇన్వెస్ట్‌మెంట్స్ అండ్ ప్రమోషన్స్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎస్ఈ వెంకట రమణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖల్లోని పోస్టులను భర్తీ చేయాలి

వికలాంగుల సమస్యలను పరిష్కరించాలి

- 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టాన్ని అమలు చేయాలి
- ఉపాధి హామీ జాబ్ కార్డ్స్ ఇచ్చి పని కల్పించాలి : ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం. అడివయ్య



సమావేశంలో మాట్లాడుతున్న అడివయ్య

నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి వెంటనే భర్తీ చేయాలని ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షులు కె. యశోద అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా అధికారుల నిర్లక్ష్యం నిరుద్యోగ వికలాంగుల పాలిట శాపంగా మారుతుందన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, ప్రభుత్వ శాఖల అధికారులు, వికలాంగుల సంఘాలతో కోఆర్డినేషన్ కమిటీ వేయాలని కోరారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నా ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.

2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో, షాపింగ్ కంప్లెక్స్‌ల్లో ర్యాంపులు నిర్మించాలన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల వికలాంగులను సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బస్వారాజు, ఉపాధ్యక్షులు దుర్గ, ఆగమయ్య, గౌతమ్, స్వరూప, యాదగిరి, కిష్టయ్య, చంద్రమ్మ, సహాయ కార్యదర్శులు ఎల్లమ్మ, శ్రీనివాస్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేషన్‌లో భారత్ ముందడుగు

నూతన ఆవిష్కరణలకు ప్రధాని మోడీ గ్యారంటీ

- హైదరాబాద్ ఐఐటీలో ఆర్ అండ్ డీ ఇన్నోవేషన్ ఫెస్ట్ ప్రారంభం
- విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం :కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఇన్నోవేషన్‌లో భారత్ ముందడుగు వేస్తుందని, ఇన్వెంటివ్-2024 దేశంలోని ఉన్నత శ్రేణి విద్యాసంస్థలతో నిర్వహించబడుతున్న పరిశోధనలు, ఆవిష్కరణలు మన దేశ పురోభివృద్ధికి దోహద పడతాయని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కందిలోని ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించబడుతున్న ఆర్ అండ్ డీ ఇన్నోవేటివ్ ఫైర్ ఇన్వెంటివ్ 2024 రెండో ఎడిషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల్లో తెలివైన దూరదృష్టి కలిగిన ఆవిష్కరణలు అవసరమన్నారు. ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ దృష్టిని సాకారం చేయడంలో విద్య కీలక పాత్రను గుర్తించామని తెలిపారు. ట్రాన్స్ఫార్మేటివ్ ఎడ్యుకేషన్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేసిన అనుకూల వాదన ఐఐటీల చొరవతో సజావుగా సాగుతుందన్నారు. ఐఐటీహెచ్‌లో నిర్వహిస్తున్న కార్యక్రమాలు కేవలం విద్యా సంస్థలు, పరిశ్రమల సమావేశ స్థలం మాత్రమే కాదని, ఇది మన దేశ ఆర్థిక వృద్ధికి, ఉద్యోగ కల్పనకు, ఆవిష్కరణలు, వ్యవస్థాపకత సంస్కృతిని పెంపొం దించే పవర్ హౌస్ అని తెలిపారు. మన దేశం పథాన్ని రూపొందించడంలో ఐఐటీల ఆవిష్కరణలు కీలకమవుతున్నాయన్నారు. ఈ అడుగు పరివర్తనా మార్పునకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందన్నారు. కొత్త అవకాశాలకు తలుపు తెరచి ఉజ్వలమైన, సంపన్నమైన భవిష్యత్ వైపు నడిపిస్తుందని నమ్ముతున్నామని చెప్పారు. ఇలాంటి ఇన్నోవేటివ్ కార్యక్రమాలు సమాజం, పరిశ్రమ, విద్యా సంస్థలు.. మరింత పురోగమించడానికి ఉపయోగపడతాయని తెలిపారు.

విద్యార్థుల ఆత్మహత్యలు బాధాకరం

దేశంలోని ఉన్నత శ్రేణి విద్యాసంస్థలైన ఐఐటీల్లో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు బాధాకరమైనవని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. ఐఐటీహెచ్‌లో ఇన్వెంటివ్-2024ను ప్రారంభించడానికి వచ్చిన సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లాడారు. దేశంతో పాటు ఐఐటీ హైదరాబాద్‌లో ప్రతి ఏటా పలువురు విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారన్నారు. సమాజంలో ఎవరు ఆత్మహత్య చేసుకున్నా అది తప్పేనని తెలిపారు. విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడకుండా కౌన్సిలింగ్ ఇచ్చేందుకు విద్యా సంస్థల్లో కమిటీలు వేశామన్నారు. కార్యక్రమంలో ఐఐటీహెచ్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీఎస్ మూర్తి, ప్రొఫెసర్లు సుభాసిస్ చౌధురి, బి.రవి, డైరెక్టర్ సూరత్కల్, డాక్టర్ ప్రశాంత్ గార్గ్, ఎల్వీ ప్రసాద్, రాజీవ్ అహుజా, రోపర్, డాక్టర్ శ్రీదేవి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

బీఆర్ఎస్ ప్రభుత్వం పేపర్లలో ఫోటోలు, టీవిల్లో స్టేట్‌మెంట్లు తప్పితే ఎక్కడా నిజాల్ని వెల్లడించలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం న్యాక్‌లో జరిగిన ఎగ్జిక్యూటివ్ బాడీ మీటింగ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో కలిసి పాల్గొన్న మంత్రి, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడా చట్టబద్ధమైన పాలన సాగలేదని ఆరోపించారు. గత ప్రభుత్వం తెలంగాణ నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసి లక్షల మంది యువత జీవితాలతో ఆడుకుందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నాయకులు పెట్టుబడుల పేరిట మీడియా ప్రచారం తప్ప, ఒక్కటీ కార్యరూపం దాల్చలేదన్నారు. దుబాయ్‌కు చెందిన నాఫ్కో కంపెనీ న్యాక్‌తో ఒప్పందం చేసుకొని ఫైర్ సేఫ్టీ ట్రెనింగ్ అకాడమీని ఏర్పాటు చేస్తుందని చెప్పి ప్రచారం చేసుకున్నారనీ, తీరా చూస్తే అసలు ఆ కంపెనీ ఊసేలేదని న్యాక్ సిబ్బంది చెప్పడం ఆశ్చర్యం కలిగించిందని అన్నారు. ప్రతి సంవత్సరం కనీసం నాలుగుసార్లు జరపాల్సిన న్యాక్ గవర్నింగ్ బాడీ సమావేశాల్ని 10 సంవత్సరాల్లో కేవలం ఒక్కసారి మాత్రమే జరపడం అత్యంత బాధాకరం అన్నారు. రాబోయే రోజుల్లో తొమ్మిది ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో, మండలాల వారిగా నిరుద్యోగులకి స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేసి.. ట్రెనింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. న్యాక్ కు సంబంధించిన భూముల్ని పొందిన కొన్ని సంస్థలు పూర్తిగా వ్యాపార కార్యకలపాలకు వినియోగిస్తూ న్యాక్ ఆదాయానికి పెద్దయెత్తున్న గండికొడుతున్నాయనీ, వాటిని సరిచేస్తామని ఆయన తెలిపారు. సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం, జిల్లాల్లో స్కిల్ సెంటర్లు నెలకొల్పడం, న్యాక్ భూముల్ని కాపాడటం, నిరుద్యోగులకు ఉపాధికల్పనకు నిర్వహించాల్సిన కోర్సుల గురించి విస్తృతంగా చర్చించారు.



డైరీల ఆవిష్కరణ

న్యాక్ సముదాయంలోని బిల్డర్స్ అసోసియేషన్‌తోపాటు ఆర్అండ్‌బీ ఇంజినీర్ల డైరీలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఈఎన్‌సీలు గణపతిరెడ్డి, రవీందర్‌రావు పాల్గొన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దేవేందం రెడ్డి పది సంవత్సరాలు పోరాడిన కానీ తీరని కాంట్రాక్టర్ల సమస్యను కేవలం 48 గంటల్లో జీవో ఆర్టీ నెంబర్ 25 ద్వారా వచ్చేలా చేసి బిల్డర్ల సమస్యలను పరిష్కరించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కతజ్ఞతలు తెలియజేశారు. ఆర్అండ్‌బీ ఇంజినీర్ల రాష్ట్ర అధ్యక్షులు బాలాప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు.

ప్రపంచ సమస్యలకు ప్రజాస్వామ్యమే పరిష్కారం

లండన్‌లో ఎంపీల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'భారత్, బ్రిటన్ మధ్య బలమైన బంధం ప్రజాస్వామ్యమే. ఇప్పుడు ప్రపంచం ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరచడం అత్యవసరం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి నొక్కి చెప్పారు. శుక్రవారం లండన్‌లోని చారిత్రాత్మకమైన మినిస్టర్ ప్యాలెస్‌లో భారతీయ మూలాలున్న బ్రిటన్ ఎంపీలతో ఆయన ప్రత్యేక సమావేశమయ్యారు.

అందులో లేబర్ పార్టీ ఎంపీ వీరేంద్రశర్మతో పాటు మరో ఏడుగురు ఎంపీలు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..''నేడు ప్రపంచం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నది. హింస, ఉగ్రవాదం, ప్రజల హక్కుల హరణ, ప్రజాస్వామ్యంపై దాడి..వీటన్నింటికీ విరుగుడు ప్రజాస్వామ్యం పటిష్టం చేయటం ద్వారానే సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యం ద్వారా ప్రజలను శక్తిమంతులను చేయటమే అసలైన పరిష్కారం' అని అన్నారు. 'ఒకప్పుడు మీ దేశం మా దేశాన్ని పరిపాలించింది. మా కాంగ్రెస్ పార్టీనే మీకు వ్యతిరేకంగా పోరాడింది. అప్పుడు మహాత్మా గాంధీ ఎంచుకున్న సత్యం, అహింస, న్యాయ పోరాటమే విజయం సాధించింది. మీ దేశానికైనా, మా దేశానికైనా గాంధీ ఎంచుకున్న మార్గమే ఇప్పటికీ మార్గదర్శకం' అని చెప్పారు.

'నాది గ్రామీణ ప్రాంతం. నేను సామాన్య రైతు బిడ్డను. కేవలం ప్రజాస్వామ్యం వల్లనే నేను ఈ స్థాయికి చేరుకున్నాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం, పార్టీ ఎంచుకున్న ప్రజాస్వామ్య భావనతోనే ఇంతటి అవకాశం వచ్చింది. దేశంలో ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందే అవకాశాలు అసలైన ప్రజాస్వామ్యం ద్వారానే సాధ్యమవుతాయి' అని బ్రిటన్ ఎంపీలతో తన స్వీయ అనుభవాలను పంచుకున్నారు.

ధరణి లీల.. అంకెల గోల

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ నేతకు నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం రెవెన్యూలోని 474 సర్వే నంబర్‌లో 1.10 ఎకరాలు, 466 సర్వే నంబర్‌లో 2 ఎకరాల భూమి ఉంది. సంబంధిత నేత కూసుమంచి మండలంలో మిల్లు కోసం బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నారు. అందుకు తన ఆస్తుల విలువను ఎక్కువ చేసి చూపిస్తే ఎక్కువ రుణం పొందే ఆస్కారం ఉండటంతో ఈ వ్యవహారానికి పాల్పడ్డాడని రైతులు ఆరోపిస్తున్నారు. 474తో పాటు 466 సర్వే నంబర్‌లోని భూమి విలువను కూడా ఇలాగే పెంచి ధరణి పోర్టల్‌లో నమోదు చేసినట్టు తెలుస్తోంది. కానీ 474 నంబర్‌పైనే ఫిర్యాదు రావడంతో ఈ సర్వేనంబర్ భూ విలువపైనే విచారణ చేస్తున్నారు.

గతంలోనే మాయ.. ధరణిలోనూ కొనసాగింపు..

2020లో నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్‌లో భూముల విస్తీర్ణం, విలువలు, సర్వే నంబర్లను పక్కాగా నమోదు చేయొచ్చని పేర్కొంది. పారదర్శకతకు మరో పేరుగా ధరణిని అభివర్ణించింది. కానీ పోర్టల్‌తో రైతుల భూ సమస్యలు తీరకపోగా కొత్త సమస్యలు వచ్చిచేరాయి. గతంలోని మాయలను సైతం ధరణిలోనూ కొనసాగించడంతో రైతులు ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. కూసుమంచి మండలానికి చెందిన నేత ఆరేండ్ల క్రితం రాజేశ్వరపురం రెవెన్యూలో 474, 466 సర్వే నంబర్లలో సుమారు 3.10 ఎకరాల భూమి తీసుకున్నాడు. జిన్నింగ్‌మిల్లు స్థాపనకు రుణం కోసం ఆనాడు రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ఎకరం రూ. 2 లక్షల చొప్పున తన పేరు మీద రిజిస్ట్రేషన్ జరిగింది. ఆ తర్వాత 466 సర్వేనంబర్‌లో పారాబాయిల్డ్ రైసు మిల్లు ఏర్పాటు పేరుతో భూమి విలువ పెంచుకునేందుకు వీలుగా వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ చేయించుకున్నాడు. దాంతో నాడు ఎకరం రూ.2 లక్షలున్న భూమి విలువ ఒక్కసారిగా రూ.14.5లక్షలకు చేరింది. రెండేండ్ల క్రితం ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా భూ రిజిస్ట్రేషన్ విలువలను పెంచడంతో నాడు రాజేశ్వరపురం రెవెన్యూలో ఉన్న భూములన్నీ ఎకరం రూ.2 లక్షల నుంచి రూ.4.50 లక్షలకు చేరాయి. కానీ 466, 474 సర్వే నంబర్‌లోని భూములు మాత్రం వ్యవసాయేతర నంబర్లుగా నమోదు కావడంతో ఎకరం రూ.14.5 లక్షల నుంచి రూ.30.45లక్షలకు చేరాయి. వ్యవసాయేతర భూము లుగా ఈ రెండు సర్వే నంబర్లు నమోదైన ప్పటికీ ఇన్నిరోజులుగా రైతుబంధు వస్తుండటం, ఈ సర్వేనంబర్లలోని ఏ రైతూ భూములు అమ్మకానికి పెట్టకపోవడంతో ఈ విషయాలేవీ బయటకు రాలేదు. 474 సర్వే నంబర్‌లో ఉన్న చావా లెనిన్ బాబు తనకున్న మూడు ఎకరాల్లో కొంత భూమిని ఇదే గ్రామానికి చెందిన పుసునూరి వాసుకు విక్రయిం చాడు. రూ. 10లక్షల బయానాను వాసు చెల్లించారు. తీరా రిజిస్ట్రేషన్ దగ్గరకు వెళ్లే సరికి భూ విలువ అధికంగా ఉండటం మూలంగా భారీగా ట్యాక్స్‌లు చెల్లించాల్సి వచ్చింది. దాంతో భూక్రయ, విక్రేతల మధ్య గొడవలు తలెత్తడంతో అసలు విషయం బయ టకు వచ్చింది. కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు చేయడం, బీఆర్ఎస్ నుంచి అధికారమార్పిడి జరగడంతో ఇప్పుడు 'తీగలాగితే డొంక కదిలే' దిశగా వ్యవహారం వెళ్తోంది.



తప్పు సరిచేయాలంటే పెద్ద ప్రాసెస్..

ధరణిలో చోటుచేసుకున్న ఈ తప్పును సరి చేయాలంటే ఓ పెద్ద ప్రాసెస్ అని నిపుణులు చెబుతున్నారు. అడిషనల్ కలెక్టర్, సబ్‌రిజిస్ట్రార్, తహసీల్దార్‌లతో కూడిన బృందం విచారణ నిర్వహించి కలెక్టర్‌కు నివేదిక ఇస్తే.. దాన్ని సీసీఎల్ఏకు పంపాల్సి ఉంటుంది. అక్కడ ఆమోదం లభించి విలువను సరి చేయాలంటే పాత విధానం ప్రకారం కనీసం రెండు, మూడేండ్లయినా పడుతుందని చెబుతున్నారు. అదీ నిరంతరం ఫాలోఅప్ చేస్తేనే సాధ్య మవుతుందని అంటున్నారు.

మార్కెట్ విలువే రూ.30లక్షలు లేదు

మా రాజేశ్వరపురం రెవెన్యూలో మెయిన్‌రోడ్డు భూములే మార్కెట్ విలువ ప్రకారం రూ.30లక్షలకు పైగా పలకట్లేదు. అటువంటిది 474, 466 సర్వేనంబర్లలో భూముల రిజిస్ట్రేషన్ విలువను రూ.30 లక్షలకు పైగా ధరణిలో చూపెడుతుండటంతో మేము భూములు అమ్ముకోలేకపోతున్నాం. భూములు కొన్నవాళ్లు ట్యాక్స్‌ల రూపేణ భారీ మొత్తాలను చెల్లించాల్సి రావడంతో మాకొద్దని గొడవ పడుతున్నారు. అందుకే కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. ధరణితో ఇలాంటి ఇబ్బందులు అధికమయ్యాయి.

- దండ రంగయ్య, బాధిత రైతు

సంపాదకీయం


ఒప్పందాలు సరే..!

'ఒట్టిమాటలు కట్టిపెట్టోయ్.. గట్టి మేల్ తలపెట్టవోయ్...' అన్నారు గురజాడ. రేవంతుడి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరి నెలన్నర రోజులవుతున్న తరుణంలో గురజాడ వారి పలుకులను మనం నెమరు వేసుకోవాలి. ఆరు గ్యారెంటీల అమలుపై ఒకవైపు సమీక్షలు, మరోవైపు విమర్శలు కొనసాగుతున్న ప్రస్తుత తరుణంలోనే అత్యంత కీలకమైన మరో ఘట్టం ఆవిష్కృతమైంది. అదే దావోస్ వేదికగా కొనసాగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈ ఎఫ్- ప్రపంచ ఆర్థిక వేదిక) సదస్సు. అధికారిక లెక్కల ప్రకారం ఆ వేదిక ద్వారా మొత్తం రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వెల్లువెత్తినట్టు సర్కారు శుక్రవారం ప్రకటించింది. ఇది మంచి పరిణామమే. అయితే కేవలం ఈ ప్రకటనలతోనే మనం సంబరపడిపోయి చప్పట్లు కొట్టుకుంటే సరిపోదు. ఎందుకంటే గత బీఆర్ఎస్ సర్కారు సైతం వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సు ద్వారా 2020లో రూ.500 కోట్లు, 2022 లో 4,128 కోట్లు, 2023లో 19,900 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వెల్లువెత్తినట్టు ఘనాతిఘనంగా చెప్పుకున్నది. ఫలితంగా లక్షలాది ఉద్యోగాల కల్పన జరిగిందంటూ ఆయా కంపెనీలు ఊదరగొట్టాయి. అదే జరిగి ఉంటే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో నిరుద్యోగ భృతి అనేది బీఆర్ఎస్ మ్యానిఫెస్టోల్లో ప్రధాన హామీ ఎందుకైనట్టు..? ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల్లేక విలవిల్లాడిన యువత పాత ప్రభుత్వాన్ని కాదంటూ మార్పును ఎందుకు కోరినట్టు..?

ఇలాంటి అనేకానేక ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత పాత గులాబీ ప్రభుత్వంపై ఉండగా.. అలాంటి పొరపాట్లు మళ్లీ జరక్కుండా ఓ బృహత్తర కర్తవ్యాన్ని నేటి కాంగ్రెస్ సర్కారు భుజాని కెత్తుకోవాలి.

వాస్తవానికి ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులు నిర్వహించటం, దాని ద్వారా పెట్టుబడిదారులు రాష్ట్రాల్లో తమ యూనిట్లు, కంపెనీల స్థాపనకు పూనుకుంటున్నామని చెప్పటం కొత్తేం కాదు. గత పాతికేండ్లుగా కొనసాగుతున్న తంతే ఇది. ఇప్పటి ప్రధాని మోడీ 'విబ్రాంత్ గుజరాత్' పేరుతో తాను ఆ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న తరుణంలో ఈ ఊదరగొట్టుడు మొదలెట్టారు. ఆ తర్వాత మన ఉమ్మడి రాష్ట్రంలో నాటి సీఎం చంద్రబాబు... ఒక అడుగు ముందుకేసి 'వ్యవసాయం దండుగ...' 'ఈ రాష్ట్రంలో ఏ ఇజమూ లేదు.. ఒక్క టూరిజం తప్ప...'అంటూ దేశాభివృద్ధికి వెన్నెముక అయిన అన్నదాతను అవమానించారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) రంగంలో పెట్టుబడులు కుప్పలు తెప్పలుగా వచ్చి పడుతున్నాయనీ, అందువల్ల అదే మనకు బువ్వ తెచ్చిపెడుతుందని బాబు గారు 'బాగా' విశ్వసించారు. కరోనా సమయంలో ఆయన నమ్మకమే నిజమైందా..? లేక వ్యవసాయమే అత్యధిక మందిని ఆదుకున్నదా..? అనేది మనకందరికీ తెలిసిందే.

వాస్తవానికి 1990 దశకంలో వచ్చిన సరళీకృత ఆర్థిక విధానాల పుణ్యమానీ...ప్రభుత్వరంగంలోని దేశీయ పరిశ్రమలకు పాలకులు చెల్లుచీటి రాసి, వాటి స్థానే బహుళ జాతి కంపెనీలకు ద్వారాలు తెరిచారు. ఇందులో అంబానీ, అదానీ లాంటి దేశీయ ఎమ్ఎన్సీ లు కూడా ఉన్నాయనుకోండి. అయితే లాభమే పరమావధిగా, ఉద్యోగులు, కార్మికులు, సిబ్బంది సంక్షేమం ఎంత మాత్రమూ పట్టని ఇలాంటి సంస్థల వల్ల 'దేశమే గతి బాగుపడునో..' అన్నది ఎవరికీ తెలియదు. కార్పొరేట్, కమ్యూనల్ గొలుసుకట్టు చర్యల వల్ల ఇప్పటికే దేశం తిరోగమన దిశగా వెళుతున్న వేళ... డబ్ల్యూ ఈఎఫ్ వేదికలు, అక్కడ జరిగిన ఒప్పందాలను చూసి మురిసిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం... వాటి అమలుకు నిర్దిష్ట కార్యాచరణను ప్రకటించాలి. ఎందుకంటే 'మేం దశలవారీగా పెట్టుబడులు పెడతాం, లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పిస్తాం..' అని చెప్పటం కార్పొరేట్లకు వెన్నతో పెట్టిన విద్య. వారు ఆ విధంగా పెట్టుబడులు పెట్టే దిలేదు.. యువతకు విరివిగా ఉద్యోగాలిచ్చేది లేదన్నది మన అనుభవంలో తేలిన వాస్తవం. అందుకే కాబోలు ప్రధాని మోడీ... గతంలో డబ్ల్యూఈఎఫ్ వేదికగా 'పకోడీలు వేయటం కూడా ఉద్యోగమే. అది కూడా ఒక పరిశ్రమే...' అంటూ తనదైన శైలిలో నొక్కి వక్కాణించారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఆ వేదిక నుంచి చేసుకున్న ఒప్పందాల అమలుకు తక్షణమే శ్రీకారం చుట్టాలి. లేదంటే 'పకోడీలు వేసుకోవటమే...' మన పని అవుతుంది.



కార్పొరేట్, కమ్యూనల్ గొలుసుకట్టు చర్యల వల్ల ఇప్పటికే దేశం తిరోగమన దిశగా వెళుతున్న వేళ... డబ్ల్యూఈఎఫ్ వేదికలు, అక్కడ జరిగిన ఒప్పందాలను చూసి మురిసిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం... వాటి అమలుకు నిర్దిష్ట కార్యాచరణను ప్రకటించాలి. ఎందుకంటే 'మేం దశలవారీగా పెట్టుబడులు పెడతాం, లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తాం...' అని చెప్పటం కార్పొరేట్లకు వెన్నతో పెట్టిన విద్య. వారు ఆ విధంగా పెట్టు బడులు పెట్టేది లేదు.. యువతకు విరివిగా ఉద్యోగాలిచ్చేది లేదన్నది మన అనుభవంలో తేలిన వాస్తవం.




గొడ్డళ్లు కావాలి!

అజ్ఞానపు భూమి మీద
మతం చెట్టు ఏపుగా పెరిగింది.
పచ్చగా నిగనిగలాడుతూ
అన్నివైపులా వ్యాపించింది-
తల్లి వేరు దైవ భావనలా
భూమి పొరల్లో పరుచుకుంది-

భయం, మోసం, స్వార్థం,
అత్యాశ, అబద్ధం
ఖనిజాలై వ్రేళ్లకు అందుతున్నాయి
పాలకులంతా సన్యాసులై
చెట్టు చుట్టూ ప్రార్థనలు చేస్తున్నారు-
భవిష్యత్ మానవత్వపు రోడ్డుకు
అది అడ్డంగా ఉందని...
జనంలోని కొందరు వివేకవంతులు
గొడ్డళ్లు తీసుకొస్తున్నారు!

- డాక్టర్ దేవరాజు మహారాజు

కార్మిక, కర్షక మైత్రి నిర్మాత లెనిన్



అశోక్ ధావలే

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ, నయా ఉదారవాదం యొక్క కొత్త యుగంలో, నయా-ఫాసిస్ట్, యుద్ధోన్మాద, మతతత్వ మరియు జాత్యహంకార ధోరణులు వికృతంగా తలలు ఎత్తుతున్నాయి. ఈ ధోరణులను ప్రతిఘటించటానికి ప్రతి దేశంలో కార్మిక, కర్షక మైత్రిని ఏర్పరచడం, ఆ మైత్రీ బంధాన్ని బలోపేతం చేయడానికున్న ప్రాముఖ్యత విశేషంగా పెరిగింది. ఎందుకంటే కార్మికవర్గం, రైతాంగం నేడు ఫ్యూడలిజం, దాని అవశేషాలతో పాటు, నయా ఉదారవాదం దానితో అనుబంధంగా వచ్చే దుష్పరిణామాల పెద్ద దాడిని ఎదుర్కొనవలసి వస్తున్నది. దీనిని దోపిడీకి గురవుతున్న ఈ రెండు ఉత్పత్తి శక్తుల మధ్య మరింత బలమైన మైత్రీబంధాన్ని ఏర్పరచడం ద్వారా మాత్రమే ఓడించగలం.

భారతదేశంలో కార్మిక, కర్షక మైత్రి సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంలో, అంతకుముందు జరిగిన కార్మికవర్గం, రైతాంగ చారిత్రాత్మక పోరాట సందర్భాలలో అనేకసార్లు వ్యక్తమైంది. ఇటీవలి సంవత్సరాలలో, 2018 నుంచి 2023 దాక సీఐటీయు, ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్), ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం(ఎఐఏడబ్ల్యూయూ) సంయుక్తంగా చేసిన దేశవ్యాపిత పోరాటాల ద్వారా ఈ దిశలో చైతన్యంతో కూడిన కృషి జరిగింది. దుర్మార్గమైన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు దేశవ్యాపితంగా జరిగిన పోరాటంలో ఈ మైత్రిని సాధించటం గొప్ప విషయం. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) కేంద్ర కార్మిక సంఘాల (సీటీయు) నాయకత్వంలో కార్మికవర్గం నుండి అపారమైన మద్దతును అందుకున్నది.

కార్మికవర్గ విముక్తి పోరాటం ఉత్పత్తి చేసిన సిద్ధాంతవేత్తల్లో లెనిన్ మార్క్స్‌కు సరిసమానమైన వ్యక్తి అని వర్గ చైతన్యంపైనా, చరిత్రపైనా అధ్యయనం చేసిన రచయిత, హంగరీకి చెందిన మార్క్సిస్టు జార్జిలూకాక్స్ అంటాడు. ఏ లెనిన్ శత వర్ధంతిని నేడు మనం జరుపు కుంటున్నామో అది సిద్ధాంతం, ఆచరణల, అలాగే ఉద్యమాలు, నిర్మాణం యొక్క ప్రత్యేక కలయిక. మొట్టమొదటి సోషలిస్టు విప్లవానికి నాయకత్వం వహించడం ఆయన సాధించిన అతి పెద్ద విజయం. అన్ని ప్రతికూల పరిస్థితుల్లో దాన్ని కాపాడుకోవడానికి అవసరమైన కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం చేయడం ఆయన ప్రత్యేకత. మార్క్సిజానికి ఆయన చేసిన ప్రభావవంతమైన సైద్ధాంతిక సహకారాల్లో ఒక ముఖ్యమైనది సోషలిస్టు విప్లవానికి కార్మిక కర్షక మైత్రికి సంబంధించినది. విషయాన్ని ఆయన సైద్ధాంతికంగా ప్రతిపాదించడమే కాదు, రష్యాలో జరిగిన అక్టోబర్ విప్లవంలో దాన్ని ఆచరణలో పెట్టాడు. సోషలిస్టు వ్యవస్థ నిర్మాణంలో దాన్ని అంతర్భాగమే చేశాడు.

ఆ భావన ఆవిర్భావం

మార్క్స్, ఏంగెల్స్ తమ రచనల్లో నాటి పారిశ్రామికంగా అభి వృద్ధి చెందిన పశ్చిమ దేశాలకి చెందిన కార్మిక వర్గం పైనే తమ దృష్టిని కేంద్రీకరించారు. పెట్టుబడిదారీ విధానం నుండి సోషలి జంలోకి పరివర్తన జరిగే క్రమంలో కార్మికవర్గం అందుకు అవస రమైన నాయకత్వాన్ని అందించగలదని వారిరువురూ పేర్కొ న్నారు. ఏమైనా రైతాంగంలోని వివిధ తరగతులు ఆ విప్లవంలో పోషించే సకారాత్మక, నకారాత్మక అంశాలను కూడా వారు పరిగ ణనలోని తీసుకున్నారు.1871లో జరిగిన వీరోచిత ప్యారిస్ కమ్యూన్‌ను ఓడించడంలో రైతాంగం ఫ్రెంచ్ బూర్జువా వర్గానికి ఏ విధంగా సహకరించిందో ఆయన పరిగణనలోకి తీసుకు న్నాడు. పెట్టుబడిదారుల ఆస్తులతో పాటు రైతాంగం ఆస్తులపై కూడా కార్మిక వర్గం దాడి చేస్తుందన్న భయం రైతాంగం పెట్టు బడిదారులకు సాయపడేలా చేసింది.ఏమైనా, మార్క్స్ ఏంగెల్స్ లకు రైతాంగం యొక్క సకారాత్మక శక్తిపై అవగాహన ఉంది. ఏప్రిల్ 16, 1856లో మార్క్స్ ఏంగెల్స్‌కి రాసిన లేఖలో కార్మిక వర్గ విప్లవానికి రైతాంగం కలిస్తే అద్భుతాలు జరుగుతాయ న్నాడు. ఈ విషయాన్ని లెనిన్ సీరియస్‌గా తీసుకున్నాడు. 'మన విప్లవం' పేరున ఆయన జీవిత చరమాంకంలో (1923, మే 30 న) ప్రావ్దా ప్రచురించిన వ్యాసంలో ఈ విషయాన్ని నొక్కి వక్కాణించారు.

26 ఏండ్ల పిన్న వయసులో "రష్యాలో పెట్టుబడిదారీ విధాన అభివృద్ధి" అనే గ్రంథం 1896లో లెనిన్ రాశారు. దాన్లో కార్మికవర్గ, రైతాంగ విప్లవకర శక్తిపై ఆయన వివరించారు. "కార్మిక వర్గ పార్టీ, రైతాంగం" అనే వ్యాసం 1901లోనే ఆయన చెప్పారు. "కార్మికవర్గ పోరాటాల విప్లవ లక్ష్యం కోట్లాది రైతాంగంలో విప్లవ చైతన్యాన్ని రేకెత్తించకుండా సాధ్యం కాదని పేర్కొన్నారు. ఇది సాధ్యం కాదని ఏ ఒక్కరూ చెప్పకండి! మనకు తెలియకుండానే, మన ప్రమేయం లేకుండానే వేలాది పద్ధతుల్లో ఇది జరిగిపో తూనే ఉంది. 1903లో "గ్రామీణ పేదల కొరకు" అనే గ్రంథం లో ఈ ఆలోచనను మరింత విస్తృత పరిచారు. ఇది ఇప్పటికీ తన ప్రాసంగితను నిలుపుకుంటూనే ఉంది.

కార్మిక కర్షక మైత్రి ద్వంద్వ లక్ష్యాలు

1905లో జరిగిన మొదటి రష్యా విప్లవాన్ని జారు ప్రభుత్వం రక్తపుటేరుల్లో ముంచేసినా, అది ఎన్నో విలువైన పాఠాలను అందించింది. అప్పుడే బోల్షివిక్ పార్టీ 'కార్మిక వర్గ, రైతాంగ విప్లవకర ప్రజాతంత్ర నియంతృత్వం' అని ఒక నినాదమిచ్చింది. ఇది మార్క్సిజాన్ని మరింత సంపద్వంతం చేసింది. నిర్దిష్ట పరిస్థితుల్ని నిర్దిష్టంగా విశ్లేషించడం ప్రాతిపదికన లెనిన్ ప్రతిపాదించిన సిద్ధాంతం ఈ విధంగా ఉంది. పెట్టుబడిదారీ విధానం మొదట ప్రారంభమైన దేశాలకీ, తర్వాత ఆలస్యంగా ప్రారంభమైన దేశాలకీ చాలా తేడా ఉంది. 1789లో ఫ్రెంచ్ బూర్జువా వర్గ నాయకత్వాన జరిగిన ఫ్రెంచ్ విప్లవం, భూస్వామ్య విధానాన్ని ధ్వంసం చేసి ఫ్యూడల్ ఎస్టేట్లను రైతాంగానికి పంచిపెట్టింది. ఇది పెట్టుబడిదారీ విధాన ప్రారంభ దశలోని పరిణామం. రష్యాలో గాని, ఇతర దేశాల్లో గాని, పెరుగుతున్న కార్మిక వర్గ భయానికి పెట్టుబడిదారీ వర్గం పాతశక్తిని కోల్పోయి భూస్వాములతో రాజీపడనారంభించింది. ఇది రైతాంగ ప్రజాస్వామిక ఆకాంక్షలకు భిన్నంగా ఉండి, వారిలో అసంతృప్తిని రాజేస్తున్నది. భూస్వామ్య ఆస్తిపై దాడిచేస్తే అది ప్రతీఘాతమై యావత్ కష్టజీవుల్నీ ఏకంచేసి పెట్టుబడిదారుల ఆస్తిపై తిరగబడేలా చేస్తుందని బూర్జువాలు భయపడ్డారు.

ఆ నిర్దిష్ట పరిస్థితిలో లెనిన్ కార్మికవర్గ నాయకత్వంలో కార్మిక-కార్షక ఐక్యతను ప్రతిపాదించాడు. ఇది ఫ్యూడల్ వ్యతిరేక ప్రజాతంత్ర విప్లవాన్ని పూర్తి చేస్తుందని, అలానే పెట్టుబడిదారీ వ్యతిరేకంగా సోషలిస్టు విప్లవం వరకు పురోగమిస్తుందని ప్రతిపాదించాడు. 1905లో రాసిన తన ప్రఖ్యాత గ్రంథం 'ప్రజాతంత్ర విప్లవంలో సోషల్ డెమోక్రసీ యొక్క రెండు ఎత్తుగడల్లో దాన్నే కింది విధంగా క్రోడీకరించారు, "పెట్టుబడిదారీ వర్గ నిలకడలేమిని, కులీన వర్గాల ప్రతిఘటనను రైతాంగ బల ప్రయోగంతో కూలదోయాలంటే కార్మిక వర్గం ప్రజాతంత్ర విప్లవాన్ని సంపూర్తి చేయవలసిందే. జనాభాలోని అర్ధ శ్రామికులను కలగలుపుకుని రైతాంగ, పెటీబూర్జువా వర్గ నిలకడ లేనితనాన్ని అడ్డుకుని బూర్జువా వర్గ ప్రతిఘటనను బలప్రయోగంతో కూలదోసి సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయాలంటే కార్మికవర్గం సోషలిస్టు విప్లవాన్ని జయప్రదం చేయాల్సిందే.

కార్మిక కర్షక మైత్రి అనే మౌలిక సూత్రంపై ఆధారపడే లెనిన్, బోల్షివిక్ పార్టీ అనేక విధానపరమైన నిర్ణయాలను అక్టోబరు విప్లవం జయప్రదం కాకముందు, తర్వాత కూడా తీసుకున్నారు. రష్యన్ విప్లవం ప్రధాన నినాదమే 'శాంతి, భూమి, తిండి' ఈ ఐక్యతనే ప్రతిఫలిస్తోంది. కార్మికుల, రైతుల, సైనికుల ప్రతినిధులు ఎన్నికైన సోవియట్‌లలో ఒకరికొకరు దగ్గరయ్యారు. రైతాంగంపై తమ నాయకత్వ స్థానాన్ని నిలుపుకోగలిగిన స్థాయిలో కార్మికవర్గం ఉండాలి. ఆర్థిక వ్యవస్థలో అనవసర దుబారా ఖర్చుల్ని తొలగించడం ద్వారా అది రైతాంగ విశ్వాసాన్ని పొందగలిగుండాలి. ఆ విధమైన సామాజిక సంబంధాలు ఆర్థిక వ్యవస్థలో ఉండాలి".


సామ్రాజ్యవాదం విసురుతున్న కొత్త సవాళ్లు

ఇదే పుస్తకంలో లెనిన్ 1916లో సామ్రాజ్యవాదంపై అద్భుతమైన విశ్లేషణ చేశారు. నేడు, ఒక శతాబ్దానికి పైగా, లెనిన్ వివరించిన సామ్రాజ్యవాదం ప్రాథమిక లక్షణమైన దోపిడీ, అసమానతలు, యుద్ధాలు, విధ్వంసం మరింత ఎక్కువైనాయి. అంతర్జాతీయ విత్తపెట్టుబడి ధ్వంసం చేస్తోంది. యుద్ధాలు, కరువులలో లక్షలాది మంది చనిపోతున్నారు. గ్లోబల్ వార్మింగ్, పర్యావరణ క్షీణత కారణంగా భూగోళం తీవ్ర ప్రమాదంలో పడింది.లెనిన్ కార్మిక-కర్షక మైత్రీ సిద్ధాంతమూ, దాని ఆచరణ రష్యాలోనే కాకుండా చైనా, వియత్నాం, కొరియా, క్యూబాలో సైతం సోషలిస్టు విప్లవాలు విజయవంతం కావటానికి దారితీసింది. విప్లవాలు విజయవంతమైన ఈ దేశాలన్నింటిలో, విప్లవ శక్తులు బూర్జువా-భూస్వామ్య పాలక వర్గాలకు వ్యతిరేకంగాను, ఆ వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగాను పోరాటం చేయవలసివచ్చింది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ, నయా ఉదారవాదం యొక్క కొత్తయుగంలో, నయా-ఫాసిస్ట్, యుద్ధోన్మాద, మతతత్వ జాత్యహంకార ధోరణులు వికృతంగా తలలు ఎత్తుతున్నాయి. ఈ ధోరణులను ప్రతిఘటించటానికి ప్రతి దేశంలో కార్మిక, కర్షక మైత్రిని ఏర్పరచడం, ఆ మైత్రీ బంధాన్ని బలోపేతం చేయడానికున్న ప్రాముఖ్యత విశేషంగా పెరిగింది. ఎందుకంటే కార్మికవర్గం, రైతాంగం నేడు ఫ్యూడలిజం, దాని అవశేషాలతో పాటు, నయా ఉదారవాదం దానితో అనుబంధంగా వచ్చే దుష్పరిణామాల పెద్ద దాడిని ఎదుర్కొనవలసి వస్తున్నది. దీనిని దోపిడీకి గురవుతున్న ఈ రెండు ఉత్పత్తి శక్తుల మధ్య మరింత బలమైన మైత్రీ బంధాన్ని ఏర్పరచడం ద్వారా మాత్రమే ఓడించగలం.

ప్రభాత్ పట్నాయక్ రాసినట్లు, "చాలావరకు మూడవ ప్రపంచదేశాలలో విప్లవానుకూల అవకాశాలు కార్మిక-కర్షక మైత్రిని విజయవంతంగా నిర్మించడంపై ఆధారపడి ఉంటుంది. అటువంటి మైత్రి లేకుండా పెట్టుబడిదారీ విధానాన్ని ఓడించలేం. విప్లవం సాధ్యం కాదు, అటువంటి మైత్రీబంధం లేకుండా అక్టోబర్ విప్లవం కూడా సాధ్యమయ్యేది కాదు." "ఈ రోజు భూస్వామ్య వ్యతిరేక ప్రజాస్వామిక విప్లవాన్ని పూర్తి చేయడం కోసమే కాకుండా, సమకాలీన ప్రపంచీకరణ అనేక మూడవ ప్రపంచ దేశాల్లో సృష్టించిన తీవ్రమైన వ్యవసాయ సంక్షోభాన్ని, చిన్న ఉత్పత్తి రంగంలోని సంక్షోభాన్ని అధిగమించడానికి కూడా అటువంటి కార్మిక - కర్షక కూటమి అవసరం. వలసవాద-వ్యతిరేక పోరాట వాగ్దానాలకు అనుగుణంగా, వలస పాలనానంతర పాలనలు అందించిన చిన్నపాటి ఉత్పత్తి రంగానికి వివిధ స్థాయిలలో రాజ్యం ఇస్తున్న మద్దతును ప్రపంచీకరణ నిర్మూలించింది. ఈ రంగాన్ని ప్రపంచమంతటా పరుగులు పెడుతున్న బడాపెట్టుబడి ఆక్రమణకు, ప్రపంచ మార్కెట్లో వుండే ధరల హెచ్చుతగ్గులకు బలిచేసింది.

"ఈ ఆర్థికవ్యవస్థలలోని పెట్టుబడి రంగాలలో కార్మికుల డిమాండ్ దారుణంగా తగ్గిపోయింది. సహజంగా పెరిగే కార్మిక శక్తి (వర్క్ ఫోర్స్) కంటే ఇది తక్కువగా ఉంది. పైగా పెట్టుబడిదారులు చిన్న తరహా ఉత్పత్తి రంగంలోకి జొరబడేసరికి కార్మిక జీవితాలు నాశనమైపోయాయి. ఉదాహరణకు గత మూడు దశాబ్దాలలో ఇండియాలోనే నాలుగు లక్షల మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు.



కార్మిక-కర్షక మైత్రీ బంధానికి కృషి

2000 సంవత్సరంలో తాజాపరిచిన సీపీఐ(ఎం) కార్యక్రమం 7.6 పేరాలో "ప్రజల ప్రజాతంత్ర కూటమి ఏర్పడటానికి కార్మికవర్గం, రైతాంగం మధ్య ధృడమైన మైత్రీ బంధం ఉండటం కీలకం, ఆధారం. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో, విస్తృత ప్రజాతంత్ర పరివర్తన సాధించటంలో ఈ మైత్రీ బంధానికి అత్యంత ప్రాముఖ్యం వుంది. అన్ని విధాలా సామాజిక ప్రగతికి ఈ మిత్రత్వం హామీగా వుంటుంది. విప్లవాన్ని ముందుకు తీసుకుపోవటంలో ఇతర వర్గాల పాత్ర కార్మిక-రైతాంగ కూటమి బలం, స్థిరత్వం మీద ఆధారపడి ఉంది."

భారతదేశంలో కార్మిక, కర్షక మైత్రి సామ్రాజ్యవాద వ్యతిరేక స్వాతంత్ర్య పోరాటంలో , అంతకుముందు జరిగిన కార్మికవర్గం, రైతాంగ చారిత్రాత్మక పోరాట సందర్భాలలో అనేకసార్లు వ్యక్తమైంది. ఇటీవలి సంవత్సరాలలో, 2018 నుంచి 2023 దాక సీఐటీయు, ఆల్ ఇండియా కిసాన్ సభ (ఎఐకెఎస్), ఆల్ ఇండియా వ్యవసాయ కార్మిక సంఘం(ఎఐఏడబ్ల్యూయూ) సంయుక్తంగా చేసిన దేశవ్యాపిత పోరాటాల ద్వారా ఈ దిశలో చైతన్యంతో కూడిన కృషి జరిగింది. దుర్మార్గమైన మూడు వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదిపాటు దేశవ్యాపితంగా జరిగిన పోరాటంలో ఈ మైత్రిని సాధించటం గొప్ప విషయం. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) కేంద్ర కార్మిక సంఘాల (సీటీయు) నాయకత్వంలో కార్మికవర్గం నుండి అపారమైన మద్దతును అందుకున్నది. అదేవిధంగా సీటీయు నాయకత్వంలో జరిగిన దేశావ్యాపిత సమ్మెలకు సంయుక్త కిసాన్ మోర్చా(ఎస్‌కెఎం) తన పూర్తి మద్దతును అందించింది. ఈ రెండు వర్గాలు కలిసి సంయుక్తంగా జరిపే పోరాటాలు 2024లో కూడా కొనసాగుతాయి.

ఏమైనప్పటికీ, ఇది ఒక చిన్న ప్రారంభం మాత్రమే. ప్రస్తుతం అధికారంలో వున్న కార్పొరేట్-మతోన్మాద-మనువాద- నిరంకుశ ఆర్ఎస్ఎస్-బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించటానికి మరింత విస్తృతమైన, తీవ్రమైన ఆందోళన, రాజకీయ, సైద్ధాంతిక, సంస్థగత చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. లెనిన్ స్వప్నమైన కార్మిక-కర్షక కూటమిని నిర్మించడానికి భారతదేశంలోని వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు అపారమైన కృషి చేయాలి. అది మాత్రమే భారతదేశంలో నిజమైన విప్లవాత్మక సామాజిక మార్పును సాధించగలదు.

(రేపు కామ్రేడ్ లెనిన్ శత వర్ధంతి)

నమ్మకాన్ని పునరుద్ధరించిన తీర్పు!

బిల్కిస్ బానో కేసులో ఇటీవల వచ్చిన తీర్పు కోసం చాలా మంది ఆతృతగా ఎదురుచూశారు. న్యాయాన్ని అందించగల సామర్థ్యం న్యాయ వ్యవస్థకు వుందన్న ఆశలు అణచివేయ బడతాయా లేక మరింత ప్రకాశవంతంగా జ్వలిస్తాయా అన్న అంశంపై అగ్ని పరీక్ష మాదిరిగా ఈ తీర్పును అందరూ పరిగణించారు. మానవాళిపై అత్యంత హేయమైన నేరాలకు పాల్పడిన, గుజరాత్ ప్రభుత్వం శిక్ష తగ్గింపు చర్యల్లో భాగంగా విడుదల చేసిన 11 మంది దుండగులు జైలు నుండి బయటకు రాగానే వారికి పూలదండలు వేసి, వారిని 'సంస్కారవంతమైన బ్రాహ్మణులు'గా కీర్తించిన 2022 ఆగస్టు 15న ఈ ఆశలన్నీ పూర్తిగా నీరుగారిపోయాయి. మహిళల భద్రత, గౌరవాన్ని కాపాడలేని వారిపై... ఎర్రకోట పైనుండి చేసిన ప్రసంగంలో ప్రధాని విమర్శించడానికి ముందే... ఈ ఘటన చోటు చేసుకుంది.

2002 అల్లర్ల సమయంలో, హింస జరుగుతుందనే భయంతో గ్రామం వీడి పారిపోతున్న నాలుగు మాసాల గర్భవతి అయిన 21 ఏళ్ల బిల్కిస్ బానోను, ఆమె కుటుంబాన్ని ఈ దుండగులు వెంబడించారు. ఒక రోజు తర్వాత నిస్సహాయులైన వారిని చుట్టుముట్టారు. బిల్కిస్ బానో మూడేళ్ల కుమార్తెను, అంతకుముందు రోజే పుట్టిన ఆమె మేనల్లుడిని దారుణంగా చంపివేశారు. ఆమెపై, ఆమె తల్లిపై, మరదలిపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. వారందరినీ కిరాతకంగా హత్య చేశారు. కేవలం బిల్కిస్ బానో మాత్రమే బతికి బయటపడ్డారు. గోద్రాలో ఏర్పాటు చేసిన అల్లర్ల బాధితుల శిబిరానికి పోలీసులు ఆమెను చేర్చారు. ఆమె అనుభవించిన భయంకరమైన ఆ దారుణాలు, ఆటవిక చర్యలు అనేక మందిని దిగ్భ్రాంతికి గురిచేశాయి. ఊహించని రీతిలో ఎదురైన అడ్డంకులు, అవరోధాలన్నింటినీ అధిగమిస్తూ న్యాయం కోసం ఆమె సాగించిన సాహసోపేతమైన పోరాటానికి మానవ హక్కుల కార్యకర్తలు, గ్రూపులు, న్యాయవాదుల మద్దతు లభించింది. నిందితులకు ఇవ్వాల్సిన ప్రతి రక్షణనూ గుజరాత్ ప్రభుత్వం అందచేసింది. మహారాష్ట్రలోని సిబిఐ ప్రత్యేక కోర్టుకు ఈ కేసు బదిలీ అయిన తర్వాత మాత్రమే 2008లో నిందితులను దోషులుగా నిర్ధారించారు. 2017లో, మహారాష్ట్ర హైకోర్టు వారి నేర నిరూపణను, వారికి విధించిన యావజ్జీవ శిక్షను సమర్థించింది. అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ కనుసన్నల్లో ముస్లిం కమ్యూనిటీపై సంఘ పరివార్ సాగించిన హత్యాకాండకు సంబంధించిన వేలాది కేసుల్లో కనీసం ఒక్క దాంట్లోనైనా న్యాయం జరిగినట్లు కనిపించింది. దోషులను విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ, ఇక వరుసగా మహిళా రాజకీయ కార్యకర్తలు, విద్యావేత్తలు, రిటైర్డ్ మహిళా ఐపిఎస్ అధికారి, తర్వాత బిల్కిస్ బానో వరుసగా సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. గుజరాత్, కేంద్ర ప్రభుత్వాలు వారి విడుదలను పూర్తిగా, ధాటిగా సమర్థించుకున్నాయి. ఎట్టకేలకు, ఈ ఏడాది జనవరి8న జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తీర్పును వెలువరించింది. 15 రోజుల వ్యవధిలో ఆ 11 మంది రేపిస్టులు, హంతకులు తిరిగి జైలుకు వెళ్ళాలని ఆదేశించారు. న్యాయం కోసం జరిపే పోరాటాలు విజయవంతమవుతాయనే ఆశను పునరుద్ధరించడంలో ఈ తీర్పు ఎంతగానో ఉపకరించింది.

దోషులు చేసిన నేరాలను 'ఘాతుకాలుగా, దౌర్జన్యాలుగా' ఆ తీర్పు అభివర్ణిస్తూ, గుజరాత్ ప్రభుత్వం పాల్పడిన అనేక తప్పుడు చర్యలకు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించింది. అయితే, అసాధారణమైన పరిస్థితుల ప్రాతిపదికగా ఈ శిక్ష తగ్గింపు చర్య చెల్లదంటూ, 'గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందనే కారణాలపై ఈ శిక్ష తగ్గింపు ఆదేశాలను కొట్టివేస్తున్నాం.' అని న్యాయమూర్తులు తమ తీర్పులో స్పష్టం చేశారు. ఈ తీర్పును ప్రకటించడానికి దారి తీసిన అసాధారణ పరిస్థితులు ఈ కింది విధంగా వున్నాయి: 2019లో నిందితుల్లో ఒకరైన రాధేశ్యామ్ తనకు విధించిన శిక్షను తగ్గించాలని కోరుతూ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించాడు. అయితే దోషిగా నిర్ధారించిన మహారాష్ట్ర కోర్టే దీన్ని విచారించాలని పేర్కొంటూ ఆ పిటిషన్‌ను కొట్టివేశారు. ఈ ఆదేశాలపై గుజరాత్ ప్రభుత్వం రివ్యూ పిటిషన్‌ను దాఖలు చేయలేదు. పైగా రాధేశ్యామ్ తనకు శిక్ష తగ్గించాలని కోరుతూ మహారాష్ట్ర హైకోర్టును ఆశ్రయించాడు. ఈ కేసులో దోషిగా నిర్ధారించిన సిబిఐ కోర్టు మేజిస్ట్రేట్, వారు (రాధేశ్యామ్, ఆయన సహ నిందితుడు) పెట్టుకున్న పిటిషన్‌ను తిరస్కరించారు. ఈ కేసును విచారించిన పోలీసు అధికారి కూడా తిరస్కరించారు. ఇదంతా అయిన తర్వాత, రాధేశ్యామ్, గుజరాత్ ప్రభుత్వం 2021లో సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. గుజరాత్, మహారాష్ట్రల్లో గతంలో ఏం జరిగిందో కోర్టుకు తెలియచేయకుండానే ఈ శిక్ష తగ్గింపు పిటిషన్‌ను గుజరాత్ హైకోర్టు విచారించాలని కోరుతూ పెట్టుకున్న పిటిషన్‌ను విచారణకు స్వీకరించాలంటూ కోరాయి. ఈ కేసును విచారించిన బెంచ్, శిక్ష తగ్గింపు పిటిషన్‌ను విచారించేందుకు గుజరాత్ హైకోర్టుకు మాత్రమే అధికారం వుందని రూలింగ్ ఇవ్వడమే కాకుండా, దీన్ని 1992 నాటి ప్రభుత్వ శిక్ష తగ్గింపు విధానం కింద పరిశీలించాలని, అంతేకానీ 2014 నాటి సవరించిన విధానం కింద కాదని కూడా స్పష్టం చేసింది. సవరించిన 2014 విధానం ప్రకారం మరణశిక్ష పడిన వారికి శిక్ష తగ్గింపు ఉపశమనం లభించదు. అయితే, 1992 విధానం కింద ఇది సాధ్యమవుతుంది.ఈ తీర్పు వచ్చిన తర్వాత, గుజరాత్ ప్రభుత్వం వెంటనే ఈ దోషులకు శిక్ష తగ్గింపు అమలు చేయడానికి అవసరమైన చర్యలన్నింటినీ హడావిడిగా పూర్తి చేసింది. అప్పటికే అమల్లో వున్న నిబంధనలను, విధి విధానాలను గాలికి వదిలేసింది.



దోషులను విడుదల చేయడాన్ని సవాలు చేస్తూ, ఇక వరుసగా మహిళా రాజకీయ కార్యకర్తలు, విద్యావేత్తలు, రిటైర్డ్ మహిళా ఐపిఎస్ అధికారి, తర్వాత బిల్కిస్ బానో వరుసగా సుప్రీం కోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు. గుజరాత్, కేంద్ర ప్రభుత్వాలు వారి విడుదలను పూర్తిగా, ధాటిగా సమర్థించుకున్నాయి. ఎట్టకేలకు, ఈ ఏడాది జనవరి 8న జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ ఉజ్వల్ భుయాన్ లతో కూడిన బెంచ్ అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ తీర్పును వెలువరించింది. 15 రోజుల వ్యవధిలో ఆ 11 మంది రేపిస్టులు, హంతకులు తిరిగి జైలుకు వెళ్ళాలని ఆదేశించారు. న్యాయం కోసం జరిపే పోరాటాలు విజయ వంతమవుతాయనే ఆశను పునరుద్ధరించడంలో ఈ తీర్పు ఎంతగానో ఉపకరించింది.

రాధేశ్యామ్, గుజరాత్ ప్రభుత్వం కోర్టుకు తెలియచేయాల్సిన ముఖ్యమైన వాస్తవాలను వెల్లడించకుండా దాచిపెట్టి, సుప్రీంకోర్టు 2021లో ఇచ్చిన తీర్పును అక్రమ మార్గాల ద్వారా రాబట్టారని జనవరి 8 నాటి తీర్పు నిర్ధారణకు వచ్చింది. "2022 మే 13న ఈ కోర్టు ఇచ్చిన తీర్పు కోర్టు దృష్టిలో చెల్లదని మేం అభిప్రాయపడుతున్నాం. పర్యవసానంగా, గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు, దాని అధికార పరిధిని, విచక్షణను దుర్వినియోగం చేయడం తప్ప మరొకటి కాదు.ఈ కోర్టు జారీ చేసిన ఆదేశాలను, చట్ట నిబంధనలను అతిక్రమించేందుకు సాధనంగా ఉపయోగించుకోవడానికి ఈ కేసు ఒక చక్కటి ఉదాహరణగా వుంది. అందువల్ల, శిక్ష తగ్గింపు అధికారాన్ని ఉపయోగించిన తీరును పరిశీలించకుండానే, గుజరాత్ ప్రభుత్వం తనకు దఖలు పరచని అధికారాలను కూడా దుర్వినియోగం చేసిందనే కారణాలతో ఈ శిక్ష తగ్గింపు ఆదేశాలను మేం కొట్టివేస్తున్నాం. ఈ ప్రాతిపదికనే శిక్ష తగ్గింపు ఆదేశాలు రద్దవుతాయి."ఈ నేరస్తులకు గుజరాత్ ప్రభుత్వం మొదటి నుండి సహకరిస్తూనే వచ్చిందని, అందువల్లనే ఈ కేసును మహారాష్ట్రకు బదిలీ చేయాల్సి వచ్చిందని, పైగా 2021లో సుప్రీం కోర్టుపై జరిగిన మోసం, అక్రమాల్లో కూడా గుజరాత్ ప్రభుత్వ ప్రమేయం వుందని సుప్రీంకోర్టు అభిప్రాయపడుతోందనే వాస్తవాన్ని ఇక్కడ నొక్కి చెప్పడం కీలకంగా వుంది. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ఖూనీకోర్లకు తన వంతు పూర్తి మద్దతును అందించింది. సుప్రీంకోర్టు ఇంత తీవ్రమైన రీతిలో వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా గుజరాత్, కేంద్ర ప్రభుత్వాల తరపు ప్రతినిధులెవరూ ఎలాంటి విచారం వ్యక్తం చేయలేదు. దీంతో బీజేపీ వాస్తవిక మనువాదీ ముఖం నగ్నంగా బయటపడింది. శిక్షకు దొరక్కుండా, మహిళలపై, ప్రజలపై బీజేపీ మద్దతుదారులు పాల్పడుతున్న హేయమైన నేరాలను తప్పనిసరిగా గుర్తించాలి. భిన్న గ్రూపుల మధ్య ఇలాంటి విద్వేషాన్ని సృష్టించే అస్తిత్వవాద రాజకీయాలను వారు క్షమించడమే కాకుండా, ఇతరులపై తమ వారు చేసే నేరాలను కూడా పండుగలా జరుపుకోవడాన్ని తప్పనిసరిగా వ్యతిరేకించాలి.

('పీపుల్స్ డెమోక్రసీ' సంపాదకీయం)

కేసీఆర్ ఎవర్ని నిలబెట్టినా ఓకే...

మెదక్ ఎంపీ స్థానం నాలుగో సారి కైవసం చేసుకుంటాం :

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మెదక్ పార్లమెంటు స్థానానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎవరిని అభ్యర్థిగా నిర్ణయించినా నాలుగోసారి కైవసం చేసుకుంటామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో మెదక్ పార్లమెంటు నియోజకవర్గ సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ .పార్లమెంటు నియోజక వర్గ పరిధి మొత్తం ఏడు నియోజకవర్గా లకుగానూ ఆరు అసెంబ్లీ సీట్లు గెలిచామని గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే పార్లమెంటు ఎన్నికల్లోనూ కష్టపడి పని చేస్తామని కార్యకర్తలు భరోసా ఇచ్చారని తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తున్నదనీ, అలాంటి వారికి అగ్రనేతలు అండగా ఉంటారని తెలిపారు. ఓడిన కాంగ్రెస్ అభ్యర్థులు అధికారిక కార్యక్రమాల్లో పెత్తనం చెలాయిస్తున్నారని విమర్శించారు. ప్రోటోకాల్ సమస్యలు రాకుండా అధికారులు వ్యవహరించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో మంజూరైన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఇన్‌ఛార్జుల వ్యవస్థను తెచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశాంత వాతావ ‍ణాన్ని చెడగొడుతున్నదని విమర్శించారు.

తగ్గిన ల్యాప్‌టాప్, టాబ్లెట్ షిప్‌మెంట్‌లు

- 'న్యూ ఇంపోర్ట్ రూల్' ఎఫెక్ట్ : నివేదిక

న్యూఢిల్లీ : ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్ దిగుమతుల కోసం ప్రభుత్వ ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్ గతేడాది నవంబర్ 1 నుంచి ప్రారంభమైన తర్వాత ల్యాప్‌టాప్‌లు, టాబ్లెట్‌ల దిగుమతులు నవంబర్‌లో తొమ్మిది నెలల కనిష్ట స్థాయికి పడిపోయాయి. రూ.1869.87 కోట్లకు తగ్గాయి.(14 శాతం) దేశాల నుంచి దిగుమతులు తగ్గాయి.

Bank of India BOI మదాపూర్ బ్రాంచ్
డోర్ నెం.1-98/11/3, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నెం.38, అరుణోదయ కాలనీ, మదాపూర్, తెలంగాణ-500081.

స్వాధీనతా ప్రకటన
(చూడండి రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా,** మదాపూర్ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద మరియు దీ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని, సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగానోటీసులో పేర్కొనబడిన వెల్లించిన చార్జీలతోసహా ఎన్‌పిఎ **తేది అనగా 28.10.2023** నుండి చార్జ్‌చేసిన తదుపరి వడ్డీకు అదనంగా **రూ.150.57లక్షలు (రూపాయలు ఒకకోటి యాభైలక్షలు& యాభైఏడు వేలు మాత్రమే)** లను తిరిగిచెల్లించవలసిందిగా రుణగ్రహీత **శ్రీమతి మూల వసుంధర రాధిక** వారిని కోరుతూ **తేది.31.10.2023నాటి డిమాండ్ నోటీసును** జారీచేశారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8తో చదవగల సదరు చట్టంలోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **11 జనవరి, 2024**న స్వాధీనం చేసుకున్నారు.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా ఆస్తితో లావాదేవీలు జరపరాదని మరియు ఆస్తితో లావాదేవీలు జరపదలచినవారు **బ్యాంక్ ఆఫ్ ఇండియా, మదాపూర్ బ్రాంచ్** వారికి మొత్తం బకాయిలు **రూ.150.57 లక్షలు** మరియు చార్జీలతోపాటుగా **ఎన్‌పిఎ తేది అనగా 28.10.2023** నుండి దానిపై వడ్డీని చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు ఆస్తుల విమోచనానికి అందుబాటులోఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్13 యొక్క సబ్-సెక్షన్ (8) నియమాలను అనుసరించి రుణగ్రహీత శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తుల వివరణ

1	**ఆస్తి యొక్క షెడ్యూలు-ఏ:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72 వద్దగల 2000చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను దాదాపు 55చ.గ.లవిస్తీర్ణపు స్థలపు విడదీయలేని భాగం. **సరిహద్దులు: ఉత్తరం:**పొరుగువారి స్థలం, **దక్షిణం:** 40అ.ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.73 & 74, **పడమర:** ప్లాట్ నెం.70. **ఆస్తి యొక్క షెడ్యూలు-బి:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72లో 'శాంత శ్రీరామ్ సుప్రీమ్ రెసిడెన్సీ' యొక్క పేరు& శీర్షిక పేరు ద్వారా ఆస్తిలోని సెల్లార్ లేదా స్టిల్ట్ ఫ్లోర్‌లోని రెండు కార్ పార్కింగ్ స్థలాలతో సహా ఉమ్మడి ఏరియాతోకలిపి దాదాపు 1615చ.అ.ల విస్తీర్ణపు 5వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.506 మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టుస్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్ & ఓపెన్ టు స్కై
2	**ఆస్తి యొక్క షెడ్యూలు-ఏ:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72 వద్దగల 2000చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను దాదాపు 55చ.గ.ల విస్తీర్ణపు స్థలపు విడదీయలేని భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి స్థలం, **దక్షిణం:**40అ.ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.73 & 74, **పడమర:** ప్లాట్ నెం.70. **ఆస్తి యొక్క షెడ్యూలు-బి:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72లో 'శాంత శ్రీరామ్ సుప్రీమ్ రెసిడెన్సీ' యొక్క పేరు& శీర్షిక పేరు ద్వారా ఆస్తిలోని సెల్లార్ లేదా స్టిల్ట్ ఫ్లోర్‌లోని రెండు కార్ పార్కింగ్ స్థలాలతో సహా ఉమ్మడి ఏరియాతోకలిపి దాదాపు 1615చ.అ.ల విస్తీర్ణపు 3వ అంతస్తులోని నివాసిత ఫ్లాట్ నెం.506 మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** లిఫ్ట్ & ఓపెన్ టుస్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్.
3	**ఆస్తి యొక్క షెడ్యూలు-ఏ:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా వద్దగల సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72 వద్దగల 2000చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను దాదాపు 55చ.గ.ల విస్తీర్ణపు స్థలపు విడదీయలేని భాగం. **సరిహద్దులు: ఉత్తరం:**పొరుగువారి స్థలం, **దక్షిణం:**40అ.ల వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.73 &74, **పడమర:** ప్లాట్ నెం.70. **ఆస్తి యొక్క షెడ్యూలు-బి:** కొండాపూర్ గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.లు 32, 33, 34 మరియు 35లోని ప్లాట్ నెం.71&72లో 'శాంత శ్రీరామ్ సుప్రీమ్ రెసిడెన్సీ' యొక్క పేరు& శీర్షిక పేరు ద్వారా ఆస్తిలోని సెల్లార్ లేదా స్టిల్ట్ ఫ్లోర్‌లోని రెండు కార్ పార్కింగ్ స్థలాలతో సహా ఉమ్మడి ఏరియాతోకలిపి దాదాపు 1615చ.అ.ల విస్తీర్ణపు 1వ అంతస్తులోని ఫ్లాట్ నెం.104 కలిగియున్న ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: ఉత్తరం:** ఓపెన్ టు స్కై, **దక్షిణం:** ఓపెన్ టుస్కై, **తూర్పు:** ఓపెన్ టు స్కై, **పడమర:** కారిడార్ & ఓపెన్ టు స్కై

ప్రదేశం: హైదరాబాద్, తేది: 11-01-2024 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

జంగంపల్లిలో ఇండ్ల స్థలాలను పునరుద్ధరించాలి

- గృహనిర్మాణ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వ్యకాస వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం జంగంపల్లిలో గతంలో కొనుగోలు చేసిన 12 ఎకరాలను పేద ప్రజలకు ఇండ్లస్థలాలివ్వడం కోసం తిరిగి పునరుద్ధరించాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్రాములు, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త నర్సింహులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ మేరకు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తెలుగుదేశంలో హయాంలో కొనుగోలు చేసిన సర్వేనెంబర్ 985, 990,991లోని భూమిని 2008లో అప్పటి మంత్రి షబ్బీర్ అలీ ఇండ్ల స్థలాల కోసం పేదలకు పంచిన విషయాన్ని గుర్తుచేశారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని రద్దు చేసిందనీ, వీడీసీ పేరుతో అరాచకం సృష్టించిందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వీడీసీ ముసుగులో అక్కడ ఉంటున్న పేదల గుడిసెలను తగులబెట్టారనీ, ఆ భూమిని ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టాలని చూశారని వివరించారు. 132 మంది లబ్దిదారులకు హైకోర్టు అనుకూలంగా తీర్పునిచ్చిందనీ, ప్రస్తుతం అక్కడ ఉంటున్న పేదలకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలనీ, కరెంటు, తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.

కాంగ్రెస్ హయాంలో పట్టాలిచ్చిన పేదలందరికీ న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

యూనియన్ బ్యాంక్ / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్ఆర్ నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ.
Mail id: ubin0556009@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8(1) ప్రకారం) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్,2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3 ద్వారా సంక్రమించిన అధికారాలకు అనుగుణంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి దిగువ పేర్కొన్న రుణగ్రహీత మరియు తనఖాపెట్టినవారికి బ్యాంకుకు చెల్లించాల్సిన బకాయిలు చెల్లించాల్సిందిగా కోరుతూ **02-01-2018** తేదీన మా యొక్క రెపిసోడ్‌లి కాలనీ బ్రాంచ్ వారి ద్వారా డిమాండ్ నోటీసు పంపించారు. రుణగ్రహీత మరియు తనఖాపెట్టినవారు : శ్రీ చందా భద్రయ్య, ఇంటి నెం.5-11-698, ఫ్లాట్ నెం.403, రాజశీయ టవర్స్, హన్మకొండ, వరంగల్ జిల్లా-506009 చిరునామాదారుకు నోటీసులో పేర్కొన్న విధంగా బకాయి ఉన్న రుణం రూ.35,00,101.00 (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఒక వంద ఒకటి మరియు సున్నా పైస మాత్రమే) నోటీసు ముట్టిన తేదీ నుంచి 60 రోజుల్లోపు చెల్లించాలని డిమాండ్ నోటీసు పంపించారు.

రుణగ్రహీత బకాయి ఉన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న అధికారి సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని నిబంధన 8 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని అతడు/ఆమె దిగువ పేర్కొన్న ఆస్తిని **16,జనవరి,2024** తేదీన తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు. ఒకవేళ జరిపినట్లయితే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ వారి ఛార్జీకు లోబడి ఉంటుందని బకాయి ఉన్న చెల్లించాల్సిన తేది:31-12-2023 నాటికి బకాయి ఉన్న **రూ.74,97,357.05 (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల తొంభై ఏడు వేల మూడు వందల యాభై ఏడు మరియు ఐదు పైసలు మాత్రమే)**తో పాటు ఈ మొత్తాన్ని వడ్డీతో పాటుగా కలుపుకొని తిరిగి చెల్లించాలి.

ఇందుమూలంగా రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్(8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా కోరడమైనది.

స్థిరాస్తులకు సంబంధించిన వివరాలు:

ఐటెమ్-1: ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ యొక్క విస్తీర్ణం 390చ.గ. లేదా 326.07చ.మీ. సర్వే నెం.458/ఏ/1/1, 458/ఏ/3, 458/ఏ/4, 297(పాత), 459/ఏ/3, 459/బి/1, 459/ఇ/2, 459/బి, 459/బి/2/1, 459/ఏ/2, 458/బి1, 459/ఏ, 297, 298(పాత), 458, 459(కొత్త), 297(పాత), 459/ఏ (కొత్త) ప్లాట్ నెం.116, కుడా లేఅవుట్ యొక్క టిపి నెం.1/2015, కాజీపేట్ జాగీర్ రెవెన్యూ గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ జిల్లా. దీని యొక్క హద్దులు: తూర్పు: ఇతరుల యొక్క స్థలం, పడమర: 40'-00" వెడల్పు రోడ్డు అస్తి. ఉత్తరం: ఓపెన్ ప్లాట్ 117 మరియు 126, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం.115.

ఐటెమ్-2: ఆస్తికి సంబంధించి ఓపెన్ ప్లాట్ యొక్క విస్తీర్ణం 390చ.గ. లేదా 326.07చ.మీ. సర్వే నెం.458/ఏ/1/1, 458/ఏ/3, 458/ఏ/4, 297(పాత), 459/ఏ/3, 459/బి/1, 459/ఇ/2, 459/బి, 459/బి/2/1, 459/ఏ/2, 458/బి1, 459/ఏ, 297, 298(పాత), 458, 459(కొత్త), 297(పాత), 459/ఏ (కొత్త) ప్లాట్ నెం.65, కుడా లేఅవుట్ యొక్క టిపి నెం.1/2015, కాజీపేట్ జాగీర్ రెవెన్యూ గ్రామం, హన్మకొండ మండలం, వరంగల్ జిల్లా. దీని యొక్క హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.63, పడమర: 40'-00" వెడల్పు రోడ్డు అస్తి. ఉత్తరం: ఓపెన్ ప్లాట్ 66, దక్షిణం: ఓపెన్ ప్లాట్ నెం.64.

తేది:16-01-2024 అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IndusInd Bank
నెం.25, స్ట్రీపెల్ రీచ్, ఏ-బ్లాక్, 3వ ఫ్లోర్, క్యాథెడ్రల్ రోడ్, గోపాలపురం, చెన్నై-600 086.

బహిరంగ ప్రకటన (సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 3(1) ప్రకారం)
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం సబ్‌స్టిట్యూటెడ్ సర్వీస్ ద్వారా ప్రకటన

ఇందుమూలంగా దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు తెలియజేయునది ఏమనగా వారు **ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ (ఐబిఎల్)** ద్వారా పొందిన రుణ సౌకర్యాలకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. దీని కారణంగా ఆర్బీఐ మార్గదర్శకాల మేరకు బ్యాంక్ పుస్తకాల్లో వారి యొక్క లోన్ అకౌంట్‌ను **నాన్ పెర్ఫార్మింగ్ అస్సెట్స్‌గా** వర్గీకరించడం జరిగింది. కాబట్టి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని (సర్ఫేసి యాక్ట్) సెక్షన్ 13(2) ప్రకారం బ్యాంక్ దిగువ పేర్కొన్న రుణగ్రహీతకు డిమాండ్ నోటీసులు పంపించింది. డిమాండ్ నోటీసు/లు లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ రుణగ్రహీత యొక్క చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసులు పంపించడం జరిగింది. సదరు నోటీసు/లు లో నోటీసు ముట్టిన తేదీ నుంచి బకాయిలను 60రోజుల్లోపు తిరిగి చెల్లించాలని కోరడం జరిగింది. భవిష్య వడ్డీ, కాంట్రాక్చువల్ వడ్డీ రేటు, తదితర వివరాలను దిగువ పొందుపర్చిన విధంగా దిగువ పేర్కొన్న మొత్తాన్ని చూపుతూ ఇన్సిడెంటల్ వ్యయాలు, కాస్ట్స్, ఛార్జీలను కలుపుకొని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసులో కోరడం జరిగింది. ఏదేమైనప్పటికీ, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సర్ఫేసి రూల్స్)లోని రూల్ 3 ప్రకారం ప్రకటన ద్వారా కూడా మా ద్వారా సర్వీసు అందిస్తున్నామని తెలియజేయనైనది.

లోన్ అకౌంట్ నెంబర్: ఏహెచ్‌ఏ00714ఎస్, ఏహెచ్‌ఏ00948ఎస్, **ఎన్‌పిఏ తేది: 05-11-2023, 13(2) నోటీస్ తేది:02-01-2024, రుణగ్రహీత:** మెసర్స్ ఎట్యూట్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ ఎల్ఎల్‌పి, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న డెసిగ్నేటెడ్ పార్ట్నర్ శ్రీ అభినయ్ సురేంద్ర, చిరునామా: డోర్ నెం.3-4-758 మరియు 3-4-758/ఏ/1 ఎల్‌విజె వివాన్, ఫ్లాట్ నెం.102, మొదటి అంతస్తు, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500027. **సహ-రుణగ్రహీత-1:** శ్రీ అభినయ్ సురేంద్ర కట్టేరి, తండ్రి: శ్రీ సురేంద్ర జె కట్టేరి, 3-3-70, ఫ్లాట్ నెం.101, సాగర్ మేన్షన్ అపార్ట్‌మెంట్, ఖుత్బిగూడ, ఎస్ఆర్ఎస్ హాస్పిటల్ పక్కన, కాచిగూడ, హిమాయత్‌నగర్, కాచిగూడ స్టేషన్, హైదరాబాద్, తెలంగాణ-500027. **సహ-రుణగ్రహీత-2:** శ్రీ సురేంద్ర జె కట్టేరి, తండ్రి: శ్రీ జగన్నాథ రావు కట్టేరి, 3-3-70, ఫ్లాట్ నెం.101, సాగర్ మేన్షన్ అపార్ట్‌మెంట్, ఖుత్బిగూడ, ఎస్ఆర్ఎస్ హాస్పిటల్ పక్కన, కాచిగూడ, హిమాయత్‌నగర్, కాచిగూడ స్టేషన్, హైదరాబాద్, తెలంగాణ-500027. **సహ-రుణగ్రహీత 3:** శ్రీ జయలక్ష్మి ఎస్ కట్టేరి, భర్త: శ్రీ సురేంద్ర జె కట్టేరి, 3-3-70, ఫ్లాట్ నెం.101, సాగర్ మేన్షన్ అపార్ట్‌మెంట్, ఖుత్బిగూడ, ఎస్ఆర్ఎస్ హాస్పిటల్ పక్కన, కాచిగూడ, హిమాయత్‌నగర్, కాచిగూడ స్టేషన్, హైదరాబాద్, తెలంగాణ-500027.

ఆస్తి యొక్క వివరాలు: ఆస్తికి సంబంధించి ఇంటి నెం.8-3-167/బి/98-ఏ, ప్లాట్ నెం.98భాగం, స్థలం యొక్క విస్తీర్ణం 203చ.గ. మొత్తం స్థలం విస్తీర్ణం 457చ.గ. కళ్యాణ్ నగర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్, టిపి నెం.218, వెంచర్-3, సర్వే నెం.128/1 ద్వారా కవర్ చేయబడింది, యూసుఫ్‌గూడ గ్రామం, హైదరాబాద్ అర్బన్ తాలూకా, హైదరాబాద్ జిల్లా మరియు హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.107, దక్షిణం: ప్రతిపాదిత 100 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.97, పడమర: ప్లాట్ నెం.98 (వెండర్ ద్వారా పెట్టుకోబడిన ప్లాట్ యొక్క భాగం)

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు రుణగ్రహీత తిరిగి చెల్లించాలి. సంబంధిత డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని అనగా భవిష్య వడ్డీతో కలుపుకొని, కాస్ట్స్, వ్యయాలతో పాటుగా తిరిగి చెల్లించాలి. ఒకవేళ నిర్దిష్ట గడువులోపు బకాయిలను తిరిగి చెల్లించని యెడల పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తి/లు/స్థిరాస్తిని పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(4)తో పాటు ఇతర వర్తింపదగిన రూల్స్‌తో పాటు స్వాధీనం చేసుకోబడును మరియు రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, చట్టబద్ధమైన ప్రతినిధి/లు యొక్క రిస్క్ ఆధారంగా వారి యొక్క సొంత కాస్ట్ మరియు ఇతర పరిణామాలకు అనుగుణంగా సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించడం జరుగుతుంది.

సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(13) ప్రకారం దయచేసి తమరు గమనించాల్సిన విషయం ఏమిటంటే, సెక్యూర్డ్ ఆస్తి/లు ను ఇతరుల పేరిట బదలాయించడం, విక్రయించడం, లీజుకు ఇవ్వడం మరేఇతర మార్గాల ద్వారా బదలాయింపుకు పాల్పడకూడదు. బ్యాంక్ నుంచి లిఖితపూర్వక అనుమతి పొందకుండా ఎలాంటి చర్యలు చేపట్టకూడదు. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 29 ప్రకారం బ్యాంక్ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోబడునని హెచ్చరించడమైనది.

దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే, పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 8 ప్రకారం, ఐబిఎల్‌కు బకాయి ఉన్న మొత్తాన్ని సదరు ఆస్తి విక్రయం లేదా బదలాయింపు ప్రక్రియ ప్రారంభం కంటే ముందుగా కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని చెల్లించినట్లయితే ఆస్తి విక్రయం నిలిపివేయడం జరుగుతుంది లేదా ఐబిఎల్ ద్వారా బదలాయింపు జరగదు, సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి ఐబిఎల్ ద్వారా మరేఇతర భవిష్య చర్యలు గైకొనబడవని తెలియజేయనైనది.

ప్రదేశం : హైదరాబాద్ సం/-
తేది:20-01-2024 ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ కొరకు అధీకృత అధికారి

మూల్యాంకన కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- ఇంటర్ బోర్డు కార్యదర్శికి ఎమ్మెల్సీ నర్సిరెడ్డి వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో జవాబు పత్రాల మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజాను శుక్రవారం ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం కేంద్రాలు పాత జిల్లా కేంద్రాల్లో మాత్రమే నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి కొత్త జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి సూర్యాపేట జిల్లాలు కొత్తగా ఏర్పడ్డాయని వివరించారు. ఆ జిల్లా కేంద్రాల్లో మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుందని సూచించారు. మార్చిలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట జిల్లా కేంద్రాల్లో జవాబు పత్రాల మూల్యాంకనం కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఆమె సానుకూలంగా స్పందించారని నర్సిరెడ్డి తెలిపారు.

జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బీసీ గురుకుల విద్యార్థి జి.భవజ్ఞకు బంగారు పతకం రావడం పట్ల రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. నల్గొండ జిల్లా తుమ్మడం బీసీ గురుకుల పాఠశాలకు చెందిన భవజ్ఞ జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో బంగారు పతకం సాధించింది. ఈ నెల 13 నుంచి 15 వరకు ఛత్తీస్‌గడ్‌లో జరిగిన పోటీల్లో నలుగురు విద్యార్థులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ / Union Bank of India
అసెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్టీ, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్-500038, తెలంగాణ
Mail id: ubin0556009@unionbankofindia.bank

స్వాధీనతా ప్రకటన
(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్-8(1)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తంబునిపేటబ్రాంచ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువగల చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **రుణగ్రహీత/తనఖాదారు: శ్రీ.గార్లపాటి సుబ్రమణ్యం స్వామి & సహ-బాధ్యులు శ్రీమతి జి.దుర్గ సుబ్రమణ్యం** వారిని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసుల్లో పేర్కొన్న మొత్తం **31.08.2023 నాటికి రూ.17,91,314.89 పై (రూపాయలు పదిహేడు లక్షల తొంభైఒకవేల మూడువందల పద్నాలుగు &ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ& చార్జీలను తిరిగిచెల్లించవలసిందిగా కోరుతూ **తేది.26.09.2023 నాటి డిమాండ్ నోటీసు** జారీచేశారు.

రుణగ్రహీత మొత్తాలను తిరిగిచెల్లించుటలో విఫలం చెందిఉన్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా క్రింది సంతకందారు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువగల సదరు చట్టంలోని సెక్షన్13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **16 జనవరి, 2024**న స్వాధీనంలోకి తీసుకున్నారు.

ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపదలచిన వారు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి **30.11.2023 నాటికి రూ.18,41,829.70 పై (రూపాయలు పద్దెనిమిది లక్షల నలభైఒకవేల ఎనిమిది వందల ఇరవైతొమ్మిది & డెబ్బై పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలను చెల్లించుటకు లోబడి ఉంటుంది.

సెక్యూర్డు అసెట్స్ విమోచనానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13(8) నియమాల క్రింద రుణగ్రహీతల శ్రద్ధను కోరుతున్నారు.

స్థిరాస్తి యొక్క వివరణ:

ఆస్తి నెం.1: యూసుఫ్‌గూడ, హైదరాబాద్-టిఎస్ వద్దగల సర్వే నెం.128/3 లోని మున్సిపల్ నెం.8-3-168/ఇ/2/1/ఏ గల ఆవరణలోని 285చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 51.25చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1250చ.అ.ల విస్తీర్ణపు "దుర్గ నిలయం" యొక్క 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.301 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: కారిడార్ మరియు ఫ్లాట్ నెం.302, పడమర: ఓపెన్ టు స్కై.

ఆస్తి నెం.2: యూసుఫ్‌గూడ, హైదరాబాద్-టిఎస్ వద్దగల సర్వే నెం.128/3 లోని మున్సిపల్ నెం.8-3-168/ఇ/2/1/ఏ గల ఆవరణలోని 285చ.గ.ల విస్తీర్ణపు పూర్తి స్థలానికిగాను 51.25చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతోసహా (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1250చ.అ.ల విస్తీర్ణపు "దుర్గ నిలయం" యొక్క 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఫ్లాట్ నెం.301.

తేది: 16-01-2024 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం: హైదరాబాద్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ / Union Bank of India
అస్సెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500 038, తెలంగాణ.
Mail id: ubin0556009@unionbankofindia.bank

విక్రయానికి సంబంధించి రుణగ్రహీతకు నోటీసు (30రోజుల నోటీసు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 6(2)/8(6) ప్రకారం)

రుణగ్రహీత: 1.మెసర్స్ దీప్తి ఇంజినీర్స్ (దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని: శ్రీ జి.రామకృష్ణ), ఫ్లాట్ నెం.18, జూపిటర్ కాలనీ, సిక్ రోడ్డు, సికింద్రాబాద్-500009. యజమాని: 1.శ్రీ జి.రామకృష్ణ, ఫ్లాట్ నెం.18,జూపిటర్ కాలనీ, సిక్ రోడ్డు, సికింద్రాబాద్-500009. తనఖాపెట్టినవారు-హామీదారు: 2.శ్రీమతి జి.మయూరి, భర్త: జి.రామకృష్ణ, ఫ్లాట్ నెం.18,జూపిటర్ కాలనీ, సిక్ రోడ్డు, సికింద్రాబాద్-500009.

సర్/మేడమ్,

విషయం: శ్రీమతి జి.మయూరి, మెసర్స్ దీప్తి ఇంజనీరింగ్ యొక్క హామీదారు మరియు తనఖాపెట్టినవారు, యొక్క ఆస్తి విక్రయానికి సంబంధించి, దీన్ని రిప్రెజెంట్ చేస్తున్న యజమాని శ్రీ జి.రామకృష్ణ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని రాబట్టుకునేందుకు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, 249/3ఆర్‌టి, మొదటి అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-500 038, సెక్యూర్డ్ క్రెడిటార్, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం బకాయి ఉన్న మొత్తాన్ని నిర్దిష్ట గడువులోపు తిరిగి చెల్లించాలని కోరుతూ 03-04-2020 తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. సదరు నోటీసులో పేర్కొన్న నిబంధనలను తమరు సమ్మతించని కారణంగా, అధీకృత అధికారి వారు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(4) ప్రకారం మరియు దీనితో పాటుగా చదవగల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్,2002లోని రూల్ 8 ప్రకారం తేది:19-12-2020న స్థిర సెక్యూర్డ్ అస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూయర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తమరు తిరిగి చెల్లించలేదు. దీనిలో భాగంగా, దిగువ పేర్కొన్న ఆస్తిని బహిరంగ ఇ-వేలం ప్రకారం ఈనోటీసు ముట్టిన తర్వాత ఆన్‌లైన్ విధానంలో 30 రోజుల తర్వాత విక్రయించబడును. ఆస్తి యొక్క రిజర్వ్ ధరతో పాటుగా మరియు సర్వీస్ ప్రొవైడర్ యొక్క వివరాలను, ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయాన్ని ఇ-వేలం నిర్వహించే విధానాన్ని వేరుగా సమాచారం ఇవ్వబడుతుంది.

ఇందుమూలంగా, ఒకవేళ తమరు బ్యాంక్ వారికి బకాయి ఉన్న మొత్తాన్ని తదుపరి వడ్డీ, కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని విక్రయ ప్రకటన ప్రచురణ తేదీ కంటే ముందుగా చెల్లించినట్లయితే, ఆస్తి విక్రయానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోబడవు మరియు సదరు యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని తిరిగి పొందవచ్చును.

ఆస్తి యొక్క షెడ్యూల్: ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ డూప్లెక్స్ నివాసం గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తుతో కూడిన నివాసం యొక్క కార్పెట్ ఏరియా 467.00చ.అ. గ్రౌండ్ ఫ్లోర్ మరియు 366.80చ.అ. మొదటి అంతస్తు, ఫ్లాట్ నెం.18, సర్వే నెం.156/1, రోడ్డు నెం.1, జూపిటర్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ, సిక్ రోడ్డు, తొక్కాట గ్రామం, సికింద్రాబాద్, సదరు ఆస్తి గుడుపూడి మయూరి పేరిట ఉన్నది, దీని యొక్క హద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.19, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.17, పడమర: ప్లాట్ నెం.21.

తేది:16-01-2024 (బానోత్ నాను)
ప్రదేశం: హైదరాబాద్ చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్ఎసిపిసి-గన్‌ఫౌండ్రీ, మెజనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, ఆబిడ్స్, హైదరాబాద్-500001.

డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) మరియు దీనితో పాటు చదవదగిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ (3)ప్రకారం)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత & హామీదారులు బ్యాంక్ నుంచి పొందిన రుణ సౌకర్యాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఇందుమూలంగా వారి యొక్క రుణాలను బ్యాంక్ నాన్ పెర్ఫామింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించడం జరిగిందని తెలియజేయనైనది. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం వారి యొక్క చివరిగా తెలిసిన చిరునామాకు నోటీసులను పంపగా అవి బట్వాడా కాకుండానే తిరుగు రశీదు లేకుండానే తిరిగివచ్చిన నేపథ్యంలో బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియజేయడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత పేరు/ నోటీసు తేది/ ఎన్‌పిఏ తేది	ఆస్తుల యొక్క వివరాలు/ ఎన్‌ఫోర్స్‌చేయాల్సిన సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా:	బకాయి ఉన్న మొత్తం
1	1) శ్రీ కోల ప్రవీణ్,తండ్రి: శ్రీ కె.ధర్మపాల్ & 2)శ్రీమతి మన్నె జయసుధా, భర్త: కె.ప్రవీణ్,ఇంటి నెం.14-208/4, రాఘవ నగర్ కాలనీ, మీర్‌పేట్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-500097. కార్యాలయం చిరునామా: 1) శ్రీ కోల ప్రవీణ్, తండ్రి: శ్రీ కె.ధర్మపాల్, శ్రీ సాయి ఫుడ్ సప్లయర్స్, ఫ్లాట్ నెం.15, జిల్లెలగూడ మెయిన్ రోడ్డు, సరూర్‌నగర్ మండలం, హైదరాబాద్-500079. 2) శ్రీమతి మన్నె జయ సుధా, భర్త: శ్రీ కె.ప్రవీణ్, శ్రీ సాయి కిరాణ అండ్ జనరల్ స్టోర్స్, డోర్ నెం.9-5-295, రాజిరెడ్డి నగర్, చంపాపేట్, హైదరాబాద్-500079. అకౌంట్ నెంబర్లు: 62189683331, 62280577166, 62192205280, **ఎన్‌పిఏ తేది:** 08-01-2024 **డిమాండ్ నోటీసు తేది:** 09-01-2024 బ్రాంచ్ : హాన్స్‌విని ఆలమ్ (20068)	ఆస్తికి సంబంధించి పాక్షికంగా పూర్తయిన ప్లాట్ నెం.178 తూర్పు భాగం, సర్వే నెం.12 భాగం, విస్తీర్ణం 133.50చ.గ. లేదా 111.62చ.మీ. దీని యొక్క ప్లింత్ ఏరియా 1078చ.అ. ఆర్సీసీ పైకప్పుతో కూడిన నిర్మాణం, బ్లాక్ నెం.2, మీర్‌పేట్ ఓల్డ్ గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, మీర్‌పేట్ గ్రామపంచాయతీ, రంగారెడ్డి ఈస్ట్ కార్యాలయం రిజిస్ట్రేషన్ డిట్రిక్ట్, ఎల్బి నగర్, దీనియొక్క రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.4426/2011, తేది:14-06-2011, డిఆర్ఓ రంగారెడ్డి ఈస్ట్ కార్యాలయం వద్ద శ్రీ కోల ప్రవీణ్, తండ్రి: శ్రీ కోల ధర్మపాల్ పేరిట రిజిస్టర్ చేయబడింది, దీని యొక్క హద్దులు: ఉత్తరం: 20' వెడల్పు రోడ్డు, దక్షిణం:ప్లాట్ నెం.177, తూర్పు: ప్లాట్ నెం.179, పడమర: ప్లాట్ నెం.178పడమటి భాగం.	రూ.38,72,528/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందల ఇరవై ఎనిమిది మాత్రమే) 09-01-2024 నాటికి వడ్డీ, చార్జీలు మరియు ఇన్సిడెంటల్ వ్యయాలను కలుపుకొని
2	శ్రీ ఎం.కృపా సాగర్ రెడ్డి, తండ్రి: శ్రీ రామ సుబ్బా రెడ్డి, ఫ్లాట్ నెం.503, ఐశ్వర్య రెసిడెన్సీ, ప్లాట్ నెం.115&116, శిల్పా పార్క్ ఫైజ్, హైదర్‌నగర్, శ్రీ చైతన్య కళాశాల దగ్గర, హైదరాబాద్-500049. కార్యాలయం చిరునామా: శ్రీ ఎం.కృపా సాగర్ రెడ్డి, తండ్రి: శ్రీ రామ సుబ్బారెడ్డి, యునిసిస్ గ్లోబల్ సర్వీసెస్ ఇండియా, 7వ అంతస్తు, డిఎల్ఎఫ్ బిల్డింగ్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, అకౌంట్‌నెంబర్: 35918847650, **ఎన్‌పిఏ తేది:** 08-01-2024 **డిమాండ్ నోటీసు తేది:** 09-01-2024 బ్రాంచ్ : హైదరాబాద్ మెయిన్ (0847)	ఆస్తికి సంబంధించి పాక్షికంగా పూర్తయిన ఫ్లాట్ నెం.501, ఐదో అంతస్తు, "శ్రీ సాయి కృపా" విస్తీర్ణం 960చఅ. కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో కలుపుకొని, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 39చ.గ. మొత్తం విస్తీర్ణం 780చ.గ. ప్లాట్ నెం.6&7, సర్వే నెం.141, సప్తగిరి ఎన్‌క్లేవ్, బాచుపల్లి గ్రామం, ప్రగతి నగర్ గ్రామ పంచాయతీ, కుతుబుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.9273/2016, తేది:21-07-2016, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిస్టర్ చేయబడింది, రంగారెడ్డి, సదరు ఆస్తి శ్రీ కృపా సాగర్, తండ్రిం శ్రీ రామ సుబ్బా రెడ్డి పేరిట రిజిస్టర్ చేయబడి ఉన్నది. మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం : ఉత్తరం: ప్లాట్ నెం.11,12&13, దక్షిణం: 40అ డుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.7,8&9, పడమర: సర్వే నెం.141 పార్ట్‌లోని పొరుగువారి యొక్క స్థలం, ఫ్లాట్ నెం.501 యొక్క హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై దక్షిణం: ఫ్లాట్ నెం.504, తూర్పు: కారిడార్& ప్రవేశం, పడమర: ఓపెన్ టు స్కై	రూ.31,67,075/- (రూపాయలు ముప్పై ఒకటి లక్షల అరవై ఏడు వేల డెబ్బై ఐదు మాత్రమే) 09-01-2024 నాటికి వడ్డీ, చార్జీలు మరియు ఇన్సిడెంటల్ వ్యయాలను కలుపుకొని

సబ్‌స్టిట్యూటెడ్ మార్గాల ద్వారా నోటీసులు పంపించేందుకు చర్యలు తీసుకోబడినవి. పైన పేర్కొన్న రుణగ్రహీత (లు)కు మరియు/ లేదా వారి యొక్క హామీదారుడు/లకు (ఒకవేళ వర్తింపదగినట్లయితే) ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా తమరు బ్యాంకుకు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ పత్రికా ప్రకటన నోటీసు ప్రచురించిన తేదీ నుంచి 60రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది, లేని పక్షంలో 60రోజుల గడువు ముగిసిన తర్వాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడునని తెలియజేయనైనది.

తేది:19-01-2024, ప్రదేశం :హైదరాబాద్ అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SIGACHI INDUSTRIES LIMITED

229/1 & 9, Kalyan's Tulsiram Chambers, Madinaguda, Hyderabad-500049 Telangana.
CIN: L24110TG1989PLC009497

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ యొక్క ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం, ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్‌ను అనుసరించి సిద్ధం చేయబడినది

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥నికి	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సం॥నికి
		31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023	31.12.2023	30.09.2023	31.12.2022	31.12.2023	31.12.2022	31.03.2023
		ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేయనివి	ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7,683.34	7,917.24	6,532.45	23,384.46	21,424.42	29,032.37	11,094.95	9,917.74	6,884.64	29,483.01	22,962.56	30,204.51
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	1,376.09	1,076.01	1,174.53	3,814.78	3,941.15	5,157.77	1,964.05	1,821.43	1,232.03	5,256.16	4,414.59	5,447.88
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు గల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,376.09	1,076.01	1,174.53	3,814.78	3,941.15	5,157.77	1,964.05	1,821.43	1,232.03	5,256.16	4,414.59	5,447.88
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు గల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	1,077.10	837.65	932.42	2,928.50	3,213.08	4,156.02	1,610.56	1,511.61	982.49	4,209.74	3,622.06	4,353.62
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	1,074.68	835.24	934.41	2,921.25	3,219.05	4,146.35	1,603.62	1,504.50	981.27	4,194.44	3,564.09	4,365.52
6	ఈక్విటీ వాటా మూలధనం	3,234.77	3,074.25	3,074.25	3,234.77	3,074.25	3,074.25	3,234.77	3,074.25	3,074.25	3,234.77	3,074.25	3,074.25
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	23,482.66	-	-	-	-	-	21,965.51
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)												
	బేసిక్ (రూ.)	0.34	0.27	0.30	0.94	1.05	1.35	0.51	0.49	0.32	1.35	1.18	1.42
	డైల్యూటెడ్ (రూ.)	0.30	0.25	0.30	0.81	1.05	1.35	0.43	0.45	0.32	1.13	1.18	1.42

గమనికలు:

1) 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై పేర్కొనట్లు ఉంది. ఇవి ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 19.01.2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాల్లో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే రికార్డుపై తీసుకోబడినవి. పై పేర్కొన్న ఫలితాలకు పరిమిత సమీక్షను కంపెనీ యొక్క చట్టబద్ధమైన ఆడిటర్లు నిర్వహించారు.

2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజిలతో దాఖలుచేయబడిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలకు సంబంధించి పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.sigachi.com) పై అందుబాటులో కలవు.

For Sigachi Industries Limited
సం/-
అమిత్ రాజ్ సిన్హా
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ
(DIN: 01263292)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 19-01-2024

రామోజీ ఫిలిం సిటీలో ప్రమాదం



- రోప్ వే తెగి సీఈఓ మృతి
- డైరెక్టర్‌కు తీవ్ర గాయాలు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

హైదరాబాద్ నగర శివారులోని రామోజీ ఫిలింసిటీలో ప్రమాదం జరిగింది. ఓ వేడుకలో క్రేన్ రోప్‌వే తెగి ఓ కంపెనీ సీఈఓ మృతిచెందారు. వివరాల్లోకెళ్తే.. విస్టేక్స్ కంపెనీ సిల్వర్ జూబ్లీ వేడుకలను రామోజీ ఫిలిం సిటీలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. గురువారం సాయంత్రం 7:30 గంటల సమయంలో వేడుకలు ప్రారంభించడానికి సర్వం సిద్ధమైంది. వేడుకలకు అమెరికా చికాగోలో నివసించే విస్టేక్స్ కంపెనీ సీఈఓ సంజయ్ షా(57) హాజరయ్యారు. డైరెక్టర్ విశ్వనాథ్‌రాజ్ బట్లాతో కలిసి ఆయనను రోప్‌వే సాయంతో స్టేజీపైకి దింపుతుండగా ఒక్కసారిగా రోప్‌వే తెగి కింద పడిపోయింది. సుమారుగా 20 అడుగుల ఎత్తు నుంచి కింద పడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా గురువారం అర్ధరాత్రి సంజయ్ షా మృతిచెందారు. విశ్వనాథ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వేడుకల నిర్వాహకులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేగంగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునరాభివృద్ధి పనులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. దాదాపు రూ.720 కోట్ల వ్యయంతో 36 నెలల్లో పూర్తి చేయడానికి మెసర్స్ గిర్ధారిలాల్ కన్‌స్ట్రక్షన్ ప్రయివేట్ లిమిటెడ్‌కు ఈపీసీ విధానంలో నిర్మించేందుకు పనులు కేటాయించబడిన సంగతి తెలిసిందే. తదనుగుణంగా నిర్దిష్ట వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ప్రస్తుత స్టేషన్ భవనానికి రెండు వైపులా పనులు ప్రారంభించారు. నిర్మాణ కార్యకలాపాలను సులభతరం చేయడానికి తాత్కాలిక బుకింగ్ కార్యాలయం నిర్మించారు. అదే విధంగా కొత్త ఆర్పీఎఫ్ భవనం పనులు పూర్తి చేశారు. బేస్‌మెంట్ 1 స్లాబ్ పనులు 80 శాతం, బేస్‌మెంట్ 2 స్లాబ్ పనులు 60 శాతం పూర్తయ్యాయి. దాదాపు 200 కార్లు బేస్‌మెంట్ 2లో పార్కింగ్ చేసుకొనే సామర్థ్యం కలిగి ఉంది.

గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కోర్సులో ప్రవేశానికి ఈనెల 24న కౌన్సిలింగ్

- ఎంసెట్-2023 అర్హత తప్పనిసరి
- ఇదే ఫైనల్ మాప్ అప్ కౌన్సిలింగ్ : ఎంజేపీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాసంస్థల సొసైటీలోని వనపర్తి, కరీంనగర్ అగ్రికల్చర్ మహిళా కాలేజీల్లో బీఎస్సీ(ఆనర్స్) అగ్రికల్చర్ కోర్సులో ప్రవేశానికి ఈ నెల 24న రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య బట్టు తెలిపారు. ఎంసెట్-2023లో ఉత్తీర్ణత సాధించిన వారు కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డాక్టర్ మల్లయ్య బట్టు తెలిపారు. ఎంసెట్‌లో వచ్చిన ర్యాంక్‌తో పాటు గురుకుల అగ్రికల్చర్ డిగ్రీ కాలేజ్ సీట్ కోసం దరఖాస్తు చేసుకున్న వారే ఈ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సూచించారు. కౌన్సిలింగ్ వివరాలు, ఖాళీ సీట్ల సంఖ్య కేటగిరీల వారీగా వెబ్‌సైట్ (https:// mjptbcwreis. telangana. gov. in)లో ఇచ్చామనీ, దరఖాస్తు చేసుకున్న అమ్మాయిలు పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు. వెబ్‌సైట్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అన్ని సర్టిఫికెట్లతో హాజరు కావాలని డాక్టర్ మల్లయ్య బట్టు సూచించారు.

విశాఖ రామానాయుడు భూముల అమ్మకాలపై సుప్రీం స్టే

- ప్రభుత్వానికి నోటీసులు


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

విశాఖ రామానాయుడు భూముల వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖ రామానాయుడు స్టూడియో భూములను లేఅవుట్ చేసి విక్రయించడంపై సుప్రీంకోర్టు స్టే విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రతివాదులకు సర్వోన్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. 2003 సెప్టెంబర్ 13న ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకు ఈ భూములను ఉపయోగించకూడదని స్పష్టం చేసింది. కాగా రామానాయుడు స్టూడియోకు 2003లో సినీ అవసరాలకు వినియోగించేందుకు నాటి ప్రభుత్వం 35 ఎకరాల భూమి కేటాయించింది. అయితే స్టూడియోకు కేటాయించిన భూమిని కోస్టల్ నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్ చేసి ఇతర కార్యకలాపాలకు వినియోగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఈ ఆదేశాలను విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు హైకోర్టులో సవాలు చేశారు. అయితే ఈ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా హైకోర్టు కేసు కొట్టివేయడంతో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రామకృష్ణబాబు పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అభయ్, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. భూమి ఎందుకు కేటాయించారు? ప్రస్తుతం లేఅవుట్ వేశారా?, కార్యకలాపాలు చేపట్టారా? అని పిటిషనర్ న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. విశాఖలో సినీ స్టూడియో నిర్మాణానికి భూములు కేటాయించారని, అందుకు అనుగుణంగా అక్కడ ఎలాంటి పనులు చేపట్టకుండా లేఅవుట్ వేసి అమ్మకాలకు సిద్దంగా ఉంచారని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. దీంతో 2003 సెప్టెంబర్ 13న ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న అవసరాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకు ఆ భూములు ఉపయోగించకూడదని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఏడాది మార్చి 11లోగా స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి, ఇతర ప్రతివాదులకు నోటీసులు పంపించింది.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటునందించడం దైవసంకల్పం

- గౌడ సంక్షేమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు టీ.నాగరాజు గౌడ్



నవతెలంగాణ-హైదరాబాద్

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం దైవ సంకల్పం గా భావించాలని గౌడ సంక్షేమ సంఘం తాలుక ఉపాధ్యక్షుడు తిరుమన్ దాసు నాగరాజు గౌడ్ అన్నారు. శుక్రవారం వెల్దండ మండలం కొట్ర గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన గట్టు తిరుపతయ్య గౌడ్ రూ.10 వేలు, బాదేపల్లి బాలరాజు గౌడ్ రూ.5 వేల చొప్పున నగదును అందజేశారు. ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఆలయాల అభివద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ఉడుతాల వెంకటయ్య గౌడ్, అయిల నాగేష్ గౌడ్, చిల్వేరు వెంకటయ్య గౌడ్, తిరుమన్ దాసు.అశోక్ గౌడ్, గట్టు వెంకటయ్య గౌడ్, గౌడ సంఘం గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలు చిట్టి లక్ష్మమ్మ తదితరులు ఉన్నారు.

మధ్యప్రాచ్యంలో అమెరికా

చెప్పేవి శాంతి ప్రవచనాలు... ఎగదోసేది యుద్ధాన్నే!

నెల్లూరు నరసింహారావు

ప్రపంచ గమనం

హమస్‌ను నామరూపాలు లేకుండా చెయ్యాలనే, బంధీలుగావున్న తమవారిని బలవంతంగా విడిపించుకోవాలనే లక్ష్యాలు నెరవేరక తాము గాజా యుద్ధంలో మూడవ దశలో ప్రవేశించామని ఇజ్రాయిల్ మిలిటరీ ఇటీవల ప్రకటించింది. ఇజ్రాయిల్ ఒప్పుకోనప్పటికీ ఒక డజను సాయుధ గ్రూపులు ఉత్తరం నుంచి దక్షిణందాకా పాలస్తీనా వాసులను హతమార్చటం కొనసాగుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే దాదాపు 30000మంది పాలస్తీనియన్లు హతులయ్యారు. అందుకే ఈ మానవ హననాన్ని ఐక్యరాజ్య సమితి ఎయిడ్ అధినేత మార్టిన్ గ్రిఫ్ఫిత్ అత్యంత దారణమైన మానవతా సంక్షోభం అని అన్నాడు. దీనిలో దురాక్రమణదారైన ఇజ్రాయిలీ సైన్యానికి సైనికపరంగా చెప్పుకోవటానికి ఏమీలేదు. గాజాలో ఇజ్రాయిల్ సైన్యం విఫలమైన నేపథ్యంలో హమస్ పరువు, ప్రతిష్టలు పెరిగాయి. దానితో ఇజ్రాయిల్ ప్రధాని ద్రుష్టి పాలస్తీనా- ఇజ్రాయిల్ సరిహద్దు ఆవలకు మారింది.

గాజాలో యుద్ధం ముగియటంతోపాటు తన రాజకీయ జీవితం కూడా ముగుస్తుందని నేతాన్యాహూకు తెలుసు. జనవరి 2వ తేదీనాడు బీరూట్ దక్షిణ ప్రాంతంపై దాడిచేసి హమస్ పొలిటికల్ బ్యూరో ఉప నాయకుడైన సలా అల్-అరౌరీని, ఆయనతోపాటున్నమరో ఆరుగురిని ఇజ్రాయిల్ హత్య చేసింది. 2006లో జరిగిన హెజ్బొల్లా-ఇజ్రాయిల్ యుద్ధం తరువాత లెబనాన్ రాజధానిపైన ఇజ్రాయిల్ దాడి



చేయటం ఇదే తొలిసారి. 2006లో లెబనాన్-ఇజ్రాయిల్ యుద్ధం తరువాత లెబనాన్ రాజధానిపైన దాడి చేయటమే తాము యుద్ధ ప్రకటనకు అంతిమ ఘడియగా పరిగణిస్తామని హెజ్బొల్లా సెయ్యెద్ హస్సన్ నస్‌రల్లా పదేపదే స్పష్టం చేశాడు. ఇజ్రాయిల్ దక్షిణ సరిహద్దు ప్రాంతంలో తరచుగా కాల్పులు జరుపుతున్న హెజ్బొల్లా నుంచి ప్రతిస్పందన ఉంటుందనే విషయం ఇజ్రాయిల్ ప్రభుత్వానికి తెలుసు. గాజా యుద్ధంలో హెజ్బొల్లో హమస్‌కు మద్దతుగా నికరంగా నిలుస్తోంది. హమస్ తో స్నేహ సంబంధాలున్న ప్రాంతీయ శక్తులన్నింటికీ ఇదే లక్ష్యం ఉంది. గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని ఇజ్రాయిల్-హుజ్బొల్లా ల మధ్య యుద్ధంగా మార్చటానికి హెజ్బొల్లాకు ఆసక్తి లేదు. జనవరి 8వ తేదీనాడు దక్షిణ లెబనాన్‌లో హెజ్బొల్లా ఇన్‌ఫాంట్రీ కమాండర్ విస్సమ్ తవీల్ కారుపైన ఇజ్రాయిల్ వైమానిక దాడిచేసి హతమార్చింది. జరిగిన రెండు హత్యలకు ప్రతిస్పందనగా ఇజ్రాయిల్ లోని సఫద్ లోవున్న ఉత్తర కమాండ్ కేంద్రంపైన, మెరాన్ లోని ఉత్తర సైనిక స్థావరంపైన హెజ్బొల్లా దాడులు చేసింది. అలాగే 8కిలోమీటర్ల దూరంలోవున్న మెర్కవా ఇజ్రాయిల్ ట్యాంక్ ను హెజ్బొల్లా య్యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైల్ తో పేల్చివేసింది. దీనితో లెబనాన్ పైన యుద్ధం చేయటం ప్రమాదకరమని ఇజ్రాయిల్ గమనించింది. హెజ్బొల్లాకు ఒక లక్షమంది సర్వ సన్నద్ధంగావుండే సైన్యం ఉంది. ఈ సైన్యంవద్ద వేలాది మిస్సైల్స్ ఉన్నాయి. ఈ సైన్యానికి ఇజ్రాయిల్ రాజధానిపైన, హైఫా నగరంపైన దాడిచేసే సామర్థ్యం ఉంది. అమెరికాకు ఇదంతా తెలుసు. పైకి శాంతి ప్రవచనాలు పలుకుతూ ఆచరణలో అమెరికా చేసే పనులు పూర్తిగా భిన్నంగా ఉంటాయి. అమెరికా కాంగ్రేస్ ప్రమేయంలేకుండా రెండుసార్లు అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ వందల కోట్ల విలువగల ఆయుధాలను ఇజ్రాయిల్ కు సరఫరా అయ్యేలా చూశాడు. అంతేకాకుండా ఎటువంటి షరతులూ లేకుండా గాజాలో ఇజ్రాయిల్ చేస్తున్న మానవ హననానికి అమెరికా మద్దతునిస్తోంది. అలాగే లెబనాన్ లో చట్టవిరుద్ధంగా ఇజ్రాయిల్ చేసిన హత్యలను కూడా అమెరికా ఖండించటం లేదు. అంతేకాకుండా ఇరాక్ లో ఇరాకీ పాపులర్ మొబిలైజేషన్ యూనిట్స్(పిఎమ్‌యు) కమాండర్ ముస్తాక్ అల్-జవహరీని హత్య చేయటానికి తన సైన్యాన్ని బైడెన్ ఆదేశించాడు. దీనితో అమెరికా ఇరాక్ తో చేసుకున్న ఒప్పందాలను ఉల్లంఘించినట్టయింది. ఇరాక్ ప్రభుత్వం వెంటనే అమెరికా సేనలను తమ భూభాగం నుంచి వైదొలగ వలసిందిగా ఆదేశించింది. ఈలోపు హౌతీ మిలిటెంట్ల పైన, యమెన్ భూభాగంపైన ఎర్రసముద్రం నుంచి అమెరికా-బ్రిటీష్ సైన్యాలు దాడుల చేస్తున్నాయి. ఎర్ర సముద్రంలో ఇజ్రాయిల్ లోని యైలాత్ ఒడరేవు వైపు పయనించే ఇజ్రాయిల్ రవాణా నౌకలపైన హౌతీ మిలిటెంట్లు దాడులు చేస్తున్నారుగానీ ఎవ్వరినీ చంపటం లేదు. ఈవిధంగా అమెరికా మధ్యప్రాచ్యంలో ఘర్షణలను పెంచుతోంది.

గాజాలో ఆకలితో అలమటిస్తున్న పాలస్తీనా ప్రజలకు సహాయం అందించేందుకు అనుమతించాలని మాత్రమే హౌతీ మిలిటెంట్లు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి సందర్భంలోను అంతర్జాతీయ న్యాయ సూత్రాల అమలుకు అమెరికా తన దౌత్య నీతిని ఉపయోగించటానికి బదులుగా అపారమైన తన సైనిక శక్తితో ఆటవిక న్యాయాన్నిఅమలు చేసేందుకు ప్రయత్నిస్తోంది. గాజాలో మానవ హననం కొనసాగించటానికి ఇజ్రాయిల్‌ను అనుమతి స్తోంది. ఈ మానవ హననాన్ని ఆపటానికి అమెరికా అధ్యక్షుడు బైడెన్ ప్రయత్నిస్తే వెంటనే ఆగిపోతుంది. అయితే ఆయనలో అటువంటి ఆలోచనగానీ, కనీస ప్రజాస్వామిక స్ఫూర్తిగానీ మచ్చుకైనా కనిపించవు.

ఉద్రిక్తతల సడలింపుపై ఇరాన్, పాకిస్తాన్ విదేశాంగ మంత్రుల టెలిఫోన్ చర్చలు



ఇస్లామాబాద్ : పరస్పర దాడులతో పాకిస్తాన్, ఇరాన్‌ల మధ్య ప్రస్తుతం ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో ఇరు దేశాల విదేశాంగ మంత్రులు టెలిఫోన్ చర్చలు జరుపుతారని భావిస్తున్నారు. తీవ్రవాద స్థావరాలపై దాడుల పేరుతో తొలుత ఇరాన్, పాక్‌పై దాడి జరిపింది. దాంతో పాకిస్తాన్ ప్రతీకార దాడికి దిగింది. ఇరు పక్షాల విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికారులు సుహృద్భావ సందేశాలను పంపుకున్న తరుణంలో తాజా పరిణామం నెలకొంది. ఇరు దేశాల విదేశాంగ మంత్రులు జలీల్ అబ్బాస్ జిలానీ, హుస్సేన్ అమిర్ అబ్దుల్లాలు సమావేశం కానున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఒకటి రెండు రోజుల్లో పరిస్థితులను చక్కదిద్దే దిశగా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నారు. ఇరు పక్షల మధ్య విశ్వాసం పునరుద్ధరించడం ఇక్కడ చాలా ముఖ్యమైన అంశమని పాక్ విదేశాంగ కార్యాలయం అదనపు కార్యదర్శి వ్యాఖ్యానించారు. మిలటరీ, ఇంటెలిజెన్స్ చీఫ్‌లతో పాక్ ప్రధాని శుక్రవారం అత్యవసర భద్రతా సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

సంయమనంతో వుండాలి

ఐక్యరాజ్యసమితి, అమెరికా పిలుపు

సంయమనం పాటించాల్సిందిగా ఐక్యరాజ్య సమితి, అమెరికాలు శుక్రవారం ఇరాన్, పాకిస్తాన్‌లకు పిలుపిచ్చాయి. ఉద్రిక్తతలు రెచ్చగొట్టకుండా ఇరు పక్షాలు గరిష్టంగా సంయమనంతో వ్యవహరించాలని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటానియో గుటెరస్ కోరారు. ఇటీవల దాడుల పట్ల ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ మాట్లాడుతూ, ఇక్కడ పరిస్థితులను అమెరికా నిశితంగా పర్యవేక్షి స్తోందన్నారు. పాక్ అధికారులతో నిరంతరంగా సంబంధాలను కలిగివుందన్నారు. ఇలాంటి ఉద్రిక్తతలు ఇరు దేశాల మధ్య మరోసారి పెచ్చరిల్ల కూడదని భావిస్తున్నట్లు కిర్బీ తెలిపారు. అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏ రూపంలో కూడా ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకూడదన్నారు.

పర్యాటకశాఖలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించండి

- మంత్రి జూపల్లికి చాడ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పర్యాటక శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి జూపల్లి కృష్ణారావును శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టు ఉద్యోగుల విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి సమాధానమిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయాస్ యూనియన్ గౌరవాధ్యక్షులు వీఎస్ బోస్, ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి, నాయకులు జ్యోతి, రచన, హైమావతి, ఉడుత రమేష్, నాజర్వల్లి, రంజిత్, ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లి రిజర్వాయర్‌ను పూర్తి చేయండి : మంత్రి ఉత్తమ్‌కు చాడ లేఖ

శ్రీరాంసాగర్ వరద కాలువ గౌరవెల్లి రిజర్వాయర్, కెనాల్స్ నిర్మాణ పనులు నిలిచిపోయాయని చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేందుకు సరిపడ నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి శుక్రవారం ఆయన లేఖ రాశారు.

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సెర్బియా ఆహ్వానం

- ఫిబ్రవరిలో బెల్‌గ్రేడ్‌లో జరిగే ఐటీఎఫ్‌కు రావాలని లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

భారత పర్యాటక శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డికి సెర్బియా పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం అందింది. ఈఏడాది ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు బెల్‌గ్రేడ్‌లో జరిగే 45వ ఇంటర్నేషనల్ టూరిజం ఫెయిర్‌కు హాజరుకావాలని సెర్బియా పర్యాటక శాఖ మంత్రి హుస్సేన్ మెమిక్ ఆహ్వాన పత్రాన్ని పంపించారు. యూరప్, సెర్బియా ప్రాంతాల్లో పర్యాటక రంగం అభివృద్ధి కోసం జరిగే అతి పెద్ద ఈవెంట్ ఇది. 30 ఏండ్ల నుంచి జరుగుతున్న ఈ ఈవెంట్‌ను ఈసారి 'అడ్వెంచర్ బిగిన్స్ హియర్' అనే థీమ్‌తో నిర్వహించనున్నారు. వివిధ దేశాలనుంచి పర్యాటక శాఖల మంత్రులు, ఈ రంగానికి సంబంధించిన భాగస్వామ్య పక్షాలు, ఇన్వెస్టర్లు అందులో పాల్గొననున్నారు.

సుప్రీంకోర్టులో సీఎం జగన్మోహన్ రెడ్డిపై కేసు విచారణ వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

అక్రమాస్తుల కేసులో సీఎం జగన్మోహన్ రెడ్డి బెయిల్ రద్దు సహా ఇతరులపై నమోదైన కేసుల విచారణను తెలుగు రాష్ట్రాల నుంచి బదిలీ చేయాలని ఎంపీ రఘురామ కృష్ణరాజు దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారించింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని ధర్మాసనం ప్రశ్నించింది. ఇందుకు తాము బాధ్యులం కాదని సీబీఐ తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చెప్పగా.. ఎవరు బాధ్యత వహిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది.

లోయర్ కోర్టులో వాయిదాలతో తమకు సంబంధం లేదని తుషార్ మెహతా పేర్కొన్నారు. దర్యాప్తు సంస్థకు సంబంధం లేకపోతే ఎవరికి ఉంటుందని జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులపై దాఖలైన పిటిషన్లను వేగంగా విచారించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను ఈ సందర్భంగా జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ ప్రస్తావించారు. అందుకని విచారణ ముగించాలని కోరారు. హైకోర్టు సుమోటోగా ఆదేశాలు ఇచ్చినందున మూడు నెలల గడువు ఇవ్వాలని, ఆ తరువాత పరిశీలన జరపాలని వాదించారు. తాము ఈ పిటిషన్లపై విచారణ ముగించడం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. సమయమిచ్చి ఉపయోగం ఏంటని, ఫలితం ఎక్కడా కనిపించడం లేదని వ్యాఖ్యానించింది. ఇన్నిసార్లు వాయిదాలు పడటం, ఇంత కాలయాపన ఏంటని అసహనం వ్యక్తం చేసింది.

రాజకీయ దృక్పథంతో పిటిషనర్ ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారని జగన్ తరపు న్యాయవాది నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. వైసీపీ ఆయనపై చర్యలు తీసుకోవడంతో మూడేండ్లుగా పార్టీ కార్యకలాపాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. రఘురామపై అనర్హత పిటిషన్ దాఖలు చేసినందునే ఇక్కడ ఈ పిటిషన్లు దాఖలు చేశారన్నారు. తాము రాజకీయ వ్యవహారాలను పరిశీలించడం లేదని, కేవలం న్యాయపరమైన అంశాలనే పరిశీలిస్తున్నట్లు జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. విచారణ ఆలస్యం ఎందుకు అవుతుందనేది ఇక్కడ ప్రధానాంశమని, ఇంతకాలం నుంచి ఒక్క డిశ్చార్జ్ పిటిషనైనా పరిష్కరించారా? అని ప్రశ్నించారు. తెలంగాణ హైకోర్టు గతేడాది డిసెంబర్ 15న పలుకుబడి ఉన్న వ్యక్తుల కేసుల విచారణ త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలిచ్చినందున.. ఏం జరుగుతుందో చూద్దామని ధర్మాసనం పేర్కొంది. తదుపరి విచారణను ఏప్రిల్ మొదటి వారంలో చేపట్టనున్నట్లు తెలిపింది. ఎంపీ రఘురామ తరపు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ వాదనలు వినిపించారు.

స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ ఫిబ్రవరి 12కి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బెయిల్ పిటిషన్ విచారణ ఫిబ్రవరి 12కి వాయిదా పడింది. ఈ కేసులో చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో ఆంధ్రప్రదేశ్ సీఐడీ సవాలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బేలా ఎం త్రివేదీ, జస్టిస్ పంకజ్ మిట్టల్ నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారించింది.

ఇటీవల స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలని చంద్రబాబు తరపు న్యాయవాదులు గుంటూరు ప్రమోద్, ప్రేరణ కోరారు. ఏపీ సీఐడీ తరపున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. చంద్రబాబు తరపు న్యాయవాదులు విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 12కి విచారణ వాయిదా వేసింది. అంతలోపు కేసుకు సంబంధించిన అంశాలు లిఖిత పూర్వకంగా సమర్పించాలని సూచించింది.

సోనియాగాంధీకి కరెంటు బిల్లులు పోస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలు

- 200 యూనిట్లలోపు బిల్లుల రద్దుకు డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రెండోసారి కరెంటు బిల్లులు వచ్చాయనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కర్నాటక తరహాలో 200 యూనిట్లలోపు బిల్లుల్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ వై సతీష్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రజల నుంచి సేకరించిన కొన్ని బిల్లుల్ని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి పంపామని శుక్రవారం తెలిపారు. వచ్చే నెలలో బిల్లులు మాఫీ కాకుంటే లక్షల్లో బిల్లుల్ని ఢిల్లీకి పంపిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్‌బస్తీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్న ఆయన కరెంటు బిల్లు స్లిప్, గతంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటల వీడియోతో కూడిన పెన్ డ్రైవ్, బిల్లుల్ని రద్దు చేయాలని కోరుతూ లేఖ రాసి కాంగ్రెస్ అధినాయకురాలు సోనియాగాంధీకి పోస్ట్ చేశామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సతీష్‌యాదవ్, జగన్మోహన్‌రెడ్డి, టీఆర్ఎస్వీ నాయకుడు షఫీ తదితరులు పాల్గొన్నారు.

11 మందితో ఎఫ్ఎఫ్ఐ సమన్వయ కమిటీ

జనవరి 26 ట్రాక్టర్ పరేడ్, ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్‌లో పాల్గొనాలి : ఆపిల్ రైతులకు ఎఫ్ఎఫ్ఐ మొదటి జాతీయ మహాసభ పిలుపు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

11 మందితో యాపిల్ ఫార్మర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎఫ్ఐ) సమన్వయ కమిటీని మహాసభ ఎన్నుకుంది. ఎఫ్ఎఫ్ఐ మొదటి జాతీయ మహాసభ చండీగఢ్‌లోని చీమా భవన్‌లో జనవరి 18, 19 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగింది. జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లకు చెందిన యాపిల్ రైతులు పాల్గొన్నారు.

మూడు రాష్ట్రాల నుంచి మొత్తం 85 మంది ప్రతినిధులు హాజరయ్యారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) ఆర్థిక కార్యదర్శి పి. కృష్ణప్రసాద్ మహాసభను ప్రారంభించగా, మాజీ ఎమ్మెల్యే రాకేష్ సింఘా జెండా ఆవిష్కరించారు. జనవరి 18న ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనర్ సోహన్ సింగ్ ఠాకూర్ నివేదికను సమర్పించారు. విస్తృత చర్చ అనంతరం నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎఫ్ఎఫ్ఐ ప్రస్తుతం 10,000 మంది ఆపిల్ రైతులతో సభ్యత్వాన్ని కలిగి ఉంది. 2024 చివరి వరకు 56,000 సభ్యత్వానికి చేరుకోవాలని మహాసభ నిర్ణయించింది.

11 మందితో సమన్వయ కమిటీ

అనంతరం 11 మంది సభ్యులతో కూడిన సమన్వయ కమిటీని మహాసభ ఎన్నుకుంది. మాజీ ఎమ్మెల్యే మహ్మద్ యూసుఫ్ తరిగామి, మాజీ ఎమ్మెల్యే రాకేష్ సింఘా సమన్వయకర్తలుగా ఎన్నికయ్యారు. ఎఐకెఎస్ ప్రధాన కార్యదర్శి విజూ కృష్ణన్ ఉద్వేగభరితమైన ప్రసంగంతో మహాసభ ముగిసింది.

ఆపిల్ ధర, భూ చట్టాలపై తీర్మానాలు

జమ్మూ కాశ్మీర్‌లో భూ చట్టాల సవరణకు వ్యతిరేకంగా మహాసభ తీర్మానాలను ఆమోదించింది. ఇటీవల రాకేష్ సింఘా సమర్పించిన డిమాండ్ల చార్టర్‌ను కూడా ఆమోదించింది. ఆపిల్ కోసం లాభదాయకమైన ధరలు, యూనివర్సల్ ప్యాకేజింగ్, సరుకు రవాణా చార్జీలు, సబ్సిడీ కోల్డ్ స్టోరేజీలు, యాపిల్‌పై 100 శాతం దిగుమతి సుంకం విధింపు, వాతావరణ మార్పులు, వ్యాధులపై బీమా, ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు మద్దతు మొదలైనవాటిని మహాసభ డిమాండ్ చేసింది.

భవిష్యత్తు కర్తవ్యాలు

ఈ చారిత్రాత్మక మహాసభ దేశంలోని యాపిల్ బెల్ట్‌లోని గ్రామ స్థాయి నుండి యాపిల్ రైతుల జీవనోపాధి సమస్యలపై ప్రచారాలను ప్రారంభించాలని, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జనవరి 26 ట్రాక్టర్ పరేడ్, ఫిబ్రవరి 16 గ్రామీణ బంద్‌లో పాల్గొనడంతో తన బలాన్ని అందించాలని ఆపిల్ రైతులకు పిలుపునిచ్చింది. ఢిల్లీ సరిహద్దుల్లో చారిత్రాత్మకమైన కిసాన్ ఆందోళనను నిలిపివేసినప్పుడు రైతు సంఘాలకు ప్రధాని మోడీ చేసిన వాగ్దానాలు అమలు చేయకుండా ద్రోహం చేసిందని మహాసభ విమర్శించింది.

విద్యుత్ చార్జింగ్ స్టేషన్ల విస్తరణ

- 'రెడ్కో' అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో విద్యుత్ వాహనాల చార్జింగ్ కేంద్రాల సంఖ్యను పెంచాలని డిప్యూటీ సీఎం, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. అదే సమయంలో ప్రజలకు సోలార్ విద్యుత్ వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించాలని చెప్పారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీఎస్‌రెడ్కో) చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జానయ్యతో కలిసి సోలార్, విండ్, స్మాల్ హైడ్రో పవర్, చెత్త నుంచి విద్యుత్ తయారీలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, ప్రభుత్వ కార్యాలయాల భవనాలపై సోలార్ విద్యుత్ ఏర్పాట్లకు ఉన్న అవకాశాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల పరధిలో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుపై పురపాలకశాఖకు ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తిని పెంచడానికి గృహ వినియోగదారులకు ప్రభుత్వం ఇస్తున్న రాయితీలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా టీఎస్ రెడ్కో నిర్వహణ, బోర్డు కమిటీ, అమలు చేస్తున్న పథకాలు, సిబ్బంది పని తీరు వంటి అంశాలపై సీఎమ్‌డీ ఎన్ జానయ్య పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ప్రసాద్, ప్రాజెక్ట్ డైరెక్టర్లు రామకష్ణ, శ్రీనివాస్, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

18 నెలల వేతన బకాయిలు చెల్లించండి

గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్ ఎదుట

గిరిజన హాస్టల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల ధర్నా

- గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్‌కి వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గిరిజన సంక్షేమ శాఖ పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఇవ్వాల్సిన 18 నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం హైదరాబాద్‌లోని గిరిజన సంక్షేమ శాఖ కమిషనరేట్ ఎదుట తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ డైలీవేజ్ మరియు ఔట్‌సోర్సింగ్ కార్మికుల యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో ధర్నా చేశారు. డైలీవేజ్ కార్మికులకు ఏడు నెలలు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు 18 నెలలు జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం సరిగాదన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ నరసింహారెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. వారం రోజుల్లో వేతనాలు అందేలా చర్యలు తీసుకుంటామని నరసింహారెడ్డి హామీనిచ్చారు. ధర్నాకు ఆ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె. బ్రహ్మాచారి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు టేకం ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్, వివిధ జిల్లాల నాయకులు లక్ష్మణ్ నాయక్, హీరాలాల్, కౌసల్య, పాయం ముత్తయ్య, తిరుపతమ్మ, నాగమణి ముసలయ్య, రాజేష్, పాపారావు, జోడేలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి.మధు మాట్లాడుతూ..క్యాటరింగ్ విధానాన్ని రద్దు చేసి ఔట్‌సోర్సింగ్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ, లేని యెడల తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. 2023 అక్టోబర్ 26వ తేదీ నుంచి ఆర్థిక శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల చెక్కును వెంటనే క్లియరెన్స్ చేయాలనీ, చెక్కును పాస్ చేసి వేతనాలు విడుదల చేయాలని కోరారు. హాస్టల్ కార్మికుల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గిరిజన కార్మికుల ఆకలి బాధను ఈ ప్రభుత్వానికి పట్టదా ? అని ప్రశ్నించారు. ఐదేండ్ల సర్వీస్ పూర్తయిన హాస్టల్ వర్కర్లందరినీ పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కార్మికుల స్థానంలో డైలీవేజ్ వర్కర్ల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వేతనాలకు సరిపడినంత బడ్జెట్ కేటాయించాలనీ, ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బకాయి వేతనాలు చెల్లించాలని తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలోనూ కార్మికులందరూ వ్యక్తిగతంగా దరఖాస్తులు సమర్పించారు.

ఆటోడ్రైవర్లకు రూ.4,500 భృతి ఇవ్వాలి


- రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : మంత్రి పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ వినతి



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మహిళలకు ఉచిత బస్సుప్రయాణంతో తీవ్రంగా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.4500 భృతిని ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌బాబు డిమాండ్ చేశారు. రవాణా రంగంలోని కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఈ మేరకు వారు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల మంది కార్మికులు రవాణా రంగం మీద ఆధారపడి స్వయం ఉపాధి పొందుతున్నారనీ, వారిలో ఎక్కువ శాతం మంది చదువుకున్న యువకులు ఉద్యోగ అవకాశాలు లేకపోవడంతో లోన్ల ద్వారా వాహనాలు కొనుక్కుని ట్రాన్స్‌పోర్టు రంగంలోకి వస్తున్నారని తెలిపారు. వారిపై ట్రాఫిక్ పోలీస్, రవాణా శాఖ అధికారులు విపరీతమైన పెనాల్టీలు వేస్తున్నారని వాపోయారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడాన్ని ఆహ్వానిస్తున్నామన్నారు. అదే సందర్భంలో ఆటో కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని గుర్తుచేశారు. ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్, ప్రమాద బీమా రూ.5లక్షలు, ఆరోగ్యశ్రీద్వారా రూ.10 లక్షల ఉచిత వైద్యాన్ని వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. మూడు నెలల పాటు ఆటోల ఈఎంఐలపై మారటోరియం విధించాలని కోరారు. కేరళ తరహాలో రాష్ట్ర ప్రభుత్వమే ఆన్‌లైన్ యాప్ ఏర్పాటు చేసి తక్కువ కమిషన్‌తో కార్మికులకు ఉపయోగపడే విధంగా తీసుకురావాలని సూచించారు. ఎంవీ యాక్టు 2019 సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయొద్దనీ, కేంద్రం ఉపసంహరించుకునేలా ఒత్తిడి చేయాలని కోరారు.

ఎన్‌కోర్-ఆల్కమ్ 18 అడుగుల కిటికి ప్రదర్శన



హైదరాబాద్ : నగరంలోని హైటెక్స్‌లో శుక్రవారం ఏస్‌టెక్ ట్రేడ్ ఫెయిర్ ప్రారంభమైంది. ఈ షో జనవరి 21 వరకు ఇది జరుగనుంది. అల్యూమినియం డోర్స్, విండోస్ తయారీలో ఉన్న హైదరాబాద్ కంపెనీ ఎన్‌కోర్-ఆల్కమ్ ఏర్పాటు చేసిన స్టాల్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఎన్‌కోర్-ఆల్కమ్ స్టాల్‌ను కంపెనీ ఫౌండర్, సిఎండి అవుతు శివ కోటి రెడ్డి, 23 డిగ్రీస్ ఆర్కిటెక్టులు అవుతు శ్రీకాంత్ రెడ్డి, రఘురాం, ఆల్కమ్ డైరెక్టర్ జయంతి భాయ్ మనుభాయ్, ఎన్‌కోర్ డైరెక్టర్లు అవుతు పవన్ కుమార్ రెడ్డి, శ్రీ హర్ష తదితరులు ప్రారంభించారు. 1.8 టన్నుల బరువున్న 18 అడుగుల ఎత్తయిన విండోను ప్రదర్శిస్తున్నామని శివ కోటి రెడ్డి తెలిపారు. కంపెనీ తయారు చేస్తున్న విభిన్న, వినూత్న ఉత్పత్తులు ఇక్కడ కొలువుదీరాయని చెప్పారు. తమ కంపెనీకి హైదరాబాద్, గుజరాత్ లోని సూరత్ వద్ద ప్లాంట్లు ఉన్నాయన్నారు.

బిఎస్‌హెచ్ నుంచి కొత్త సిమెన్స్ బ్రాండ్ ఆవిష్కరణ

న్యూఢిల్లీ : గృహోపకరణాల సంస్థ బిఎస్‌హెచ్ కొత్తగా సిమెన్స్ బ్రాండ్‌ను ఆవిష్కరించింది. ఈ బ్రాండ్‌లో ప్రీమియం ఉత్పత్తులను విక్రయించనున్నట్లు తెలిపింది. ఇంధన పొదుపు సామర్థ్యం, ఎఐ ఇంటిగ్రేషన్, స్మార్ట్ కనెక్టివిటీపై దృష్టి సారించామని బిఎస్‌హెచ్ హోమ్ అప్లయిన్సెస్ ఇండియా ఎండి సైఫ్ ఖాన్ పేర్కొన్నారు. వినియోగదారులను ఆకర్షించే విలక్షణమైన, ఆధునిక, అధునాతన డిజైన్‌లతో ఇంటిని విప్లవాత్మకంగా మార్చాలని నిర్దేశించుకున్నామన్నారు.

కార్పొరేట్, మతతత్వ విధానాలను తిప్పికొట్టాలి

- ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ :సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, కర్షక సదస్సులు



నవతెలంగాణ-మహబూబాబాద్/విలేకరులు

కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను తిప్పికొట్టేందుకు ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక, కర్షక ఐక్యతా సదస్సులు నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాలోని సీఐటీయూ కార్యాలయంలో కార్మిక, కర్షక ఐక్యత సదస్సు ఆకుల రాజు, ఎం.రాజన్న అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 10ఏండ్లుగా కార్మికులు, రైతులు, శ్రామికులు, ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కార్పొరేట్లకు దాసోహంగా పనిచేస్తోందని విమర్శించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడంతోపాటు ఉద్యోగాలివ్వకుండా ఉన్న ఉద్యోగాలనే ఊడగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామికుల నిజ వేతనాలు 20శాతం పడిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం నాలుగు లేబర్‌కోడ్‌లు తెచ్చి కార్మిక హక్కుల్ని కాలరాస్తోందన్నారు. ధరల పెరుగుదలతో ప్రజలపై పెనుభారం పడిందన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే ఉపాధి హామీ చట్టాన్ని నీరు గార్చేందుకు కుట్రలు చేస్తోందన్నారు. 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటలకు పెంచడం, పీఎఫ్, ఈఎస్ఐచ కనీస వేతనాలు లేకుండా చేసేందుకు యత్నిస్తున్నదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక, కర్షకులు ఐక్యమై పోరాటానికి సన్నద్ధం అవుతున్నారని చెప్పారు. ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజల జీవనోపాధిపై దాడులు

కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు.

దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంతరాయంగా అనాగరిక దాడులు చేస్తోందని కార్మిక ఉద్యోగ సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు అన్నారు.

కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వ కండ్లు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలిసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నారని తెలిపారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ, రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా సదస్సు నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ ప్రసంగించారు.

కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్మిక కర్షక ఐక్యతా సదస్సు నిర్వహించారు.

ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేసి, కార్మిక కర్షక ఐక్యత చాటి కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామన్నారు.

కర్రు కాల్చి వాత పెట్టినా...బుద్ధి రావడం లేదు

- సీఎం దావోస్ పర్యటనపై ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారు
- బంగారు పళ్లెం కాదు... అప్పుల కుప్పను ఇచ్చారు
- బావబామ్మర్దులవి ఝుటా మాటలే..:
- కేటీఆర్, హరీశ్‌లపై మంత్రి జూపల్లి ఆగ్రహం



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై బావబామ్మర్దులు కేటీఆర్, హరీశ్‌రావులకు ఇంగితజ్ఞానం లేకుండా మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు.ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టినా వారికి బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా కాకముందే అవాకులు, చెవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని బంగారు పళ్లెంలో పెట్టి ఇచ్చామంటూ జూటా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణను అప్పుల కుప్ప చేసిన రాష్ట్రాన్ని తమకు ఇచ్చారని విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, యెన్నం శ్రీనివాసరెడ్డితో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడినా ఆ పార్టీ నాయకులకు ఇంకా జ్ఞానోదయం కావడం లేదన్నారు. కేసీఆర్ హయాంలో ప్రజలను మోసం చేశారు కాబట్టే గత అసెంబ్లీ ఎన్నికల్లో జనం కర్రు కాల్చి వాత పెట్టారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతల అహంకార ధోరణి, కుటుంబ పాలన వల్ల ప్రజలు విసిగి, వేసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. బీఆర్ఎస్ పదేండ్లు అధికారంలో ఉండి కూడా ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చి తీరుతుందని భరోసా ఇచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరతామన్నారు. మిగతా రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను కూడా అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందనీ, అది తమ ట్రాక్ రికార్డు అని చెప్పారు. ఆరు గ్యారంటీల దరఖాస్తుల డిజిటలైజ్ ప్రక్రియ కొనసాగుతున్నదని తెలిపారు. రెండు హామీలను అమలు చేస్తేనే బీఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని చెప్పారు. ఇంకా మిగతా హామీలు అమలు చేస్తే ఆపార్టీ పూర్తిగా తుడ్చిపెట్టుకుపోతుందనే ఆందోళనలో ఆ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆరు నెలల్లో కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తిరగబడుతారంటూ బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ఏదేదో మాట్లాడుతున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో ఏ పార్టీ గల్లంతు అవుతుందో తేలుతుందని చెప్పారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావద్దని బీఆర్ఎస్ నేతలు గట్టిగా కోరుకుంటున్నారనీ, కానీ వారివి పగటి కలలు మాత్రమేనని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు కూడా రావనీ, అందుకే పార్టీని బతికించుకునేందుకు బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి తెర వెనుక ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. గత పదేండ్లలో బీజేపీతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అంటకాగారని విమర్శించారు. ఇప్పుడు కూడా బీజేపీతో పొత్తుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు భయపడుతున్నారనీ, ఎవరు ముందుకు రావడం లేదన్నారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా సొంత పార్టీ నేతలే అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీలో కేసీఆర్ కుటుంబం తప్ప ఒక్కరు కూడా మిగలరని హెచ్చరించారు. పదేండ్ల కేసీఆర్ పాలనలో అవినీతి, అక్రమాలు, కాళేశ్వరంతోపాటు ఇతర సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కమీషన్ల కోసం ప్రజా ధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. కాళేశ్వరం పేరుతో వేల కోట్ల రూపాయాల ప్రజా ధనం నీళ్ల పాలైందనే విషయాన్ని కాగ్ నివేదికలే చెబుతున్నాయన్నారు. మిషన్ భగీరథ పథకంలో కూడా పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపిస్తామనీ, ప్రతీ పైసాకు వారు లెక్క చెప్పాల్సిందేనని హెచ్చరించారు.

భారత విమాన రంగంలో మెరుగైన వృద్ధి

- కరోనా తర్వాత వేగంగా పురోగతి
- దక్షిణాసియాకు 2042 విమానాలు అవసరం
- బోయింగ్ ప్రతినిధి వెల్లడి



హైదరాబాద్ : కరోనా మహమ్మారి అనంతరం విమానయాన రంగం పునరుద్దరణలో భారత్ అగ్రస్థానంలో ఉందని బోయింగ్ పేర్కొంది. భారత్‌తో సహా దక్షిణాసియాకు 2042 నాటికి 2,705 కొత్త విమానాలు అవసరమవుతాయని.. అందులో 92 శాతం భారత్‌కు కావాల్సి ఉంటుందని బోయింగ్ కమర్షియల్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ డారెల్ హాల్స్ అన్నారు. హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో జరుగుతున్న వింగ్స్ ఇండియా ప్రదర్శన రెండో రోజుకు చేరింది. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డారెల్ మాట్లాడుతూ.. కరోనా ముందు స్థాయి కంటే ఎక్కువగా భారత్‌లో విమానయానం పెరిగిందన్నారు. ఆసియా దేశాల్లోనే ఇండియాలో వేగంగా పునరుద్దరణ జరిగిందన్నారు. 2023లో నెలవారీ విమానయాన ప్రయాణికుల సంఖ్య 2019లో ఉన్న దానికంటే ఏడు శాతం ఎక్కువగా ఉందన్నారు. అంతర్జాతీయ ట్రాఫిక్‌లో 30 శాతం వృద్ధితో అగ్రస్థానంలో ఉందన్నారు. రాబోయే మూడేళ్లలో భారత్‌లో మెరుగైన వృద్ధి చోటు చేసుకోనుందని.. అదే సమయంలో మధ్యతరగతి కుటుంబాలు పెరగొచ్చన్నారు. కరోనా కంటే ముందు స్థాయి నాటికి విమానాల ఉత్పత్తి పెరిగిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా 2000 విమానాల డెలివరీలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాబోయే 20 ఏళ్లలో ప్రపంచవ్యాప్తంగా 42,592 కొత్త విమానాలు అవసరం. "ప్రపంచ స్థాయిలతో పోలిస్తే భారత్‌లో అధిక విమాన ఇంధన పన్నులు రూపంలో కొన్ని సవాళ్లు నెలకొని ఉన్నాయి. అధిక పోటీ ఈ రంగంపై ప్రభావం చూపుతుంది." అని బోయింగ్ ఇండియన్ సబ్‌కాంటినెంట్ కమర్షియల్ మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విన్ నాయుడు పేర్కొన్నారు.

బాలికపై కత్తితో దాడి

- అనంతరం రైలు కింద పడి ఆత్మహత్య

నవతెలంగాణ-అంబర్‌పేట

హైదరాబాద్ అంబర్‌పేటలో దారుణ ఘటన జరిగింది. తనను ప్రేమించడం లేదన్న కోపంతో బాలికపై ఓ బాలుడు కత్తితో దాడి చేశాడు. అడ్డు వచ్చిన ఓ యువతికీ గాయాలయ్యాయి. అనంతరం అతను రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

అంబర్‌పేట పీఎస్ పరిధిలో నివాసం ఉండే బాలుడు, బాలిక పదో తరగతి వరకు కలిసి చదువుకున్నారు. ప్రస్తుతం వారు వేర్వేరు కాలేజీల్లో ఇంటర్మీడియట్ మొదటి చదువుతున్నారు. అయితే, బాలుడు కొద్ది కాలంగా తనను ప్రేమించాలని బాలికను వేధిస్తున్నాడు. అమ్మాయి మాత్రం అతన్ని దూరం పెడుతోంది. ఇదిలా ఉండగా ఆ బాలుడు గురువారం రాత్రి ఏడు గంటల సమయంలో అమ్మాయి ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో అక్కడే ఉన్న కూరగాయలు కోసే కత్తితో బాలికపై దాడి చేశాడు. అతన్ని అడ్డుకునేందుకు యత్నించిన బాలిక సోదరికి కూడా గాయాలయ్యాయి. అనంతరం భయంతో బాలుడు.. తాను చనిపోతున్నానని స్నేహితులకు మెసేజ్ చేశాడు. జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ వద్ద రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. కాచిగూడ రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దావోస్‌లో సీఎం రేవంత్ రూ 40వేల కోట్ల ఒప్పందాలు

- ఓర్వలేక విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్ నేతలు :
- ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్ అనంతుల శ్యామ్‌మోహన్



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

దావోస్ వేదికగా రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఇంటెలెక్చువల్ ఫోరం చైర్మెన్ అనంతుల శ్యామ్‌మోహన్ విమర్శించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ మేధావుల ఫోరం నేతలు కమలాకర్‌రావు, పాపిరెడ్డి, డాక్టర్ గౌతమ్ ఆకునూరి, జనార్దన్‌రెడ్డి, రామారావుతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎం దావోస్ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి రూ.40వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. టాటా గ్రూప్‌తో ఒప్పందం వల్ల వేలాది ఉద్యోగాలలు వస్తాయని తెలిపారు. ఎమ్మెల్సీలుగా ఎన్నికకానున్న టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు మహేశ్ కుమార్‌గౌడ్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్‌కు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ పేరు మొదటి నుంచి రేసులో ఉన్నా కొన్ని సమీకరణాలతో మర్చారని వివరించారు. ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం మంచి పదవి ఇస్తుందంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగాల కల్పనలో బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రెండువేల ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు.తమ ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారని తెలిపారు. ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. దాని వల్ల తెలంగాణ అన్ని రంగాల్లోనూ ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

అనవసర ప్రకటనతో దిగజారిపోతారు

బీఆర్ఎస్ నేతలకు వీహెచ్ సూచన

కాంగ్రెస్ పార్టీపై అనవసర ప్రకటనలు చేస్తే దిగజారి పోతారని మాజీ ఎంపీ వి. హనుమంతరావు బీఆర్ఎస్ నేతలను హెచ్చరించారు. సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనపై మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడిన తీరు బాగాలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ దావోస్ వెళ్లారని చెప్పారు. పదేండ్లలో రాష్ట్రాన్ని పాలించి ఏం చేశారని బీఆర్ఎస్‌ను ప్రశ్నించారు. పది రోజులు కూడా ఓపిక పెట్టకపోతే ఎలా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని గుర్తు చేశారు. భూ సమస్యలపై కమిటీని వేశామనీ, వాటి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఢీ కొన్న ఆర్టీసీ బస్సు, డీజిల్ ట్యాంకర్

- డీజిల్ ట్యాంకర్ బోల్తా - బస్సులో పది మందికి గాయాలు

నవతెలంగాణ-ఆత్మకూరు

ఎదురెదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, డీజిల్ ట్యాంకర్ ఢీకొన్న సంఘటన హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ జెర్రిపోతుల వాగు వద్ద శుక్రవారం జరిగింది. ఈ ఘటనలో బస్సులోని 10మందికి గాయలయ్యాయి. స్థానిక సీఐ రవిరాజు తెలిపిన వివరాల ప్రకారం.. ములుగు నుంచి హన్మకొండకు వస్తున్న ఆర్టీసీ వరంగల్ -2 డిపోకు చెందిన బస్సును హన్మకొండ నుండి ములుగు వైపు అతివేగంగా వెళ్తున్న డీజిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆర్టీసీ డ్రైవర్ ముందు అద్దం పూర్తిగా ధ్వంసమైంది. బస్సులో ప్రయాణిస్తున్న 10 మందికి స్వల్ప గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం 108లో వెంటనే ఎంజీఎం ఆస్పత్రికి తరలించినట్టు సీఐ తెలిపారు. కాగా డీజిల్ ట్యాంకర్ డ్రైవర్ రామచంద్ర ప్రశాంత్.. లారీని అతివేగంగా నడపడంతో రోడ్డు పక్కన బోల్తా పడింది. ట్యాంకు మొత్తం డీజిల్‌తో నిండి ఉండటంతో విషయం



తెలిసిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది.. మంటలు చెలరేగకుండా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఆర్టీసీ బస్ కండక్టర్ దొడ్డ సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

బీఆర్ఎస్ దండుపాళ్యం బ్యాచ్‌ను ప్రజలే రాళ్లతో కొడతారు

- టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ దండుపాళ్యం బ్యాచ్‌ను ప్రజలే రాళ్లతో కొడతారని టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ హెచ్చరించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పదేండ్లు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోకుండా చిత్తుగా ఓడిపోయిన బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

ఆరు నెలల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. రాష్ట్రాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టిన బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే నైతిక అర్హత ఎక్కడిదని ఆయన ప్రశ్నించారు.

నవతెలంగాణపై స్పందన

ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

పీనల్ కోడ్ సవరణకు నిరసనగా స్లొవేకియా నగరాల్లో భారీ ర్యాలీలు



బ్రటిస్లావా : అవినీతి నేరాలకు శిక్ష తగ్గించడంతో సహా పీనల్ కోడ్ (శిక్షా స్మృతి)ని సవరించాలన్న ప్రభుత్వ ప్రణాళికను నిరసిస్తూ స్లొవేకియావ్యాప్తంగా వేలాదిమంది ప్రజలు గురువారం ర్యాలీలు నిర్వహించారు. ఈ మార్పుల పట్ల అధ్యక్షురాలు జుజనా కెపుతొవా తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసిన గంటల వ్యవధిలోనే ఈ ప్రదర్శనలు చోటు చేసుకోవడం గమనార్హం. ప్రత్యేక ప్రాసిక్యూటర్ కార్యాలయాన్ని రద్దు చేయడంతో సహా పలు మార్పులకు శ్రీకారం చుడుతూ ప్రధాని రాబర్ట్ ఫికో సంకీర్ణ ప్రభుత్వం ఈ ప్రణాళికకు ఆమోదముద్ర వేసింది. ఇకపై తీవ్రవాదం వంటి తీవ్రమైన నేరాలను ప్రత్యేక ప్రాసిక్యూటర్ కార్యాలయం విచారించదని, ప్రాంతీయ కార్యాలయాల్లోని ప్రాసిక్యూటర్లు చేపడతారని తెలిపింది. దాదాపు 20 ఏళ్లుగా ఈ ప్రాంతీయ కార్యాలయాలు ఇటువంటి కేసులను విచారించడం లేదు. తాము తీసుకునే చర్యలను ఆమోదించేందుకు ఫాస్ట్ ట్రాక్ పార్లమెంటరీ పద్ధతిని ఉపయోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. మొత్తంగా 24 ప్రధాన నగరాలు, పట్టణాల్లో గురువారం ఈ ప్రదర్శనలు జరిగాయి. చట్టబద్ధ పాలన, ప్రజాస్వామ్యం కోసం జరుపుతున్న ఈ పోరాటాన్ని ఈనాడు యావత్ యూరప్ చూస్తోందని ప్రగతిశీల స్లొవేకియా నేత మైఖేల్ సిమెకా వ్యాఖ్యానించారు.

దక్షిణ చైనా సముద్రంలో ఉద్రిక్తతల నివారణ

- చైనా, ఫిలిప్పైన్స్ మధ్య ఒప్పందం

చైనా: దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో ఏడాది కాలంగా కొనసాగుతునన ఉద్రిక్తతలు, ఘర్షణలను ఉపశమింపజేసేందుకు చైనా, ఫిలిప్పైన్స్ ప్రభుత్వాలు అంగీకరించాయి. ఈ మేరకు రెండు దేశాల మధ్య ఒక ఒప్పందం కుదిరినట్లు చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి శుక్రవారం తెలిపారు. తమ మధ్య విభేదాలను స్నేహపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోవాలన్న దృఢ నిశ్చయంతో ఇరు దేశాలు ఉన్నాయన్నారు.

అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు.. పెండ్లి కాని కూతురికి మనోవర్తి హక్కు

లక్నో : జనవరి 18 తల్లిదండ్రుల నుంచి మనోవర్తి (మెయింటెనెన్స్) కోరే హక్కు పెండ్లి కాని కూతురికి ఉంటుందని అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వయస్సు, మతంతో సంబం ధం లేకుండా గృహహింస చట్టం ప్రకారం ఇది వర్తిస్తుందని ధర్మాసనం పేర్కొన్నది. తండ్రి, పిన తల్లి తమ బాగోగులు చూసుకోవటం లేదని ముగ్గురు కూతుర్లు కోర్టును ఆశ్రయించగా, వారికి మనోవర్తి చెల్లించాలంటూ ఉత్తరప్రదేశ్‌లోని ట్రయల్ కోర్టు ఓ కేసులో తీర్పు వెలువరించింది. దీనిని సవాల్ చేస్తూ నయీముల్లా ఖాన్, మరికొంత మంది అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను తిరస్కరిస్తూ హైకోర్టు ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. దిగువ కోర్టు తీర్పును సమర్థించింది. కూతుర్లు ఆర్థికంగా స్వతంత్రులంటూ పిటిషన్‌దారులు చేసిన వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. 'ఇక్కడ హిందూ, ముస్లిం, వయస్సులతో సంబంధం లేదు. తన తల్లిదండ్రుల నుంచి మనోవర్తిని కోరే హక్కు పెండ్లికాని కూతురికి ఉందనటంలో ఎలాంటి సందేహం లేదు' అని జస్టిస్ జ్యోత్స్న శర్మ వ్యాఖ్యానించారు.

ఢిల్లీలోని డిఆర్‌డిఓ ఆఫీస్‌లో అగ్నిప్రమాదం

న్యూఢిల్లీ: ఉత్తర ఢిల్లీలోని డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. దాంతో ఒక్కసారిగా తీవ్ర కలకలం చెలరేగింది. శుక్రవారం ఉదయం ఆఫీస్ ఆరో అంతస్తులోని ఓ గదిలో మంటలు ఎగిసిపడ్డాయి. వెంటనే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఫైరింజన్‌ల సాయం తో మంటలను ఆర్పేశారు. అనంతరం కూలింగ్ ప్రాసెస్ నిర్వహించారు. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అధికారులు తెలిపారు.

డేరా బాబాకు మరోసారి పెరోల్.. నాలుగేండ్లలో 9వ సారి..

జైపూర్: అత్యాచారం, హత్య దోషి డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్(డేరాబాబా)కి మరోసారి పెరోల్ మంజూరైంది. తాజాగా 50 రోజులు పాటు పెరోల్ లభించింది. గత నాలుగేళ్లలో ఆయనకు పెరోల్ రావడం ఇది 9వ సారి. అని పెరోల్ పొడగింపుకు హర్యానా సర్కార్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఆయన రోహ్‌తక్‌లోని సునారియ జైలులో ఉన్నాడు. రెండు అత్యాచారాలకు సంబంధించిన కేసులో దోషిగా శిక్ష అనుభవించడంతో పాటు పలు హత్యల్లో జీవిత ఖైదు ఎదుర్కొంటున్నాడు. గతేడాది నవంబర్‌లో ఆయనకు 21 రోజల పెరోల్ మంజూరైంది. రామ్ రహీమ్‌కి గతం 24 నెలల్లో పెరోల్ లభించడం ఇది 7వ సారి, ఈ ఏడాది 5వ సారి. అంతకుముందు, హర్యానా పంచాయితీ ఎన్నికలు మరియు అడంపూర్ అసెంబ్లీ ఉపఎన్నికలకు ముందు అతను అక్టోబర్ 2022లో 40 రోజుల పెరోల్‌పై విడుదలయ్యాడు. శిక్ష పడిన తర్వాత మొదటిసారిగా అక్టోబర్ 24, 2020న పెరోల్ తొలిసారి పొందాడు. 2017లో ఇద్దరు మహిళా అనుచరులపై అత్యాచారానికి పాల్పడిన కేసులో గుర్మీత్ రామ్ రహీమ్‌కి 20 ఏళ్ల జైలు శిక్ష పడింది. అయితే అత్యాచారం, హత్యల్లో దోషిగా ఉన్న వ్యక్తికి శిక్ష పడిన మూడేళ్ల వ్యవధిలో 9 సార్లు, 234 రోజుల పాటు పెరోల్ దొరకడం విస్మయాన్ని కలిగిస్తోంది. అయితే హర్యానా ముఖ్యమంత్రి మనోహర్ లాల్ కట్టర్ డేరాబాబా పెరోల్‌ని సమర్థించారు. 'రామ్ రహీమ్‌కు పెరోల్ వచ్చిందని నాకు తెలియదు. కానీ అతను పెరోల్ పొందినట్లయితే, అది అన్ని విధానాలను అనుసరించి ఉండాలి, అది అతని హక్కు. నేను అందులో జోక్యం చేసుకోను' అని ఆయన అన్నారు.

లాలు ప్రసాద్, తేజస్వి యాదవ్‌కు ఈడీ నోటీసులు

పాట్నా : రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలు ప్రసాద్ యాదవ్, ఆయన కుమారుడు తేజస్వి యాదవ్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తాజాగా నోటీసులు జారీ చేసింది. రైల్వే ల్యాండ్ ఫర్ జాబ్స్ మనీలాండరింగ్ కేసులో తండ్రీకుమారులకు ఈడీ నోటీసులు ఇచ్చినట్లు పేర్కొంది. వీరిద్దరిని పాట్నా ఆఫీసులో విచారణకు హాజరు కావాలని ఈడీ ఆదేశించింది. జనవరి 29న లాలూను, 30వ తేదీన తేజస్విని హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ నోటీసులను లాలూ అధికారిక నివాసం వద్ద ఆయన భార్య రబ్రీ దేవికి ఈడీ అధికారులు అందజేశారు. 2004 నుంచి 2009 వరకు యూపీఏ ప్రభుత్వంలో లాలూ ప్రసాద్ యాదవ్ రైల్వే మంత్రిగా ఉన్నారు. ఆ సమయంలో నిబంధనలు ఉల్లంఘించి, ఎలాంటి ప్రకటనలు, పబ్లిక్ నోటీసు లేకుండా అనుకూలమైన వారిని రైల్వేలో నియమించారని దర్యాప్తు సంస్థలు ఆరోపించాయి. ముంబై, జబల్‌పూర్, కోల్‌కతా, జైపూర్‌లోని వివిధ రైల్వే జోన్స్‌లో కొంత మంది పాట్నా నివాసితులకు ఉద్యోగాలు ఇచ్చారని పేర్కొన్నాయి. క్విడ్ ప్రోకో కింద ఆ అభ్యర్థులు లాలూ కుటుంబానికి చాలా తక్కువ ధరలకు భూమిని అమ్మినట్లు అభియోగాలు మోపాయి.



ఎన్నికలప్పుడు ఒక మాట.. అయిపోయాక మరో మాట

ఇదీ కాంగ్రెస్ నైజం

- మెదక్ పార్లమెంటులో భారీ మెజార్టీతో గెలవాలి : సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికలప్పుడు ఒక మాట మాట్లాడి... అవి ముగియగానే ఇంకో మాట మాట్లాడటం కాంగ్రెస్‌కి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అదీ ఆ పార్టీ నైజమంటూ ఎద్దేవా చేశారు. పార్లమెంటు సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో మెదక్ ఎంపీ సీటుపై సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కేటీఆర్ కార్యకర్తలు, నాయకులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై విమర్శలు గుప్పించారు. వాటిని అమలు చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదన్నారు. ఆయా హామీలను ఎగ్గొట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బీజేపీ చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రశ్నించడం లేదనీ, అలాగే కాంగ్రెస్ చేసిన పొరపాట్లను బీజేపీ ఎత్తి చూపటం లేదని తెలిపారు. అందువల్ల ఎవరు ఎవరికి బీ టీమో అర్థమవుతోందంటూ వ్యాఖ్యానించారు. మెదక్ పార్లమెంటు నియోజకవర్గం బీఆర్ఎస్ కు కంచుకోట అని ఆయన గుర్తుచేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఆధారంగా చూస్తే ఆ ఎంపీ స్థానంలో తమ పార్టీ 2.48 లక్షల ఓట్ల ఆధిక్యంతో ఉందన్నారు. అందువల్ల మెదక్ పార్లమెంటు స్థానంలో భారీ మెజార్టీతో గెలవాలంటూ క్యాడర్‌కు దిశానిర్దేశం చేశారు. అందుకోసం కష్టపడి పని చేయాలంటూ పిలుపునిచ్చారు.

అన్ని స్థాయిల్లోనూ శిక్షణా కార్యక్రమాలు : హరీశ్ రావు

బీఆర్ఎస్ బలోపేతం కోసం గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కార్యకర్తలందరికీ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు తెలిపారు. పార్లమెంటు ఎన్నికల తర్వాత రాష్ట్రంలో నిజమైన మార్పు వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. మెదక్ పార్లమెంటు సన్నాహక సమావేశం సందర్భంగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో కార్యకర్తలను ఉద్దేశించి హరీశ్ రావు మాట్లాడుతూ ఆ ఎంపీ స్థానంలో ఏడింటికి ఆరు అసెంబ్లీ స్థానాలను బీఆర్ఎస్ గెలిచిందని గుర్తుచేశారు. తద్వారా అక్కడి నాయకులు కేసీఆర్ పేరు నిలబెట్టారని అభినందించారు. వారందరికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తాత్కాలికమేననీ, రెట్టించిన ఉత్సాహంతో పార్లమెంటు ఎన్నికల్లో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

దేశంలో 355 కొత్త కేసులు.. బెంగళూరులోనే ఎక్కువ కేసులు నమోదు..



న్యూఢిల్లీ: భారతదేశంలో 355 కొత్త కోవిడ్ -19 ఇన్ఫెక్షన్ల ఒక్క రోజు పెరుగుదల నమోదైంది. దేశంలో ఇప్పుడు క్రియాశీల కేసుల సంఖ్య 2,331 గా ఉందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శుక్రవారం తెలిపింది.. శుక్రవారం ప్రకారం, దేశంలో ఇప్పటివరకు మొత్తం 1,378 కోవిడ్-19 సబ్-వేరియంట్ %జీచీ%.1 కేసులు నమోదయ్యాయి, మణిపూర్ దాని ఉనికిని గుర్తించిన తాజా రాష్ట్రంగా అవతరించింది.. ఇండియన్, జెనోమిక్స్ కన్సార్టియం అనౌన్స్ చేసిన డేటా ప్రకారం మహారాష్ట్రలో అత్యధికంగా 320 వేరియంట్ కేసులు నమోదయ్యాయి, తర్వాత కర్ణాటకలో 234 కేసులు నమోదయ్యాయి. ఆంధ్రప్రదేశ్‌లో 189.1 కేసులు నమోదు కాగా, కేరళలో 156 వేరియంట్ కేసులు నమోదయ్యాయి. పశ్చిమ బెంగాల్‌లో 96 జెఎన్.1, గోవా (90), తమిళనాడు (89), గుజరాత్ (76) కేసులు నమోదయ్యాయి..రాజస్థాన్‌లో 37.1, తెలంగాణలో 32, ఛత్తీస్‌గఢ్‌లో 25, ఢిల్లీలో 16, ఉత్తరప్రదేశ్‌లో 7, హర్యానాలో 5, ఒడిశాలో 3, ఉత్తరాఖండ్, మణిపూర్ మరియు నాగాలాండ్‌లో ఒక్కొక్కటి చొప్పున కేసులు నమోదయ్యాయి. దేశంలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుదల,.1 సబ్-వేరియంట్‌ను గుర్తించిన నేపథ్యంలో నిరంతరం నిఘా ఉంచాలని కేంద్రం రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలను కోరింది.కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వారితో పంచుకున్న -19 కోసం సవరించిన నిఘా వ్యూహం కోసం వివరణాత్మక కార్యాచరణ మార్గదర్శకాలను సమర్థవంతంగా పాటించేలా రాష్ట్రాలు అన్ని చర్యలను తీసుకుంటుంది.. కోవిడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే కోవిడ్ సెంటర్ లో పరీక్ష చేయించుకోవాలని అధికారులు చెబుతున్నారు.. జిల్లాల వారీ కేసులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని మరియు నివేదించాలని రాష్ట్రాలను కోరింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ.1 దాని వేగంగా పెరుగుతున్న వ్యాప్తిని బట్టి ప్రత్యేక 'ఆసక్తి వేరియంట్'గా వర్గీకరించింది, అయితే ఇది 'తక్కువ' ప్రపంచ ప్రజారోగ్య ప్రమాదాన్ని కలిగిస్తుందని పేర్కొంది.కరోనావైరస్ యొక్క.1 సబ్-వేరియంట్ గతంలో.2.86 ఉప-వంశాలలో భాగంగా ఆసక్తి యొక్క వేరియంట్‌గా వర్గీకరించబడింది.. ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది..

గాజాలో తక్షణమే కాల్పుల విరమణ

అలీనోద్యమ దేశాల డిమాండ్

- గాజాలో 24గంటలుగా సమాచార సంబంధాలు కట్
- ఇజ్రాయిల్ ఆక్రమణ చర్యలకు మద్దతివ్వొద్దు



గాజా : గాజాపై ఇజ్రాయిల్ కొనసాగిస్తున్న దాడులను అలీనోద్యమ దేశాల నేతలు తీవ్రంగా ఖండించారు. తక్షణమే కాల్పుల విరమణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉగాండా రాజధాని కంపాలాలో 120 సభ్య దేశాలతో కూడిన అలీనోద్యమ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ నెల 15న ప్రారంభమైన ఈ సమావేశాలు 20వ తేదీ వరకు కొనసాగుతాయి. ప్రతినిధుల సమావేశంలో క్యూబా ఉపాధ్యక్షుడు సాల్వడార్ వాల్డెస్ మెసా శుక్రవారం మాట్లాడుతూ, "మేం ఎంతో నాగరికులమని చెప్పుకునే పశ్చిమ దేశాల నేతలు గాజాలో మహిళల, చిన్నారుల హత్యలను, ఆస్పత్రులు, పాఠశాలలపై విచక్షణారహిత బాంబు దాడులను, ప్రజలకు సురక్షితమైన తాగునీరు, ఆహారం అందకపోవడాన్ని ఏ విధంగా సమర్ధిస్తున్నారు?" అని ప్రశ్నించారు. ఆఫ్రికన్ యూనియన్ కమిషన్ ఛైర్‌పర్సన్ మౌసా ఫాకీ మహమత్ మాట్లాడుతూ, పాలస్తీనియన్లపై సాగుతున్న ఈ అన్యాయమైన యుద్ధాన్ని తక్షణమే విరమించాలని పిలుపునిచ్చారు.

ఆఫ్రికా దేశాల్లో దాదాపు సగం దేశాలు అలీనోద్యమంలో భాగంగా వున్నాయి. 1965లో ఏర్పడిన ఈ సంస్థ దక్షిణ సూడాన్‌కు శుక్రవారం సభ్యత్వం మంజూరు చేస్తుందని భావిస్తున్నారు. ఇదిలావుండగా, ఈ సమావేశాన్ని సంఘీభావ సదస్సుగా ఐక్యరాజ్య సమితిలోని పాలస్తీనా రాయబారి వ్యాఖ్యానించారు. ఇదిలావుండగా, గాజాలో గత 24 గంటల్లో మొత్తంగా టెలికమ్యూనికేషన్ సంబంధాలు స్తంభించాయి. గాజాలోని వివిధ ప్రాంతాల్లో ఇజ్రాయిల్ దాడుల్లో డజన్ల సంఖ్యలో మరణించారు. ఈ దాడుల్లో తమవారు ఎవరైనా జీవించి వున్నారేమోనని కుటుంబ సభ్యులు శిధిలాల్లో పడి వెతకడం కనిపిస్తోంది. ఇప్పటివరకు గాజాలో 24,762మంది మరణించగా, 62,108మంది గాయపడ్డారు. ఖాన్ యూనిస్‌లోని నాసర్ ఆస్పత్రిలో పరిస్థితులు భరించరానివిగా వున్నాయని అక్కడి డాక్టర్లు చెబుతున్నారు.

ఇజ్రాయిల్ ఆక్రమణ చర్యలకు మద్దతు ఆపండి అమెరికాను కోరిన పాలస్తీనా అథారిటీ

ఆక్రమిత ప్రాంతాల్లో ఇజ్రాయిల్ చేపడుతున్న దురాక్రమణ చర్యలను అమెరికా తక్షణమే ఆపాలని పాలస్తీనా అథారిటీ కోరింది. పాలస్తీనా అథారిటీకి సంస్కరణలు చేపట్టాలంటూ వాషింగ్టన్ కోరిందని వార్తలు వచ్చిన నేపథ్యంలో పాలస్తీనా డిప్యూటీ ప్రధాని నబిల్ అబూ రుదైనా మాట్లాడుతూ, అథారిటీలో ఏ మార్పు జరిగినా అది పాలస్తీనా ఎజెండాకు తగినట్లుగా వుంటుంది తప్ప విదేశాలు చెప్పినట్లు జరగదని అన్నారు.

షరతులతో కూడిన కాల్పుల విరమణ : ఇయు తీర్మానం

గాజాలో పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ సాగిస్తున్న యుద్ధంలో శాశ్వత కాల్పుల విరమణకు పిలుపునిచ్చే తీర్మానాన్ని యూరోపియన్ యూనియన్ (ఇయు) పార్లమెంటు ఆమోదించింది, అయితే, ఈ కాల్పుల విరమణకు అది ఒక షరతు పెట్టింది. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టేయాలి, దాని వద్ద ఉన్న బందీలందరినీ విడుదల చేయాలన్నదే ఆ షరతు. గాజాలో ఇజ్రాయెల్ బాంబుదాడులకు ముగింపు పలకడానికి యూరపు దేశాలు ఇంతవరకు నిరాకరిస్తూ వస్తున్నాయి. అయితే ఈ తీర్మానానికి ఇయు కూటమిలోని దేశాలన్నీ బద్ధులై ఉంటాయని చెప్పలేం. కానీ ఇయు వైఖరిలో కొంత మార్పు వచ్చిందనడానికి ప్రతీకగా ఇది ఉంటుంది.

సుజనా చౌదరి విదేశీ పర్యటనకు హైకోర్టు అనుమతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎంపీ సుజనా చౌదరికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయన విదేశీ అనుమతించాలని సీబీఐని కోర్టు ఆదేశించింది. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాల ఎగవేతకు సంబంధించి సీబీఐ నమోదు చేసిన కేసులో లుక్ ఔట్ నోటీసు వెలువడింది. దీంతో విదేశాలకు వెళ్లేందుకు సమస్యగా ఉందంటూ చౌదరి దాఖలు చేసిన కేసులో ఇటీవల న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద ఉత్తర్వులు జారీ చేశారు. బెస్ట్ క్రాంప్టన్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్ (బీసీఈపీఎల్) లిమిటెడ్ రూ.5 వేల కోట్ల వరకు మోసం చేసిందంటూ 2017లో సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఈ కేసులో లుక్ ఔట్ నోటీసులు జారీ చేసింది. ఈనెల 20 నుంచి జూన్ 20 వరకు అమెరికా, సింగపూర్, దుబాయ్, యూరప్, బ్రిటన్, ఇతర ఆసియా దేశాల్లో పర్యటించడానికి అనుమతించింది. ఈ విధంగా పర్యటించే హక్కు వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిందనీ, జీవించే హక్కులో భాగమేనని స్పష్టం చేసింది. సీబీఐ కేసులో పిటిషనర్ నిందితుడిగా లేరని గుర్తు చేసింది. విదేశీ ప్రయాణ వివరాలు, ఈ మెయిల్, ఫోన్, బయలుదేరే తేదీ, తిరిగి వచ్చే తేదీల వివరాలను దర్యాప్తు అధికారులకు ఇవ్వాలని పిటిషనర్‌ను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని కోరింది. పిటిషన్‌పై విచారణను ముగించింది.

కోర్టు ధిక్కార నోటీసులు

రెండు ఇగిరేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన బకాయిలను పది రోజుల్లో చెల్లించాలని గతేడాది డిసెంబర్‌లో ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయకపోవడాన్ని కోర్టు ధిక్కారంగా ఎందుకు పరిగణించరాదో చెప్పాలని ఇరిగేషన్ శాఖ అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఇరిగేషన్ ఈఎన్‌సీ, ఎల్లంపల్లి, కల్వకుర్తి ఎత్తిపోత ప్రాజెక్టు ఇంజనీర్లకు నోటీసులు జారీ చేసింది. ఎల్లంపల్లిలోని శ్రీపాదసాగర్ తొలి దశ పనుల బిల్లు రూ.76.53 కోట్లు, మహబూబ్‌నగర్ జిల్లా జొన్నలబొగుడలోని కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనుల బిల్లు రూ.28.97 కోట్లు చెల్లించాలన్న ఉత్తర్వులను అధికారులు అమలు చేయలేదని నవయుగ ఐవీఆర్సీఎల్ ఎస్ఈడబ్ల్యూల ఉమ్మడి సంస్థ కోర్టు ధిక్కార పిటిషన్‌ను హైకోర్టు విచారణ జరిపి నోటీసులిచ్చింది. విచారణను ఈ నెలాఖరుకు వాయిదా వేసింది.

ప్రజావాణికి 1,484 దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

హైదరాబాద్‌లోని ప్రజాభవన్ వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 1,484 దరఖాస్తులు వచ్చాయి. వీటిని సంబంధిత అధికారులు స్వీకరించారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో ఈ కార్యక్రమం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. రేవంత్ ప్రభుత్వం ఏర్పాటైన గత నెలలో ప్రజావాణికి లెక్కకు మిక్కిలిగా దరఖాస్తులు వచ్చాయి. ముఖ్యంగా భూవివాదాలు, స్థలాల ఆక్రమణలు, ఫించన్లు, ధరణి సమస్యలతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు సంబంధించిన పలు అంశాలపై అర్జీలను బాధితులు సమర్పించిన సంగతి తెలిసిందే.

బొడిగే శభ భర్త గాలన్న మరణం

- మాజీ మంత్రి హరీశ్ రావు ప్రగాఢ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ భర్త గాలన్న మరణించారు. ఆయన మరణం పట్ల మాజీ మంత్రి హరీష్ రావుప్రగాఢ సంతాపం తెలిపారు. గాలన్న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడారని ఈ సందర్భంగా హరీశ్ రావు గుర్తు చేసుకున్నారు.ఇలాంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు.

అద్దెబస్సుల యజమానుల సమస్యలు పరిష్కరిస్తాం

- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ హామీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీలో అద్దె బస్సుల యజమానుల సమస్యలను పరిష్కరిస్తామనీ, అప్పటి వరకు ప్రభుత్వానికి సహకారం అందించాలని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా కొనసాగుతుందన్నారు. శుక్రవారంనాడాయన సచివాలయంలో ఆర్టీసీ అద్దె బస్సు యజమానులతో సమావేశమయ్యారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అద్దె బస్సుల యజమానులు స్వాగతించారు. కానీ దానివల్ల తమ బస్సులపై పడుతున్న నిర్వహణ భారాన్ని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రయాణికులు అధికంగా ప్రయాణించడం వల్ల కేఎంపీఎల్ పై ప్రభావం పడుతుందన్నారు. ప్రస్తుతం కిలోమీటర్‌కి రూ.35 ఇస్తున్నారనీ, అదనంగా మరో రెండు రూపాయలు పెంచాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ అద్దె బస్సుల యజమానులతో చేసిన 10 ఏండ్ల అగ్రిమెంట్ ప్రకారమే ముందుకు వెళ్తామన్నారు. కొత్త అగ్రిమెంట్ వస్తే, కొత్త ప్రతిపాదనలు ఉంటాయని తెలిపారు. కేఎమ్‌పీఎల్‌పై ఆర్టీసీ కమిటీలో చర్చించి, ఇన్సూరెన్స్‌పై నిర్ణయం తీసుకుంటామన్నారు. సమావేశంలో అద్దె బస్సుల యజమానుల సంఘం అధ్యక్షులు మధుకర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ మహిపాల్‌రెడ్డి, రవాణా, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జాబిల్లి పై జపాన్ ల్యాండర్..

- చందమామపై అడుగుపెట్టిన ఐదోదేశం

టోక్యో: జపాన్ ప్రయోగించిన తేలికపాటి లూనార్ ల్యాండర్ చంద్రుడి పైకి చేరుకుంది. గతేడాది సెప్టెంబరులో జపాన్ అంతరిక్ష సంస్థ (జాక్సా) ప్రయోగించిన 'స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్ (స్లిమ్)' ల్యాండర్ జాబిల్లి ఉపరితలాన్ని తాకింది. అయితే.. సాఫ్ట్ ల్యాండింగ్ అయ్యిందా? లేదా అనే వివరాలు తెలియాల్సి ఉంది. 'స్లిమ్' ప్రస్తుత పరిస్థితిని తనిఖీ చేస్తున్నట్లు 'జాక్సా' వెల్లడించింది. ఒకవేళ ప్రయోగం విజయవంతమైతే..ఈ ఘనత సాధించిన ఐదో దేశంగా జపాన్ నిలుస్తుంది. ఇప్పటివరకు కేవలం నాలుగు దేశాలే (అమెరికా, రష్యా, చైనా, భారత్) చందమామపై విజయవంతంగా అడుగుపెట్టాయి.

బ్రహ్మపుత్ర నదిలో రాహుల్ గాంధీ పడవ ప్రయాణం

గౌహతి: రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్ర అసోం చేరుకుంది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిలో పడవ ప్రయాణం చేసి శ్రీశ్రీ ఔనియతి సత్రానికి చేరుకున్నారు. అందులోని కొన్ని ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అతనితో పాటు పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్, రాష్ట్ర అధ్యక్షుడు భూపేన్ కుమార్ బోరా పలువురు అగ్ర నాయకులు ఉన్నారు. '%జ%' లో రాహుల్ గాంధీ పోస్ట్ చేస్తూ "ఈ రోజు నేను శ్రీశ్రీ ఔనియతి సత్రాన్ని సందర్శించడానికి అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిపై పడవ ప్రయాణం చేసాను. సాంస్కృతికంగా సంపన్నమైన, శంకర్ దేవ్ జీ భూమి, అస్సాం ప్రతి ఒక్కరినీ తన వెంట తీసుకెళ్లే జీవిత తత్వాన్ని మాకు నేర్పుతుంది. అని కామెంట్ చేశారు. అటువంటి గొప్ప సంస్కృతిని దగ్గరగా తెలుసుకునే, అర్థం చేసుకునే అవకాశాన్ని పొందడం ద్వారా తాను సంతృప్తి చెందానని రాహుల్ గాంధీతెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. అసోం చేరుకున్న తర్వాత మణిపూర్, నాగాలాండ్ ప్రజల నుంచి తనకు ఎంతో ప్రేమ లభించిందన్నారు. మీ బాధ, మీ సమస్యలు మీకు జరుగుతున్న అన్యాయాన్ని నిశితంగా అర్థం చేసుకోవడమే భారత్ జోడో న్యాయ్ యాత్ర లక్ష్యం అన్నారు. ఈ క్రమంలో.. అస్సాం ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. అస్సాం సీఎం హిమంత బిస్వా శర్మను లక్ష్యంగా చేసుకుని అవినీతి ఆరోపణలు చేశారు. అస్సాం ముఖ్యమంత్రి భారతదేశంలో అత్యంత అవినీతిపరుడైన ముఖ్యమంత్రి అని.. ద్వేషం ముసుగులో ప్రజా ధనాన్ని దోచుకోవడం మాత్రమే అతని పని అని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. కానీ డబ్బు బలం అస్సాం ప్రజల శక్తిని ఎన్నటికీ ఓడించదని అన్నారు. ఈ అన్యాయంపై పోరాడాలని.. ప్రతి ఒక్కరికీ ఉపాధి ఉండేలా, ప్రకృతి సౌందర్యం, సాంస్కృతిక వైభవం ఎప్పుడూ సుభిక్షంగా ఉండే అలాంటి అసోంను సృష్టించాలని ఆయన అన్నారు.

బోయింగ్ గ్లోబల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించిన ప్రధాని మోడీ

బెంగళూరు: బోయింగ్ నూతన గ్లోబల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రధాని నరేంద్ర మోదీ బెంగళూర్‌లో శుక్రవారం ప్రారంభించారు. కర్నాటక సీఎం సిద్ధరామయ్య కూడా హాజరైన ఈ కార్యక్రమంలో జనం మోదీ నినాదాలతో హోరెత్తించడంతో ప్రధాని రియాక్టయ్యారు. ముఖ్యమంత్రి జీ ఇలా జరుగుతుంటుందని వ్యాఖ్యానించారు. దేశంలో పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా భారత విమానయాన సంస్థలు వందలాది విమానాలకు ఆర్డర్లు ఇస్తున్నాయని, భారత్ ప్రపంచంలో మూడవ అతిపెద్ద దేశీ ఏవియేషన్ మార్కెట్‌గా ఎదిగిందని మోదీ పేర్కొన్నారు. అంతర్జాతీయ ఏవియేషన్ మార్కెట్‌కు భారత్ సరికొత్త ఊపునిస్తోందని అన్నారు. మన దేశంలోని పైలట్లలో 15 శాతం మంది మహిళలేనని, ఇది ప్రపంచ సగటు కంటే మూడు రెట్లు అధికమని చెప్పారు. మహిళ కేంద్రంగా అభివృద్ధి చోటుచేసుకునే సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. కాగా, బోయింగ్ ఇండియా ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సెంటర్‌ను 43 ఎకరాల విస్తీర్ణంలో రూ 1600 కోట్ల వ్యయంతో నిర్మించారు. అమెరికా వెలుపల విమాన తయారీ దిగ్గజం పెట్టిన ఈతరహా భారీ పెట్టుబడి ఇదేనని బోయింగ్ పేర్కొంది.

అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



నవతెలంగాణ - సంతోష్ నగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి. వెంకటేష్ నాయక్, సర్పంచ్ నేనావత్ నారాయణ, మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్‌లు శుక్రవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత పుష్పగుచ్చం అందజేసి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

వ్యవసాయ శాఖ మంత్రిని కలసిన డీసీసీబీ చైర్మెన్ సత్తయ్య



నవతెలంగాణ - తుర్కయంజాల్

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత మంత్రికి పుష్ప గుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా పరిధిలో వ్యవసాయాన్ని, రైతులను లాభసాటిగా మార్చే విషయమై మంత్రితో మాట్లాడినట్లు తెలిపారు. రైతాంగ సంక్షేమం కోసం పని చేస్తామన్నారు. రైతులకు మరింత చేరువయ్యేలా కార్యక్రమాలను రూపొందిస్తామని అన్నారు. ఆయన వెంట రాజుబాబు, ఆర్ల కృష్ణ తదితరులు ఉన్నారు.

ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని హుడా భారతి నగర్ కాలనీ నందు చేపట్టిన ఎస్ఎన్‌డీపీ పనులను ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఈ కాలనీలో నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ అవసరాల రీత్యా ఉన్నతంగా తీర్చిదిద్దే ఆలోచనతో స్థల సమీకరణ కోసం జాప్యం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో ఉన్నతంగా నిర్మాణ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. నిర్మాణ పనులలో నాణ్యమైన మెటీరియల్ ను వాడి, వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజ్ సత్యం చారి, సీనియర్ నాయకులు రమావత్ శ్రీనివాస్ నాయక్, నాగిరెడ్డి, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

బస్ టెర్మినల్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ చౌరస్తాలో మిథాని డిపో ఆధ్వర్యంలో బస్ టెర్మినల్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తోపాటు పేదలకు ఉచిత ఆరోగ్య బీమా రూ.10లక్షల సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, గౌర రమాదేవి శ్రీనివాస్, బండారి మనోహర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనావత్ బాలు నాయక్, డిపో మేనేజర్ ఆంజనేయులు, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, వల్లపు సుబాన్ యాదవ్, గట్టు బాలకృష్ణ, దీక్షిత్, కంట్రోలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



- బేగంబజార్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ - ధూల్ పేట్

విద్యుత్ బకాయి చెల్లించమంటే చెల్లించకుండా..విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ (అనుబంధం సీఐటీయూ) అధ్యక్ష, కార్యదర్శిలు ఈ.రాజయ్య, ఎం. మున్నాలాల్ నాయక్‌లు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆ దాడిని నిరసిస్తూ శుక్రవారం బేగం బజార్ డివిజన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. గోవర్ధన్ (లైన్ ఇన్‌స్పెక్టర్) తోటి ఉద్యోగులతో కలిసి బేగంబజార్ డివిజన్ పరిధిలోని అశోక్ బజార్ అఫ్జల్గంజ్ ఏరియాలో విద్యుత్ బిల్లు బకాయిలు వసూలు చేయడానికి వెళ్లారన్నారు.

వినియోగదారుడు బకాయిలు చెల్లించమంటే చెల్లించకపోవడంతో బకాయి ఉన్న సర్వీసులు తొలగిస్తున్న క్రమంలో.. విధి నిర్వ హణలో ఉన్న ఉద్యోగిపై వినియోగదారుడు రుషీల్ యాద వ్ కర్రతో దాడి చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడిన వినియోగదారుడుని వెంటనే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సదరు ఉద్యోగిని యూనియన్ నాయకులు పరామర్శించారు.

అన్న ప్రాణాలు కాపాడిన ఏడేండ్ల చిన్నారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆమె వయసు ఏడేండ్లు. సాధారణంగా ఆ వయసులో ఇంజెక్షన్ చేయించుకోవాలంటేనే భయపడి ఏడుస్తారు. కానీ, తన అన్న ప్రాణాలు కాపాడవచ్చని అర్థం చేసుకున్న ఆ చిన్నారి ఏకంగా తన మూలుగ (బోన్‌మారో) దానం చేసింది. అత్యంత తీవ్రమైన సికిల్‌సెల్ డిసీజ్‌తో బాధ పడుతున్న 14 ఏండ్ల అన్న ప్రాణాలను ఆమె నిలబెట్టింది. ఆఫ్రికా ఖండంలోని జాంబియా దేశానికి చెందిన ఈ కుటుంబం అక్కడి నుంచి తమ కుమారుడి ప్రాణాలు అరచేతిలో పట్టుకుని సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రికి వచ్చింది. ఇక్కడ బాలుడికి పలురకాల పరీ క్షలతో వ్యాధి నిర్ధారణ చేసిన బీఎంటీ విభాగాధిపతి, సీనియర్ కన్సల్టెంట్ మెడికల్ ఆంకాలజిస్ట్, హెమటో ఆంకాలజిస్ట్, మూలుగ మార్పిడి నిపుణుడు డాక్టర్ నరేంద్ర కుమార్ తోట వివరా లను వెల్లడించారు.

"జాంబియా దేశ రాజధాని లుసాకా నగరానికి చెందిన 14 ఏండ్ల బాలుడికి తీవ్రమైన సికిల్‌సెల్ డిసీజ్ ఉంది. దానివల్ల కీళ్ల నొప్పులు, హిమోగ్లోబిన్ పడి పోవడం, విపరీతమైన నీరసం లాంటి సమ స్యలతో రోజువారీ జీవనానికి బాగా ఇబ్బంది తలె త్తింది. సాధారణంగా సికిల్‌సెల్ డిసీజ్‌కు రక్తం మూలుగ నుంచి మూలకణాలు సేకరించి, వాటి ని వీళ్లకు ఎక్కించాల్సి ఉంటుంది. దాన్ని ఇవ్వ డానికి ఎవరూ అంత త్వరగా ముం దుకు రారు. కానీ ఈ కేసులో బాలుడి చెల్లెలు ఏడేండ్ల బాలిక చాలా ధైర్యంగా సహకరించింది. వాళ్ల దేశంలో అసలు ఈ వ్యాధిని గుర్తించడానికి కూడా సదు పాయాలు తక్కువ ఉండడం వల్ల ఇక్కడికి వచ్చా రు. అనేక మంది ఎనీమియా, ఇత ర లక్షణాలతో చనిపోతూనే ఉంటారు. అది సికి ల్ సెల్ డిసీజ్ అని, దాంతోనే చనిపోయారని కూడా ఎవరికీ తెలియదు. అయితే, ఈ బాబు కు సమస్య తీవ్రంగా ఉండటంతో కిమ్స్ ఆస్ప త్రి గురించి తెలిసి ఇక్కడకు వచ్చారు. ఇందు లో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, పాప కు కూడా సికిల్‌సెల్ డిసీజ్ ఉన్నా, ఆమెకు తక్కువ తీవ్రత ఉంది. అందువల్ల మూలుగ మూలకణం 100శాతం మ్యాచ్ అయింది. ఇది మార్పి డి చేయడం వల్ల ఆ బాబుకు తీవ్రమైన వ్యాధి కాస్తా తక్కువ తీవ్రత గల వ్యాధిగా మారిపోతుంది. దాంతో ఇక ఎలాంటి సమస్యలూ ఉండవు. అసలు వ్యాధి ఉన్న విషయమే దాదాపు తెలియదు. వాళ్లు జీవితాంతం ఆరోగ్యకరంగానే ఉంటారు" అని తెలిపారు.

- చిన్నవయసులో భయపడకుండా మూలుగ దానం
- 14 ఏండ్ల బాలుడికి అత్యంత తీవ్రమైన సికిల్‌సెల్ డిసీజ్
- జాంబియా నుంచి కిమ్స్ ఆస్పత్రికి వచ్చిన కుటుంబం
- విజయవంతంగా మార్పిడి చేసిన డాక్టర్ నరేంద్రకుమార్ తోట

మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో
ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ బండ్లగూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలానగర్ బాలికల-1 పాఠశాలల్లో 2024- 25 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న బ్యాక్లాగ్ ఖాళీలకు విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే. సంధ్యారాణి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన ముస్లిం మైనార్టీ, క్రైస్తవ, జైన, బుద్ధ, పార్సి, హిందూ విద్యార్థులు ఈ నెల 18వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. మైనార్టీ గురుకులాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉచిత నాణ్యమైన విద్య తోపాటు, పౌష్టికాహారం, దుస్తులు, పుస్తకాలను అందజేస్తూ వ్యాయామ విద్యను అందిస్తున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన విద్యార్థులందరూ సకాలంలో దరఖాస్తులు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం ఫోన్ నెంబర్ 7995057933ను సంప్రదించాలని సూచించారు.

కర్ణాటక తరహాలో
విద్యుత్ బిల్లులు రద్దు చేయాలి



బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రెడ్డి

నవతెలంగాణ -నాగోల్

కర్ణాటకలో ఎలాంటి షరతులు లేకుండా 200 యూనిట్ల వరకు గృహ వినియోగదారులందరికీ కరెంటు బిల్లులను రద్దు చేశారని..అదే తరహాలో తెలంగాణలో కూడా కరెంట్ బిల్లులను రద్దు చేయాలని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ రెడ్డి కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం కరెంట్ బిల్లులు రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోల్ గ్రామస్తులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు సార్లు కరెంటు బిల్లు వచ్చాయని అన్నారు. కానీ ఇప్పటివరకూ దీనిపై ప్రభుత్వం స్పందించలేదన్నారు. అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు కట్టాల్సిన పని లేదని ఆనాడు రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. సోనియాగాంధీ వచ్చి తెలంగాణ ఆడబిడ్డల కరెంటు బిల్లులు కడతారని రేవంత్ రెడ్డి చెప్పారని.. అందుకే సోనియా గాంధీకే కరెంటు బిల్లులు పోస్ట్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. అనంతరం కరెంటు బిల్లు స్లిప్, గతంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటల వీడియోతో కూడిన పెన్ డ్రైవ్, కరెంటు బిల్లు కట్టాలని కోరుతూ లేఖ రాసి సోనియా గాంధీకి పోస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ గ్రామస్తులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సతీష్ యాదవ్, జగన్మోహన్ రెడ్డి, టీఆర్ఎస్వీ నాయకుడు షఫీ, బీఆర్ఎస్ నాయకులు, జైపూర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సామల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎటూ తేలని ఇంజాపూర్ రోడ్డు పంచాయితీ



- రోడ్డు నిర్మాణాన్ని అడ్డుకున్న పట్టాదారులు
- పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజాపూర్-తొర్రూరు రోడ్డు విషయమై కొంతకాలంగా వివాదం నడుస్తోన్న సంగతి తెలిసిందే. ఈ రోడ్డు విషయమై ఇరువర్గాల మధ్య గతం నుంచి గొడవలున్నాయి. ఇరువర్గాలు కోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడంతో పంచాయితీ పెద్దదైంది. తాజాగా కోర్టు ఉత్తర్వుల మేరకు శుక్రవారం పోలీసుల సహకారంతో ఆర్అండ్‌బీ అధికారులు రోడ్డువేసేందుకు ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న రెండువర్గాల మద్దతుదారులు ఘటనాస్థలి వద్ద భారీగా గుమిగూడారు. గ్రామనక్ష ప్రకారం రోడ్డువేయాలని ఓ వర్గం ఆందోళనకు దిగింది. అధికారులు పట్టాభూమి నుంచి రోడ్డు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే తరుణంలో ఓ మహిళ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పింటించుకునే ప్రయత్నం చేయడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. వెంటనే స్పందించిన పోలీసులు మహిళను అడ్డుకున్నారు. ఆందోళనకా రులను అరెస్ట్ చేసి అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

అనంతరం పోలీసుల సహకారంతో ఆర్అండ్‌బీ ఈఈ, రెవెన్యూ అధికారులు మళ్లీ రోడ్డు వేసేందుకు యత్నించారు. దాంతో అధికారులతో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో పనులు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా ఆర్అండ్‌బీ ఈఈ శ్యాంప్రకాశ్ మాట్లాడుతూ తమకు వచ్చిన అనుమతుల ప్రకారం ఏడు మీటర్ల విస్తీర్ణంలో రోడ్డు వేస్తున్నామన్నారు. అప్రోచ్ రోడ్డు ప్రకారమే రోడ్డు వేస్తామని తెలిపారు. పట్టాదారులకు ఎలాంటి నష్టం జరగకూడదన్నదే తమ ఉద్దేశమన్నారు. రెండు వైపుల పట్టాదారులు ఒప్పుకుంటే నక్షరోడ్డుకు ఇరువైపులా 20 మీటర్ల విస్తీర్ణంలో రోడ్డుసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రోడ్డు నిర్మాణానికి గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ రవీందర్ దత్తు, ఆర్అండ్‌బీ డీఈ వేణుగోపాల్‌రెడ్డి, మండల సర్వేయర్ జ్యోతి, వనస్థలిపురం సీఐ వెంకట్, ఎస్ఐ జగన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ- బడంగ్‌పేట్




గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకా రం.. పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 18న బ్లుకోర్టు డ్యూటీలో ఉన్న జంగయ్యకు ఎవరో ఫోన్ చేసి, గుర్తు తెలియని వ్యక్తి పహాడి షరీఫ్ వద్ద ప్రాణాపాయ స్థితిలో ఉన్నట్లు సమాచారం ఇచ్చారు. వెంటనే జంగయ్య ఘటనా స్థలానికి చేరుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తిని 108 వాహనంలో ఉస్మానియా ఆస్పత్రికి తరలిం చారు. అతనికి డాక్టర్లు వైద్య పరీక్షలు చేశారు. కానీ పరిస్థితి విషమించడంతో ఈ రోజు మధ్యాహ్నం 2.20 నిమిషాలకు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు యాచకుడిగా జీవనం సాగి స్తున్నట్లు పోలీసులు గుర్తించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్ల అభివృద్ధికి సహకరించాలి : మేయర్



నవతెలంగాణ - బడంగ్‌పేట్

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రోడ్ల అభివృద్ధికి సహకరించాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కోరారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు..ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిగిరింత దయా రెడ్డి, రాజేందర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్ శుక్రవారం భవాని శంకర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమరాలను ప్రారంభించారు. డీసీపీ వెంట ఏసీపీ జానకి రెడ్డి , సరూర్ నగర్ సీఐ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు రామ్ రెడ్డి, అశోక్, జనార్ధన్ రెడ్డి, అశోక్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు. **నవతెలంగాణ - చైతన్యపురి**

టీఎస్‌యూటీఎఫ్, వడ్డెర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- బడంగ్‌పేట్ / మీర్‌పేట్

టీఎస్‌యూటీఎఫ్ మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్, సరూర్ నగర్ మండలాల 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బాలాపూర్ మండల విద్యాధికారి ఏ.కృష్ణయ్య శుక్రవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యతోనే సమాజంలో ప్రతి ఒక్కరికీ విలువ పెరుగుతుందన్నారు. అందుకోసం ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు సమయ పాలన పాటించి..విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ ఆవిష్కరణలో బాలాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామానుజన్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు బండి గణేష్ కుమార్, కే.శంకర్ నాయక్, సరూర్ నగర్ మండల అధ్యక్షులు తౌరియా నాయక్, ప్రధాన కార్యదర్శి మల్లేష్, బాలాపూర్ మండల అధ్యక్షులు జి. శంకరయ్య, ప్రధాన కార్యదర్శి డి.ఆంజనేయులు, సరూర్‌నగర్ మండల ఉపాధ్యక్షులు జంగయ్య, కోశాధికారి దినేష్ కుమార్, కార్యదర్శి సురేష్ కుమార్, బాలాపూర్ మండల కార్యదర్శులు హుస్సేన్, బీరప్పలు, జిల్లా సీనియర్ నాయకులు బాలయ్య, లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తుర్కయంజాల్

వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన క్యాలెండర్‌ను తుర్కయంజాల్ వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్ లు మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు క్వారీలు, గుట్టలపై పూర్తి హక్కులు ఇవ్వాలని కోరారు. క్వారీలన్నీ ప్రయివేట్ వ్యక్తుల చేతుల్లోకి పోయి.. వడ్డెర వృత్తిదారుల బతుకులు రోడ్డు మీద పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర వృత్తిదారుల సొసైటీలకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్ల వారికి పెన్షన్, బీమా సౌకర్యం, రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్‌ను నియమించి, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ఆవిష్కరణలో వడ్డెర వృత్తిదారుల సంఘం, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ దేరంగుల రామకృష్ణ, రాష్ట్ర నాయకులు కొమ్మరాజుల శ్రీనివాస్, గండికోట సత్యం, నాయకులు దేరంగుల బాలకృష్ణ, నర్ర శ్రీధర్, వాసు, రాజు బాయ్, విజయ్, శ్రీను, దేవి, అనురాగ్, వెంకట్, శ్రీకాంత్, కోండల్, వినయ్, వేముల.మల్లేష్, వరికుప్పల.వెంకటేష్, నర్ర.భిక్షపతి, బైమొత్తుల.శ్రీను, బోదాసు నాగేష్, నర్సింహ, గోగుల గిరి, వెంకన్న, రాకేష్ పాల్గొన్నారు.



'6 గ్యారెంటీల అమలు వెంటనే చేపట్టాలి'



నవతెలంగాణ - చైతన్యపురి

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు వెంటనే చేపట్టాలని వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ అధ్యక్షుడు రాయ బండి పాండురంగాచారి అన్నారు. కొత్తపేటలోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ నాయకులు కొప్పు యాదయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన 1కోటి 25 లక్షల 84వేల 383 దరఖాస్తుల వివరాలను వంద రోజుల్లో పూర్తిచేసి, అమలు చేయాలని కోరారు. రైతు బంధు ఇప్పటికే ఆలస్యమైందని, వెంటనే రైతుల ఖాతాలో రైతు బంధు వేయాలన్నారు. ఉచిత బస్సు సౌకర్యం వలన ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని ప్రత్యామ్నాయంగా ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ఈ దేశంలో కుల గణన చేయాలన్నారు. లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బీజేపీ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో వర్కర్స్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ కృష్ణమాచారి, ఎస్.వి రాములు, రాగిరి రాములు, జి నాగరాజు, గోపిక, నాగలక్ష్మి, బి.పురుషోత్తం, కళావతి, లింగమూర్తి, కృష్ణమాచారి, స్వాతి, ప్రజా నాట్యమండలి కన్వీనర్ ఆకారపు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
10
శనివారం | జనవరి 20, 2024 | www.navatelangana.com

కార్డియాలజిస్టు ప్రమోద్ కుమార్‌ను కలిసిన శ్రీదేవి



నవతెలంగాణ-కాప్రా

ప్రముఖ కార్డియాలజీ వైద్యులు ప్రమోద్‌కుమార్‌ను చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న ప్రమోద్‌కుమార్‌ను సేవలు అమోఘం అన్నారు. ఆహారపు అలవాట్లతో వయస్సుతో సంబంధం లేకుండా గుండె సంబంధిత రోగాల బారిన పడిన వారికి అవగాహన కలిగిస్తున్నారని కార్పొరేటర్ పేర్కొన్నారు. రోగుల మన్ననలు పొందుతున్న ప్రమోద్ కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

24న జాతీయ బాలికల దినోత్సవం

- ఐదు రోజుల పాటు కార్యక్రమాలు
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

భేటీ బచావో.. భేటీ పడావో.. పథకంలో భాగంగా ఈ నెల 24వ తేదీన జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఐదు రోజుల పాటు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమాధికారి ఎం.కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాస రచన, ఉపన్యాస పోటీలు, విజ్ఞానశాస్త్ర పరిశోధనలు, పిల్లల లింగ నిష్పత్తిపై గ్రామ స్థాయిలో మహిళా సభలు, గ్రామ సభలు నిర్వహించనున్నట్టు తెలిపారు. జాతీయ బాలికల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేయనున్నట్టు తెలిపారు.

రూ.2 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో సుమారు రూ.2 కోట్ల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పతల్ నియోజవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. పేదలకు విద్య వైద్యం లాంటి సమస్యలు ఉంటే నా వంతు సహకరిస్తానని చెప్పారు. కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. డివిజన్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు, డివిజన్ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని పేర్కొన్నారు. అంతకుముందు తిరుమలానగర్, హెచ్‌బీ కాలనీ ఫేజ్-1, మంగాపురం వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ చారి, వాటర్ వర్క్స్ వేణుగోపాల్, బీఆర్ఎస్ నాయకులు, సంక్షేమ సంఘ నాయకులు, ఆయా కాలనీల నాయకులు, గుమ్మడి జంపాల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, ప్రతాపరెడ్డి, అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో వేమన పద్యాల పోటీలు



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో సౌత్ కమలానగర్ ఎన్వీ భాస్కర్‌రావు భవన్ ప్రాంగణంలో ప్రముఖ ప్రజాకవి వేమన జయంతి సందర్భంగా శుక్రవారం వేమన పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ఎస్ఆర్‌డీజీ స్కూల్, చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. 40 మంది విద్యార్థులు వేమన పద్యాలు ఆలపించారు. స్ఫూర్తి గ్రూప్ సభ్యులు 20 మంది వేమన పద్యాలను వినిపించారు. విద్యార్థులకు నాగయ్య, రుక్కయ్య, భాస్కర్ రావు, శ్రీమన్నారాయణ, జయరాజ్, ప్రసాద్ బాబు, ఏఆర్‌వి ప్రసాద్, శారద, శివరామకృష్ణ, ప్రసాద్ బాబు, థామస్, భాస్కరరావు, ఆచార్యులు, లక్ష్మయ్యలు బహుమతులు ప్రదానం చేశారు. ఆయన పాఠశాలల నుంచి వచ్చిన ఉపాధ్యాయులకు పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి గొడుగు యాదగిరిరావు అధ్యక్షత వహించారు. అంతకుముందు సామాజిక ఉద్యమ నేత జయరాజు వేమన విశిష్టతను, ఆయన పద్యాలను చదివి ప్రారంభించారు. ప్రారంభ సూచికగా వేమన చిత్రపటానికి జయరాజు, శారద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు రుక్కయ్య, శ్రీనివాసరావు, ఉన్నికృష్ణన్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, బంగారు నర్సింగ్ రావు, గౌసియా, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువులోని గుర్రపు డెక్కను ఎఫ్‌టీసీ యంత్రంతో తొలగింపు పనులను కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ శుక్రవారం ప్రారంభించారు. గుర్రపు డెక్కతో దోమలు మళ్లీ విజృంభించడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ప్రజలు కార్పొరేటర్ దృష్టి తీసుకెళ్లారు. దీంతో కార్పొరేటర్ గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు చేపట్టారు. ఈ సమస్య పరిష్కారానికి ఎంటమాలజీ సిబ్బంది కృషి చేస్తుంటే పైన ఉన్న చెరువుల నుంచి విపరీతంగా గుర్రపు డెక్క వచ్చి చెరువులో చేరుతోందని స్థానికులు కార్పొరేటర్‌కు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యంరెడ్డి, విఠల్ యాదవ్, సాయిజన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, మక్బూల్, నరసింహారావు, ఎంటమాలజీ సూపర్‌వైజర్ నరసింహ, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



- సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత
- ఎంఈవోకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-ఘట్కేసర్

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత అన్నారు. ఐదు నెలలుగా పెండింగ్ వేతనాలు రాకపోవడంతో అప్పుల భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఘట్‌కేసర్ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జావా బిల్లులు రాలేదన్నారు. ప్రభుత్వం కోడి గుడ్డు కోసం రూ.5 ఇస్తే కిరాణషాపులో రూ.7కు కొనాల్సి వస్తుందన్నారు. దీంతో కార్మికులు అప్పులు చేసి కూరగాయలు, నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి పిల్లలకు వంట చేసి పెడుతున్నారని చెప్పారు. బిల్లులు సకాలంలో రాక అప్పులతో కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారిందని వాపోయారు. పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులు రాకపోవడంతో సంక్రాంతి పండుగకు పిండి వంటలు చేసుకోలేని దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిందన్నారు. కొత్త ప్రభుత్వం తక్షణమే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని, పెరిగిన ధరలకనుగుణంగా కోడి గుడ్డుకు రూ.7 చెల్లించాలని ఆమె కోరారు. జీవో నెంబర్ 8 ప్రకారం వేతనాలు ఏరియర్స్‌తో చెల్లించాలని, అక్షయపాత్ర వంటి స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజనాన్ని అప్పగించవద్దని కోరారు. గుడ్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్మికులకు గుర్తింపు కార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.పుష్ప, ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలు ప్రేమలత, భాగ్య, కవిత జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు అన్ని రకాల చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ముఖ్య ఎన్నికల అధికారులతో కలిసి ఆయా ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఈఆర్వోలతో కలిసి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచనలు, సలహాల ప్రకారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికార యంత్రాంగం ఎన్నికలకు సిద్ధంగా ఉందని, ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ విషయంలో ఇప్పటి నుంచే అధికారులకు అవసరమైన సూచనలు చేశామని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ఫారం 6,7,8 లను ఈనెల 22వ తేదీ వరకు పూర్తి చేస్తామని వివరించారు. పోస్టల్ బ్యాలెట్‌ను కూడా జిల్లాలోని పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు కలుపుకుని పూర్తిస్థాయిలో అందజేసేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకుని అధికారుల ద్వారా అందజేస్తామని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ఈనెల 20, 21వ తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, అందులో 18 ఏండ్లు నిండిన యువతీ,యువకులను ఓటర్లుగా నమోదు చేయడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు సజావుగా జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుని అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ పీడీ పద్మజారాణి
- గోధుమకుంటలో నర్సరీ పరిశీలన



నవతెలంగాణ-కీసర

నర్సరీలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పీడీ పద్మజారాణి అన్నారు. శుక్రవారం గోధుమకుంట గ్రామంలోని నర్సరీని శుక్రవారం పరిశీలించారు. నర్సరీలో ఏర్పాటు చేసిన పువ్వులు, పండ్ల మొక్కల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బి.సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కులు సాధ్యం



- రజక సంఘం రాష్ట్ర చైర్మెన్ బస్వరాజు శంకర్

నవతెలంగాణ-శామీర్‌పేట

ఐక్యతతో పోరాడితేనే మన హక్కులు సాధించుకోవచ్చని రజక సంఘం రాష్ట్ర నూతన చైర్మెన్ బస్వరాజు శంకర్ అన్నారు. మేడ్చల్ జిల్లా, శామీర్‌పేట మండల కేంద్రంలో శుక్రవారం రాష్ట్ర రజక సంఘం సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం లో రజక సంఘం రాష్ట్ర చైర్మెన్‌గా బస్వరాజు శంకర్‌ను పార్టీలకు అతీతంగా ఏకగ్రీవం గా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక సంఘం హక్కుల సాధనకు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ చైర్మెన్ ఆకరాజ్ శ్రీనివాస్, కొన్నే సంపత్, బర్లపాటి జయరాం, కోట్ల శ్రీనివాస్, దుబ్బాక రమేష్, కుమార స్వామి, కనకయ్య, జూపల్లి సాయిలు, జూపల్లి రవి, పంజాగారి ఆంజనేయులు, పోతురాజ్ రాములు, పూసల సంపత్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగ విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని వికలాంగ విద్యార్థులకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31వ తేదీ వరకు గడువును పొడిగించినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళా, శిశు, వికలాంగుల, వృయోవృద్ధుల సంక్షేమ అధికారి కృష్ణారెడ్డి తెలిపారు. అర్హత గల వికలాంగ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. https;/tsobmms.cgg.Gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

బీజేపీ మల్కాజిగిరి పదాధికారులతో సమావేశం



నవతెలంగాణ-మేడ్చల్

మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలో వచ్చే లోకసభ ఎన్నికలలో కాషాయం జెండా ఎగరడం ఖాయమని గుడ్లపోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్ హంసరాణి కృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం కాప్రాలో మల్కాజ్‌గిరి పార్లమెంటు బీజేపీ పదాధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ ఎన్నికల ఇన్‌చార్జి, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలు ప్రధాని మోడీ పాలనకు బ్రహ్మారథం పట్టబోతున్నారని అన్నారు. మల్కాజ్‌గిరిలో బీజేపీ అభ్యర్థికి గెలుపునకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, జాతీయ నాయకులు మురళీధర్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గౌరారం జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గోధుమకుంట మీదుగా బస్సును నడపండి

- కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్‌ను కలిసి వినతిపత్రం అందజేసిన వంగేటి పర్వత్‌రెడ్డి



నవతెలంగాణ-కీసర

గోధుమకుంట గ్రామం మీదుగా ఆర్టీసీ బస్సును నడపాలని కుషాయిగూడ డిపో మేనేజర్ చంద్రకాంత్‌ను కాంగ్రెస్ నాయకుడు వంగేటి పర్వత్‌రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. గోధుమకుంట గ్రామానికి ఉదయం 8 గంటలకు వచ్చే బస్సు ఇంతకుముందు కీసర వరకు వెళ్లి గోధుమకుంట మీదుగా సికింద్రాబాద్ వెళ్లేదని డిపో మేనేజర్‌కు తెలిపారు. గత కొన్ని రోజులు నుంచి కీసర నుంచి అంకిరెడ్డిపల్లికి వరకు పొడిగించారని పేర్కొన్నారు. దీంతో అంకిరెడ్డిపల్లి నుంచి గోధుమకుంట గ్రామానికి వచ్చే సరికి బస్సు నిండడంతో విద్యార్థులకు, వృద్ధులకు, ప్రజలకు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని డిపో మేనేజర్‌కు వివరించారు. గతంలో నడిచిన విధంగా ప్రస్తుతం నడిపించాలని కోరారు. ఇందుకు మేనేజర్ సానుకూలంగా స్పందించారని వంగేటి పర్వత్ రెడ్డి తెలిపారు.

సంస్కృతి కళాశాలలో విదేశీ విద్యపై కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల, టెక్నాలజీ విదేశీ విద్యపై కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ కోసం వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ సెషన్‌తో శుక్రవారం కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. క్యాంపస్‌లో ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కోసం అంకితమైన కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ తమ సహకారాన్ని ప్రకటించినట్టు సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా యూఎస్ఏలోని ఒరెగాన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి మార్కెటింగ్ రిక్రూట్‌మెంట్ మేనేజర్ ఫారిన్ డెలిగేట్ నస్పానామ్, సీఈవో నిరూపమా దాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి అవసరమైన ముందస్తు సమగ్ర జ్ఞానాన్ని అందించేందుకు ఇది ఎంతగానో తోడ్పడనుందన్నారు. అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడం, చేరికలు, మెరిట్ ఆధారిత అవకాశాలను పెంపొందించడానికి వాల్మీకి ఫారిన్ ఎడ్యుకేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్స్ డైరెక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్ రెడ్డి, సంస్కృతి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ఉదయకిరణ్, ట్రెనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ నీలం సింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

బోడుప్పల్‌కు చేరిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని బోడుప్పల్ ప్రాంతంలో ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, భారత ప్రభుత్వం డిప్యూటీ సెక్రెటరీ జి.ఎ.రఘువంశీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ యాత్ర సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేరుతుందన్నారు. ముఖ్యంగా పీఎం ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీఏ, వడ్డీ లేని రుణాలు, వ్యవసాయ సంబంధిత పథకాలపై ఈ ఆడియో విజువల్ వ్యాన్‌లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో ఈ యాత్ర ఈ నెల 26వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు 100 శాతం అందజేయడమే ఈ సంకల్ప్ యాత్ర ముఖ్య ఉద్దేశం అన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్, పీఎం ఉజ్వల యోజన, పీఎం గరీబ్ కల్యాణ్ యోజన వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు చేరువ చేయడం, అవగాహన కల్పించడంపై ఈ యాత్ర దృష్టి సారిస్తుందని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మున్సిపాల్టీలు, జీహెచ్ఎంసీ ప్రాంతాల్లో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి మాట్లాడుతూ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున ఆరోగ్య శిబిరాల్లో ఏర్పాటు చేసి కొన్ని కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆయుష్మాన్ భారత్ - ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన, క్షయవ్యాధి, టీబీ కోసం రోగుల స్క్రీనింగ్ లక్షణాల కోసం స్క్రీనింగ్, కఫం పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. ప్రధాన మంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్, టీబీతో బాధపడుతున్న రోగుల కోసం నిక్షయ్ మిత్రస్ నుంచి సహాయం పొందడం కోసం సమ్మతి తీసుకోబడిందని తెలిపారు. నిక్షయ్ పోషణ్ యోజన కింద, ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా టీబీ రోగులకు ద్రవ్య సహాయం అందించనున్నట్టు తెలిపారు. నాన్-కమ్యూనికేబుల్ డిసీజెస్, హైపర్‌టెన్షన్, డయాబెటిస్ కోసం అర్హులైన జనాభా స్క్రీనింగ్ చేయడం జరుగుతోందని, పాజిటివ్‌గా అనుమానించబడిన కేసులను మందులు అందించబడుతాయి లేదా ఉన్నత కేంద్రాలకు సిఫార్సు చేస్తారని తెలిపారు.

గృహిణి ఆత్మహత్య కేసులో భర్తకు 13 ఏండ్ల జైలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వరకట్న వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న గృహిణికి సంబంధించిన కేసులో ఆమె భర్తకు, అత్తకు మల్కాజిగిరి జిల్లా కోర్టు గురువారం 13 ఏండ్ల జైలు శిక్ష విధించింది. నేరేడ్‌మెట్ డీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. జీడిమెట్లకు చెందిన ముత్తయ్య మూడో కుమార్తె కవిత (26)ను భగత్ సింగ్ నగర్‌లో ఉంటున్న కొండా గౌరీ శంకర్ (30)కు ఇచ్చి 2014లో వివాహం చేశారు. అయితే అత్తింటి వేధింపులతో 2016 ఏప్రిల్‌లో కవిత ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.

ఈ కేసులో ఆమె భర్త, అత్తకు జిల్లా జడ్జి మధుసూదన్‌రావు 13 ఏండ్ల జైలు శిక్ష ఖరారు చేశారు.

ప్రభుత్వ విద్యా వ్యవస్థ పటిష్టతకు చొరవ చూపాలి

- ఎంవీ ఫౌండేషన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు పోస్టుకార్డు క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టినట్టు ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్.వెంకట్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 33 వేల ప్రభుత్వ పాఠశాలలు, 982 గురుకులాలు, 475 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయన్నారు. అందులో బోధన సిబ్బంది, తరగతి గదులు, మౌలిక వసతుల కొరత ఉందని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ నివేదిక ప్రకారం దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో తెలంగాణ 35వ స్థానంలో ఉందన్నారు. అనంతరం పోస్టుకార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓ విద్యార్థి సీఎం రేవంత్‌రెడ్డికి రాసిన ఉత్తరాన్ని చదివి వినిపించారు. అందులో మరుగుదొడ్లు లేక మలమూత్ర విసర్జనకు పొదల్లోకి వెళ్లే పరిస్థితి దాపురించి ఉంది. మా సమస్యను పరిష్కరిస్తారని ఆశతో రాస్తున్న సార్.. అంటూ ఆ లేఖలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో డయల్ యువర్ విలేజ్ సంస్థ ప్రతినిధి సురేశ్ గుప్తా, చైల్డ్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ ప్రతినిధి సీహెచ్ లక్ష్మీనారాయణ, మదర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కె. సాయిలక్ష్మీ సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ గుర్తించిన ప్రదేశాలలోనే డంపింగ్ చేయాలి

- కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

భవన నిర్మాణ వ్యర్థాలను జీహెచ్ఎంసీ గుర్తించిన ప్రదేశాలలోనే డంపింగ్ చేయాలని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను యూజర్ చార్జీలు చెల్లించకుండా ఉండటానికి ప్రయివేటు ట్రక్కుల వారు అక్రమంగా వివిధ ప్రదేశాలలో రోడ్డు ప్రక్కల డంపింగ్ చేస్తున్నారన్నారు. రోడ్డు పక్కన భవన వ్యర్థాలు డంపింగ్ చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. జీహెచ్ఎంసీ గుర్తించిన ప్రదేశాలలోనే వ్యర్థాలను డంపింగ్ చేయాలని, లేని పక్షంలో వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. భవన నిర్మాణ, కూల్చిన వ్యర్థాలను షాపూర్‌నగర్ సబ్ స్టేషన్, షాపూర్ పైపులైన్ రోడ్డులలో డంపింగ్ చేయాలని తెలిపారు. పూర్తి వివరాలకు మూసాపేట, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, గాజులరామారం, లక్ష్మారెడ్డి 8374478220కు, ఆల్వాల్ శశివర్ధన్ రెడ్డి 8712604625 లకు సంప్రదించాలని కోరారు.



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌముడు, రాజకీయ దురంధరుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి పురస్కరించుకొని ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు మధు ఆధ్వర్యంలో గురువారం వసంత్ నగర్ కాలనీ బస్ స్టాప్ యందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఎన్టీయూ సర్కిల్ , నిజాంపేట్ రోడ్డు పేర్లను ఎన్టీఆర్ సర్కిల్, ఎన్టీఆర్ మార్గ్‌గా మార్చే విధంగా తన వంతు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో పొందుపరిచే విధంగా కృషి చేస్తానన్నారు. అ ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఎన్టీఆర్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు మధు, గోపి, ఉమా, సత్తార్ , ప్రభాకర్ , సాంబశివరావు , వివిధ కాలనీ నుంచి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటా



- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సంక్షేమ సంఘాల నాయకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను కలిసి సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియ జేస్తూ పలు శుభకార్యాలకు ఆహ్వానించడంతో పాటు కాలనీల్లో నెల కొని ఉన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

కుత్బుల్లాపూర్: సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని గంపల బస్తీ, రాం రెడ్డి నగర్, డిపి. కాలనీ, ఎస్.ఆర్. నాయక్ నగర్, అపురూప కాలనీ, మోడీ బిల్డర్స్, జనప్రియ సాయి నెస్ట్ అపార్ట్‌మెంట్ నందు కృతజ్ఞత యాత్రలో భాగంగా 8వ రోజు శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద పర్యటించి ప్రజకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజల నుంచి వినతి పత్రాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ అభివృద్ధికి మరోసారి పట్టం కడుతూ అఖండ మెజారిటీని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం ఋణపడి ఉంటానన్నారు. ఇంతటి అఖండ విజయంతో నాపై మరింత భాధ్యత పెరిగిందని, మీరు అందించిన ఈ గెలుపుతో రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో- ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, మాజీ కౌన్సిలర్ రంగారావు, సీనియర్ నాయకులు ఎం.ఎస్.వాసు, గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద లెనిన్ నగర్ బాపూజీ హై స్కూల్ నూతన సంవత్సర క్యాలెండర్ 2024 ను శుక్రవారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ హజరత్ అలీ, ప్రిన్సిపాల్ సయ్యద్ ముంతాజ్ అలి, సీనియర్ నాయకులు నర్సింగ్, పృధ్వి తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్ ఆవిష్కరణ

- మహిళలను వేధించే నిందితుల ప్రవర్తన మీద ఆరు నెలల ప్రత్యేక నిఘా
- రాచకొండ సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నారు. ఆకతాయిలు, పోకిరాల ఆగడాలను అరికట్టేందుకు మరో అడుగు ముందుకేశారు. మహిళలను లైంగిక వేధింపులకు గురిచేసినా, ఈవ్ టీజింగ్‌కు పాల్పడి పోలీసులకు చిక్కిన వారిపై ఆరు నెలలపై నిఘా ఉంచేవిధంగా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా శుక్రవారం రాచకొండ పోలీస్ కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు చేతుల మీదుగా 'మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్' ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను లైంగిక వేధింపులకు గురి చేసిన నిందితుల నుండి బాధితులకు తదుపరి కక్షపూరిత వేధింపులు, దాడులు వంటివి చేయకుండా ఉండేందుకు వారి ప్రవర్తనతోపాటు వారి రోజువారీ కార్యకలాపాలపై నిఘా ఉంచుతామన్నారు. ఇందులో భాగంగానే 'మహిళా సంరక్షణ నిఘా రిజిస్టర్' ప్రారంభించామని, నిందితులపై ఆరు నెలల పాటు ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఈ రిజిస్టర్ ద్వారా గతంలో లైంగిక నేరాలకు పాల్పడిన నేరస్తులు మళ్లీ అలాంటి నేరాలకు, లేదా ఇతర నేరాలకు పాల్పడకుండా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత పోలీసు స్టేషన్ హౌస్ అధికారి లేదా సెక్టార్ ఎస్ఐల ఆధ్వర్యంలో ఈ రిజిస్టర్ రహస్యంగా నిర్వహిస్తారని కమిషనర్ పేర్కొన్నారు. బాధితులకు లేదా వారి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం సేకరిస్తారని, అవసరమైతే వ్యక్తిగతంగా వెళ్లి సమాచారం సేకరిస్తారని తెలిపారు. బాధితులకు అవసరమైన భద్రతా తోడ్పాటు అందిస్తామన్నారు. రాచకొండ పరిధిలో మహిళలు, చిన్నారుల భద్రత కోసం అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, షీ టీమ్స్ ద్వారా డెకాయ్ ఆపరేషన్లు, ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సీపీ తెలిపారు. మహిళల పట్ల నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ వెంకటేశంతోపాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో ఈ నెల 20, 21వ తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆ దిశగా అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది ఓటు హక్కు ప్రాధాన్యతను వివరిస్తూ 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు తప్పనిసరి ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చొరవ చూపాలన్నారు. ఓటరు నమోదుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా సవరణ గురించి చేసిన షెడ్యూల్లో ఈ స్పెషల్ క్యాంపెయిన్ దే నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) పోలింగ్ కేంద్రాల్లో ముసాయిదా ఓటరు జాబితా సంబంధిత ఫారం (6, 8) లతో ఈ రెండు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఓటర్ నమోదుకు, ఒక పోలింగ్ కేంద్రం నుంచి మరొక పోలింగ్ కేంద్రానికి మార్పు, సవరణలు ఇతర అభ్యంతరాలపై దరఖాస్తులు స్వీకరిస్తారని వివరించారు. ఈ అవకాశాన్ని 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గౌతమ్ కోరారు.

దశల వారీగా సమస్యల పరిష్కారం



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ప్రశాంత్ నగర్ కాలనీలో సమస్యలను దశల వారీగా పరిష్కారం చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన, అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ లో పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంత్ నగర్ కాలనీలో డ్రయినేజీ, పురాతన పైపులైను ఆధునికరించాలని, పార్కును అభివృద్ధి పరచాలని స్థానికులు కోరారు. అదే విధంగా గణేష్ మండపం నిర్మాణం చేపట్టాలని, కొత్త చెరువులో గుర్రపు డెక్కను తొలగించాలని, ప్రశాంత్ నగర్ ప్రధాన రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో ఉన్న సమస్యలన్ని పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం సాంబయ్య, మేనేజర్ మల్లికార్జున్, ఏఈ లక్ష్మీ, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్రావు, శ్రీనివాస్, ప్రభాకర్, రాము, శ్వేత పాల్గొన్నారు.

కబ్జా చేసే వారిపై చర్యలు తీసుకోవాలి



- కబ్జాలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కోర్టు పత్రాలంటూ కబ్జాలు చేసే కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, కబ్జాల పర్వంపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లేకపోవడంతో ఆర్ఐ, రేణుకకు సీపీఐ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ పరిధిలోని గాజుల రామరం, సురారం, జగద్గిరిగుట్ట ప్రాంతాలలో కొద్ది మంది కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు గతంలో ప్రభుత్వ భూమిని ప్రయివేటు భూమిగా చూపించి ఎకరాల కొద్దీ కబ్జాచేశారన్నారు. అది సరిపోదని మరొకసారి కోర్టు తీర్పు, ధ్రువ పత్రాల పేరుతో కబ్జాచేస్తున్నారని అటువంటి వారిని వదలకుండా కఠినంగా శిక్షించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. సర్వే నెంబర్12,దేవేందర్ నగర్ డబుల్ బెడ్ రూం, 329,326,342 లలో కొత్తగా ఇండ్లు కట్టి కోర్టు ఆర్డర్ అంటూ కబ్జాచేస్తున్నారని వెంటనే కూల్చివేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గతంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడం వల్లే నేడు కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు బహిరంగంగా రెచ్చిపోతున్నారాని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు నిజానిజాలు తెలుసుకొని భూమిని కాపాడాలని కోరారు. కబ్జాదారులు కట్టడాల దగ్గర చదును చేసుకుంటూ కొద్దీ రోజుల్లో మళ్లీ నిర్మాణాలు చేస్తామని డబ్బులు ఇచ్చి మోసపోయిన వారిని ఇంకా మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. అక్కడక్కడా నిర్మాణాలకు సిద్ధం అవుతున్నారని వారిపై కఠినమైన చర్యలు తీసుకోకుండా పైపై చర్యలు తీసుకుంటే లాభం లేదన్నారు. తమకు రెవెన్యూ అధికారుల పై అనుమానం కలుగుతుందని ఆ అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. సర్వే బంధం చెరువు, కొత్త చెరువులో నిర్మాణాలు జరుగుతున్నాయని పత్రికలలో వచ్చినా, ప్రత్యక్షంగా అధికారుల చెప్పిన పట్టించుకోకపోవడం అన్యాయమని వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. లేనిపక్షంలో మరోసారి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.హరినాథ్ రావు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ఆకుబత్తిని ప్రవీణ్, మండల కోశాధికారి సదానంద, ఇమామ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేయాలి

- మంత్రి దామోదర రాజనర్సింహను కోరిన జగదీశ్వర్ గౌడ్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ను శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వీ.జగదీశ్వర్ గౌడ్ కలిశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర మంత్రిని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందేవిధంగా, ప్రభుత్వ దవాఖానల అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయక త్వంలో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారా, ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు పడిందని, మున్ముందు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆకాంక్షిస్తున్నామన్నారు.

గొలుసు దొంగను అరెస్ట్ చేసిన పోలీసులు



- డి ఐ వెంకటేశం

నవతెలంగాణ-కూకట్‌పల్లి

రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తి మెడలోని బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన ముగ్గురు స్నాచర్‌లలో ఒకరిని డీఐ వెంకటేశం ఆధ్వర్యంలో క్రైమ్ ఎస్సై ఇంద్రసెనా రెడ్డి, క్రైమ్ టీమ్ కలిసి అదుపులోకి తీసుకుని, రిమాండ్‌కు తరలించారు. కూకట్ పల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17న రాత్రి సుమారు 11 గంటల సమయంలో, శివచంద్ అనే వ్యక్తి భాగ్యనగర్ గాంధీ విగ్రహం దగ్గర నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు ఆటోలో వచ్చి అతని మెడలో ఉన్న బంగారు గొలుసు తెంపుకుని పారిపోయారు. ఈ ఘటన పై శివ చంద్ 18వ తేదీన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పై డిఐ వెంకటేశం అధ్వర్యంలో క్రైమ్ ఎస్సై ఇంద్రసేనా రెడ్డి, క్రైమ్ టీమ్ కలిసి దర్యాప్తు ప్రారంభించా రు. ముగ్గురు నిందితుల్లో ఒకరైన 22 ఏండ్ల షేక్ వరీస్ కూకట్ పల్లి ఎల్లమ్మ బండలో నివసిస్తూ ఓ షాపింగ్ మాల్‌లో గత ఐదు నెలలుగా పనిచేస్తున్నాడు.ఈ మేరకు నిందితుడి నుంచి బంగారు గొలుసు స్వాధీనపరుచుకుని అతన్ని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు. మిగతా ఇద్దరు స్నాచర్‌ల గురించి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు



- కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

రోడ్డు సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె డివిజన్ పరిధిలోని రేణుకా నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానికులను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీలో చాలా రోజుల నుంచి రోడ్డు సమస్య నెలకుందని స్థానికులు, కార్పొరేటర్‌కు తెలిపారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీ వాసులు తన దృష్టికి తీసుకు వచ్చిన రోడ్డు సమస్యను త్వరగా పూర్తి చేయాలని ఆమె, సంబంధిత అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ సాగర్, డివిజన్ అధ్యక్షులు ఓం ప్రకాష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖానను సందర్శించిన ప్రతినిధుల బృందం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డి నగర్ డివిజన్, గిరినగర్ ప్రాంతంలో అద్దె భవనంలో కొనసాగుతున్న పల్లె దవాఖాన పై ఈనెల 18న గురువారం నవతెలంగాణ దినపత్రికలో "పల్లె దవఖా నకు సుస్తీ" అనే కథనంపై ప్రచురించిన వార్తకు తెలం గాణ పౌర స్పందన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రాధేశ్యామ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు టి.సురేష్ కుమార్, ప్రతినిధుల బృందం స్పందించారు. అనంతరం భవ నాన్ని శుక్రవారం సందర్శించారు. ఏఎన్ఎం వైద్యురాలు ఎం.సత్యజ్యోతితో పాటు ఆశ వర్కర్లతో సంబంధిత శిథిలావస్థకు చేరిన భవనం గురించి వారు చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో ఆధునికరణ కొరకు త్వరలోనే సేవలందిస్తా మని వారికి హామీ ఇచ్చారు. తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో విద్య, వైద్య రంగాలకు సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో తమ సేవలు అందిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ఆశ వర్కర్లు నస్రీన్ ఉన్నిసా, అనురాధ, మల్లిక, రహీమా, స్థానిక బస్తీ సామాజిక కార్యకర్తలు రమ్మీ గౌడ్, శ్రీనివాస్ గుప్తా ఈ సందర్భంగా నవతెలంగాణ దిన పత్రికకు పల్లె దవాఖాన సిబ్బందితో పాటు స్థానికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-దుండిగల్

డిపిపల్లి11కె.వి సత్యం ఫీడర్ మరమ్మత్తుల, విద్యుత్ వైర్లుకి అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు గండిమైసమ్మ చౌరస్తా, శ్రీకృష్ణ నగర్ కాలనీ, నిరంజన్ రెడ్డి కాలనీ, పోచిరెడ్డి కాలనీ, విశాల్ మార్ట్ తదితర ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని డిపిపల్లి విద్యుత్ శాఖ ఏఈ సురేందర్ రెడ్డి తెలిపారు.

కేపీహెచ్‌బీ: విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపులో భాగంగా శనివారం 33/11 కేవి హెచ్ ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ నుంచి 11 కెవి వెస్టర్న్ హిల్స్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు భాగ్యనగర్ విద్యుత్ ఎఈ ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2: 30 గంటల నుంచి సాయంత్రం 4: 30 గంటల వరకు వెస్టర్న్ హిల్స్, విజేత సూపర్ మార్కెట్ వెనుక వైపు, అడ్డగుట్ట రోడ్ నెం 5 నుండి 10, ఐసీఐసీఐ బ్యాంక్ వెనుక వైపు గల ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని భాగ్యనగర్ విద్యుత్ ఎఈ తెలిపారు.

దుండిగల్: బొల్లారం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 33/11 కెవి మల్లంపేట్ విలేజ్ 11కె.వి ఫీడర్‌లో మరమ్మత్తుల, విద్యుత్ వైర్లుకి అడ్డంగా ఉన్న చెట్ల తొలగింపు కారణంగా శనివారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు హై-రైజ్ విల్లాస్, మల్లంపేట్ విలేజ్, డ్రీమ్ వ్యాలీ కాలనీ, ఆకాష్ లేఅవుట్, గ్రీన్ పార్క్, ఏపీఆర్ విల్లాస్, జీఎల్ఓసి భవన్ విల్లాస్ తదితర ప్రాంతాల లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ప్రజలు అంతరాయానికి సహకరించాలని బౌరంపేట విద్యుత్ శాఖ ఏఈ బి.సాయి కిరణ్ తెలిపారు.

వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని, వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు మండవ శ్రీనివాస్ గౌడ్, కరెస్పాండెంట్స్ సునీత, సిబ్బంది భాగస్వామ్యంతో వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ -2024 క్యాలెండర్‌ను శుక్రవారం విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఆశాజనక విద్యా సంవత్సరం ప్రారంభాన్ని సూచిస్తుంది అన్నారు. ఇందులో భాగంగా ప్రతి విద్యార్థికి కాలమానిక పట్టికను అందజేశారు. పూర్వ పాఠశాల విద్యార్థులు ఇంటర్, డిగ్రీ, రాష్ట్ర జాతీయ పరీక్షలలో ఉత్తమ విద్యార్థులుగా విద్యనభ్యసిస్తున్నారని, అందుకు తమ సంతోషిస్తున్నామని, వారి ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నానని ఆయన అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడానికి మా పాఠశాల ఎప్పుడు కృషి చేస్తుందని తెలిపారు.

పార్క్ చుట్టూ కంచె ఏర్పాటు చేస్తాం

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ నగర్ ఫేస్ 2 లో బతుకమ్మ పార్క్ పరిసరాలలో కంచె ఏర్పాటు చేయాలని డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. అట్టి స్థలంలో కొంతమంది ఆకతాయిలు, నిప్పు పెట్టడంతో చెట్లు కాలిపోయిన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్నారు. అర్బన్ హెచ్ఏ నాగరాణితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో గతంలో క్వారీ గుంత ఉండేదని, గుంతను పూడ్చి మూడువేల పైచిలుకు మొక్కలతో ఉద్యానవనంగా తీర్చిదిద్ది సుందరికరించారని గుర్తుచేశారు. ఈ మధ్య కాలంలో ఆకతాయిలు, గంజాయి బ్యాచ్‌లు మోహరించి ఉద్యనవనాన్ని పాడుచేస్తున్నారని తెలిపారు. కాబట్టి విషయాన్ని శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరేకపూడి గాంధీ, సంబంధిత అధికారుల దృష్టికి తెలుకువెళ్లి పరిష్కరిస్తానాని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, రామస్వామి, షకీల్ మున్నా, సలీమ్, భిక్షపతి, మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

పర్సును నిజాయితీగా అప్పగించిన ట్రాఫిక్ కానిస్టేబుల్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



ప్రయాణంలో కంగారులో పోగొట్టుకున్న నగదు కలిగిన పర్సును కానిస్టేబుల్ నిజాయితీగా తిరిగి వారికి అప్పగించాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కుషాయిగూడ సంజయ్ గాంధీ నగర్ కు చెందిన ప్రియాంక, రవీందర్ రెడ్డి భార్యా భర్తలు. శుక్రవారం ఉదయం తన పిల్లలతో కలిసి కుషాయిగూడ నుండి కేపీహెచ్‌బీకి క్యాబ్‌లో వెళుతున్న క్రమంలో నేరేడ్ మెట్ పరిధిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ సమీపంలో వాళ్ళ పాపకు వామిటింగ్ వస్తున్నదని రోడ్డు పక్కన కారు నిలి పారు. కొద్ది సేపు తర్వాత తిరిగి అక్కడి నుంచి వెళ్ళి పోయారు. ఆ కంగారులో వీరు తమ పర్స్ ను పోగొ ట్టుకున్నారు. ఆ సమ యంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న మల్కాజిగిరి ట్రాఫిక్ కానిస్టేబుల్ రాధాకృష్ణకు రోడ్డు పై పడిన ఆ పర్స్‌ను గమ నించాడు. వెంట నే ఎస్టేట్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్ కు,మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ కె.శివశంకర్ కు సమాచారం అందించి, ఆ పర్సును అప్పగించారు. వెంటనే ప్రమోద్ కుమార్ అందులో ఉన్న ఏటీఎం కార్డ్, ఇతర కార్డ్‌లను ఆధారంగా చేసుకుని బాధితుల అడ్రస్ తెలుసుకుని సమాచారం అందించారు. ప్రయాణంలో పోగొట్టుకున్న పర్స్ ని, దానిలో ఉన్న నగదు రూ. 5,100 లను వారికి అప్పగిం చారు. నిజాయితీ తో పోయిన పర్సును బాధి తులకు అందచేసిన కాని స్టేబుల్ రాధాకృష్ణను ఎస్టేట్ ఆఫీసర్ ప్రమోద్ కుమార్,మల్కాజిగిరి ట్రాఫిక్ సిఐ శివశంకర్ తో పాటు రాచకొండ పోలీసు కమిషనరేట్ ఆఫీస్‌లోని పలువురు అభినందించారు.

పెసరమెల్లి రత్నశేఖర్‌కు ఓయూ డాక్టరేట్ ప్రదానం

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ అండ్ఇంజనీరింగ్ (ఇన్ఫ ర్మాటిక్స్) విభాగంలో, అనురాగ్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పెసరమెల్లి.రత్న శేఖర్ డాక్టరేట్ పొందారని ఓయూ ప్రొఫెసర్స్ తెలిపారు. డాక్టర్.బి.సుజాత పర్యవేక్షణలో "ఫీచర్‌సెలెక్షన్ యూజింగ్ ఎవొల్యూషనరీ అల్గోరిథమ్స్ ఇన్‌బిగ్‌డేటా" అనే అంశంపై పరిశోధనకు పీహెచ్డీ డాక్టరేట్ లభించింది. ప్రొ.యం.వెంకట్‌దాస్, ప్రొ.యల్.సురేష్ కుమార్, పలువురు అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కుటుంబసభ్యులు అభినందించారు.

దశలవారీగా సమస్యలు పరిష్కారం

- కార్పొరేటర్ కొలుకుల జగన్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నెలకొని ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం డివిజన్ పరిధి షిరిడిహిల్స్‌లో సీసీ రోడ్డు పనులను ప్రారంభించి పలు సమస్యలపై స్థానికులతో కలిసి పాదయాత్ర చేశారు.స్థానికులు పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకతీతంగా ప్రజల సహా య సహకారాలతో సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెండింగ్ లో ఉన్న భూగర్భ డ్రయినేజీ, మంచినీటి పైప్‌లైన్, సీసీ రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు చుందూరు దాసు, స్థానిక నాయకులు కొండయ్య సాగర్,రామకృష్ణ సాగర్, ప్రభాకర్,శ్యామ్,రాజు, శోభనాయక్ పాల్గొన్నారు.

హామీల అమలుకు కృషి



- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్ నగర్‌లో మోడల్ కాలనీలో పూజిత అపార్టుమెంటలో వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టుమెంట్ ఎదుట ఉన్న జీహెచ్ఎంసీ స్థల ంలో ఉన్న పార్కును పలువురు స్థానికులతో కలిసి పరిశీ లించారు. పార్కును అభివృద్ధి చేసి విని యోగంలోకి తీసు కురావాలని, పుట్‌పాత్‌ను అభివృద్ధి చేయించాలని ఎమ్మె ల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అపార్టుమెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేస్తున్నట్లు తెలిపారు. ఈఎస్ఐ స్మశాన వాటికను పూర్తిస్థా యిలో అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసే పనులు చేపట్టామని, కేఎల్ఎన్ పార్క్‌లో కూడా వాకర్స్, యోగా కోసం వచ్చే వారికి కావాల్సిన సౌకర్యాలను కల్పిస్తూ ఎంతో అద్భుతంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్ రెడ్డి, పూజిత అపార్టుమెంట్ అధ్యక్షులు వీరారెడ్డి, శశిధర్ రెడ్డి, డీసీ జగన్, ఈఈ ఇందిర, జేఏస్‌టీ సాయి, బుచ్చిబాబు, డీఈ మోహన్, వాటర్ వర్క్స్ జీఎం హరి శంకర్, హార్టికల్చర్ డీడీ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అబ్దుల్ ఫహీం, శానిటేషన్ అధికారి రవి, వెటర్నరీ అధికారి ప్రతాప్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్ రెడ్డి, నాయకులు శేఖర్, సరాఫ్ సంతోష్, సురేష్ గౌడ్, పుష్పలత, జమీర్, సమి ఉల్లా, టి.శ్రీహరి ఆకుల హరికృష్ణ, కిషోర్, ఆరీఫ్ తదితరులు ఉన్నారు.

పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం



- సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్
- నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

పోరాటాల ద్వారానే ప్రజాసమస్యలు పరిష్కా రమవుతాయని, నియోజకవర్గంలో నెలకొన్న సమ స్యల పైన సీపీఐ ఆధ్వర్యంలో మరిన్ని బలమైన పోరాటా లకు శ్రేణులంతా సిద్ధం కావాలని సీపీఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ సూచించారు. సీపీఐ రూపొందించిన 2024 నూతన క్యాలెండర్‌ను శుక్రవారం సీతాఫల్‌మండి అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆవిష్కరిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజా సమస్యల పైన సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు కొనసాగించిందని, భవిష్యత్తులో కూడా ప్రజా సమస్యల పైన నిరంతర ఉద్యమిస్తూ పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసుకుంటూ ముందుకు సాగాలని 2024 సంవత్సరం ప్రజా ఉద్యమాలకు నాంది కావాలని ఆ దిశగా కార్యకర్తలంతా నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని ఉద్యమాలకు సిద్ధం కావాలని కార్య కర్తలను ఉద్దేశించి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీపీఐ నాయకులు ఉమార్ ఖాన్, కొమరెల్లి బాబు, కామ్రేడ్ సోమయ్య, పాకాల యాదగిరి, లతీఫ్, గౌరీ నాగరాజు, రాములు, లక్ష్మణ్, రషీద్ ఖదీర్ ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీల కులగణన చేపట్టాలి

- లింగంగౌడ్ జాజుల

నవతెలంగాణ-ఓయూ



తెలంగాణలో కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీని వాస్‌గౌడ్‌తో కలిసి రాష్ట్ర సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసి వినతి పత్రం అందించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో అత్యధికంగా బీసీ కులాల జనాభా ఉన్నా బీసీ కులాల లెక్కలు లేకపోవడం మూలంగా 56శాతం పైగా ఉన్నా బీసీలకు విద్యా,ఉద్యోగ,రాజకీయ రంగాలలో బీసీ రిజర్వేషన్లు జనాభా ప్రకారం దక్కడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీల సమగ్ర కులగణను చేపట్టి బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ నెలా ఖరులోగా రాష్ట్రంలో సర్పంచ్లకు పదవీ కాలం ముగుస్తున్నందున గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాల్సిన అనివార్యం ప్రభుత్వానికి ఏర్పడుతుంది బీసీ కులాలు లెక్కలు లేకుండా బీసీ రిజర్వేషన్లు పెంచకుండా గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా నష్టపోతారని, అందువల్ల బీసీ కులగణన వెంటనే నిర్వహించాలన్నారు.

మహిళలను స్వయం సేవకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం



- ధరణికోట సుయోధన్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రపంచ దేశాలు నైపుణ్యతే ప్రధాన అజెండా పనిచేస్తున్నాయని భారత దేశంలో మహిళలను స్వయం సేవకులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెగాసిస్టమ్ పని చేస్తుందని ధరణికోట సుయోధన్ అన్నారు. ఈ సం దర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ మహిళలు నైపుణ్యత అవకాశాలను అందిపుచ్చుకోవడానికి నిర్మాణ్ స్కిల్ సెంటర్‌నూ మైక్రోఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లోని మహిళలకు జీవనోపాధి అవకాశాలను కల్పించడం కోసం లీడ్ కౌన్సెల్,(ఇండియా ఇంటర్నేషనల్ కమర్షియల్ లా),గౌతం పర్చా, వైస్ ప్రెసిడెంట్ (అప్లికేషన్స్ డెవలప్‌మెంట్), నిర్మాణ్ లీడర్‌షిప్ (ఫౌండర్ అండ్ సీఈఓ మయూర్ పట్నాల, సహ-సీఓఓ,అనురాధలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిరుపేద వర్గాలకు చెందిన 52 మంది మహిళలకు కుట్టు యంత్రాలు, ఆధ్యా ధునిక పుకోపల్ ఇతర సామగ్రిని అందించారు. ఇది వారి జీవనోపాధి/ఆదాయ ఉత్పత్తిని మెరు గుపరుస్తుందని తెలిపారు. సహాయపడటానికి ఈడీపీ ఎంటర్ ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ (ప్రోగ్రామ్) యూనిట్ కూడా ప్రారంభించినట్లు వారు వివరించారు.

కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారికి పరామర్శ





నవతెలంగాణ-ఓయూ

రామ్‌రెడ్డినగర్‌లో ఇటీవల చిన్నారిపై కుక్క దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన సంఘటన చోటు చేసుకుంది వెంటనే చికిత్స నిమిత్తం యశోద ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే ఆస్పత్రిలో చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్, హబ్సిగూడ డివిజన్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

కుక్కల దాడిలో గాయపడ్డ చిన్నారిని శుక్రవారం హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ పరామర్శించారు. ఆమె స్థానిక కార్పొరేటర్ రాత్రి అధికారులతో మాట్లాడి వెంటనే కుక్కల బెడద లేకుండా చేయాలన్నారు. జీహెచ్ఎంసీ ఎఎంటహెచ్ డైరెక్టర్, డాక్టర్ జవి యానాయక్, డాక్టర్ రంజిత్, డిప్యూటీ డైరెక్టర్ వెటర్నరీ అధికార్లతో మాట్లాడి చిన్నారి కుటుంబ సభ్యులను పరా మర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

రక్తహీనత పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్

నవతెలంగాణ-సిటీబ్యూరో



ఎనిమిదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదు వుకునే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో ఎస్పీహెచ్‌వో, సంక్షేమశాఖ, విద్యాశాఖ, సంబంధిత అధికారులతో ఎనీమియా ముక్తి భారత్‌పై సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా అద నపు కలెక్టర్ మాట్లాడుతూ కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి సిద్ధంగా ఉంచామని, హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి వారికి తగిన చికి త్స అందిస్తామన్నారు. ఎనీ మియా ముక్తి భారత్ మంచి ప్రోగ్రామని, దీనిని విజ యవంతం చేయ డానికి అధికారులందరూ కృషి చేయాలని తెలిపారు. ఆర్‌బీఎస్‌కే టీంలుగా ఏర్పడి రక్త హీనతతో బాధపడు తున్న పిల్లలను గుర్తించి వారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. మైల్డ్, మోడ్రెట్, సీవియర్‌గా ఉన్న పిల్లలను గుర్తించి తగిన చికిత్స అందించాల్సిన అవసర ముందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటి,డీఐవో శ్రీకళ, వెనకబడిన తరగతుల సంక్షేమాధికారి ఆశన్న, ఇంటర్మీడియట్ విద్యాధికారి ఒడ్డెన్న, ఎస్పీహెచ్‌వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ్ నాయక్‌కు ఘన సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఓయూ వేదికగా ఎన్నో ఉద్యమాలకు నాయకత్వం వహించిన భారతమాత ముద్దుబిడ్డ బీజేపీ నాయకుడు డా.జె.కళ్యాణ్ నాయక్‌కి శుక్రవారం ఓయులో బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా సత్కరించారు. యూనివర్సిటీ మిత్రులతో కలిసి ఓయూ జేఏసీ నేత బీజేపీ నాయకులు బుల్లెట్ కృష్ణ నాయక్ ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో సురేష్ ఎస్.రవినాయక్ రాజు ముదిరాజ్ నాగేందర్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తకు నివాళులు



నవతెలంగాణ-ఓయూ

అనారోగ్యంతో మృతి చెందిన సీతాఫలమండీ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత శ్రీధర్ మృతి పట్ల సికింద్రాబాద్ ఎంఎల్‌ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. తెలం గాణా ఉద్యమంలో 2001 నుంచి పాల్గొని చురుకైన పాత్రను శ్రీధర్ నిర్వహించారని ఆయన సంతాపం తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని పద్మారావు గౌడ్ సందర్శించి నివాళులర్పించారు.

నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఓయూ

ఏజే ఓవర్సీస్ కన్సల్టెంట్స్ నూతన సంవత్సర డెయిరీని సికింద్రాబాద్ ఎంఎల్‌ఏ తీగుల్ల పద్మారావు శుక్రవారం సికింద్రాబాద్ ఆయన నివాసంలో ఆవిష్కరించారు.

బేగంపేట లైఫ్‌స్టైల్ భవనంలో అగ్నిప్రమాదం



నవతెలంగాణ-బంజారాహిల్స్


బేగంపేటలోని లైఫ్‌స్టైల్ భవనంలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. లైఫ్‌స్టైల్ మొదటి అంతస్థులోని దుకాణంలో మంటలు చెలరేగాయి. లోరియల్ సెలూన్‌లో సిలిండర్ లీక్ అయ్యి మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని భవనంలో ఉన్న వారిని ఖాళీ చేయించి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. ఈ ప్రమాదంలో ఎలాంటి నష్టం జరుగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.



శుక్రవారం ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్, నియోజకవర్గ ఎమ్మెల్యే (అభ్యర్థి), టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయరెడ్డి గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షిని, ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్ కుమార్‌గౌడిని మర్యాదపూర్వకం కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఆమెతో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్‌యాదవ్, బీమ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ముగిసిన ఈఎంఆర్సీ సెమినార్



- సాంకేతికతను అందించిపుచ్చుకోవాలి, విద్యార్థులు డిజిటల్ పాఠాలు చెప్పాలి
- యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం

నవతెలంగాణ-ఓయూ

డిజిటల్ ఎడ్యుకేషన్, మ్యాసివ్ ఓపెన్ ఆన్ లైన్ కోర్సెస్-ఆధునిక సాంకేతికత అనే అంశంపై ఎడ్యుకేషనల్ మల్టీ మీడియా రీసెర్చ్ సెంటర్, ఓయూ నిర్వహించిన రెండు రోజుల జాతీయ స్థాయి కార్యక్రమం శుక్రవారంతో విజయ వంతంగా ముగిసిందని యూజీసీ డీన్ ప్రొ.జి.మల్లేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ కళా శాలల్లో పని చేస్తున్న 220 మంది అధ్యాపకులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఆధునిక సాంకే తికత వినియోగించి డిజిటల్ పాఠాల తయారీ, ఓపెన్ ఆన్ లైన్ కోర్సులపై రెండు రోజుల పాటు అత్యున్నత విద్యా సంస్థల నుంచి వచ్చిన అధ్యాపకులు శిక్షణ ఇచ్చారు. ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం మాట్లాడుతూ. డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రతి అధ్యాపకుడిగా తప్పనిసరిగా మారిందని అన్నారు. ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుంటూ విద్యార్థులకు డిజిటల్, ఆన్‌లైన్ పాఠాలు అందించాలని సూచించారు. డిజిటలైజేషన్‌వల్ల టీచర్ల ఉద్యో గానికి ఎలాంటి ప్రమాదంలేదని అభిప్రాయపడ్డారు. డిజిటలైజేషన్ యుగానికి అనుగుణంగా మారలేని ఉపాధ్యా యుల ఉద్యోగానికి ఖచ్చితంగా ప్రమాదం ఏర్పడుతుందని మెరుగైన బోధనకు సాంకేతికత శక్తి ఉందని ఉపాధ్యా యులకు ఉద్బోధించారు.

ఈఎమ్మార్సీ చేపట్టిన కార్యక్రమాన్ని అధ్యా పకులు చక్కగా వినియోగించుకున్నారని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తు డిజిటల్‌అవసరాలను తీర్చేందుకు అధ్యాపకులు, విద్యార్థులకు ఈఎమ్మార్సీ వారధిగా ఉంటుందని డైరెక్టర్ పి.రఘుపతి అన్నారు. ఓయూ ఈఎమ్మార్సీ బృందం అధ్యాపకులకు డిజిటల్ పాఠాల రూపకల్పనలో తీసుకునే అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు సహ కరించిన సీఈసీ డైరెక్టర్ ప్రొ.జేబీనడ్డా, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా ముఖ్య కార్యదర్శి బుర్రా వెం కటేశం, ఓయు వీసీ ప్రొ.రవిందర్ యాదవ్, రిజిస్ట్రార్‌ప్రొ.పి.లక్ష్మినారా యణకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఓయూ పీఆర్ఓ ప్రొ.ప్యాట్రిక్ ఆంతోని వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

సూత్ర ప్రదర్శన షురూ

నవతెలంగాణ-బంజారాహిల్స్



నగరంలోని శుక్రవారం హైటెక్ సిటీలో మూడు రోజులు సూత్ర ప్రదర్శనను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు ఉమేష్ మాధ్యన్ తెలిపారు. శుక్రవారం ప్రముఖ మోడల్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సూత్ర చేనేతులకు అండగా ఉంటూ ప్రదర్శనల ద్వారా వారికి ప్రోత్సాహాన్ని అందిస్తూ నూతన అలంకారణలకు ప్రత్యేక ప్రాధాన్యతని ఇస్తూ ఈ ప్రదర్శనను ప్రారంభించినట్లు తెలిపారు.19 నుంచి 21 వరకు కొనసాగుతుందని, ఈ అవకాశాన్ని రెండు తెలుగు రాష్ట్ర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థి జనసమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

టీజేఎస్ పార్టీ ఆధ్వర్యంలో "విభజన హామీలు-కేంద్ర ప్రభుత్వం వివక్ష" అనే అంశంపై జరిగే రాష్ట్ర సదస్సు ఈ నెల 21వ తేదీన విజయవంతం చేయాలని కోరుతూ ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శుక్రవారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. కేంద్ర ప్రభుత్వ హామీలను వెంటనే అమలు చేయాలని, నియంత పాలనకు విముక్తి చేసిన ప్రజలకు సంబంధిత నాయకులు జేజేలు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా తేల్చాలని, ఉద్యోగ విభజనను చేసి తెలంగాణ ఉద్యోగులను వెనక్కి పంపాలని, పెండింగ్‌లో ఉన్న రాష్ట్ర స్థాయి సంస్థలను, ఆస్తులను విభజించాలన్నారు. రాష్ట్రంలో హార్టికల్చర్ యూనివర్శిటీని వెంటనే ఏర్పా టు చేయాలని, బయ్యారం ఉక్కు పరిశ్రమను, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తక్షణమే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌లతో మోక్ష గుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు విద్యార్థులు, మేధావులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో విజేయస్ రాష్ట్ర కార్యదర్శి 'మాలోత్ రవినాయక్, రాష్ట్ర నాయ కులు డప్పు గోపి, ఓయు అధ్యక్షులు రమేష్ యాదవ్,అంజి పీహెచ్డీ స్కాలర్, మల్లేష్, అఖిలేష్, జయప్రకాశ్ నారాయణ, ప్రశాంత్, విజయ్ పాల్గొన్నారు.

21న నెక్లెస్ రోడ్‌లో వాక్..పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బంజారాహిల్స్



జాతీయ బాలికల దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 21న నెక్లెస్ రోడ్‌లో చైల్డ్ రైట్స్ అండ్ యు (సీఆంవై) ఆధ్వర్యంలో వాక్‌ఫర్ ఎంపోహర్ పేరుతోవాక్‌ను నిర్వహిస్తున్నట్లు సిఆర్‌వై తెలుగు రాష్ట్రాల కన్వీనర్ చెన్నయ్య తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బ్రోచర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 7గంటలకు ప్రారంభమ య్యే ఈ వాక్‌ను షీటీం సీపీ షికాగోయల్ (ఐపీఎస్) ప్రారంభిస్తారన్నారు.

బాలికలకు మద్దతు ప్రకటించడం వారి భద్రత, సంరక్షణ, విద్యా పరిస్థితులను మెరుగుపర చాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ వాక్ సాగుతుందని తెలిపారు. విద్యతో బాలికలపై జరుగుతున్న వివిధ రకాల రుగ్మతులను తొలగించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు.

రెచ్చిపోతున్న సైబర్ నేరస్తులు

- డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్దిదారులకు వల



నవతెలంగాణ-సిటీబ్యూరో

రోజుకో తీరులో సైబర్ నేరస్తులు రెచ్చిపోతున్నారు. రుణాలిస్తామని కొందరు, ప్రభుత్వ వెబ్‌సైట్లను నకిలీ చేస్తున్న మరికొందరు సైబర్ నేరస్తులు అమాయకులను మోసం చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. తాజాగా జీహెచ్‌ఎంసీ పరిధిలో డబుల్ బెడ్‌రూం లబ్దిదారులను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. వెబ్‌సైట్లో డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారల డేటాను సేకరించి వారికి ఫోన్ చేస్తున్నట్లు తెలిసింది. నల్లా కనెక్షన్, కంరెంట్ మీటర్ల కోసం ఫోన్ పే చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం.



రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌ను శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహా రెడ్డి, కమిషనర్ సుమన్ రావులు మర్యాద పూర్వకంగా కలసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్దన్ రెడ్డి తదితరులు ఉన్నారు.
నవతెలంగాణ-బడంగ్‌పేట్

కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం

- మండలానికో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్
- నిరుద్యోగులకు భరోసా కల్పించే విధంగా ముందుకెళ్తాం
- ప్రతీ ఏడాది రెండు లక్షల మందికి శిక్షణ
- న్యాక్ చైర్మెన్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని న్యాక్ చైర్మెన్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం పేపర్లలో ఫోటోలు, టీవిల్లో స్టేట్మెంట్లతో ఆర్భాటాలు చేసింది తప్పితే ఎక్కడా నిజాల్ని వెల్లడించలేదన్నారు. శుక్రవారం హైటెక్స్‌లోని న్యాక్‌లో జరిగిన 45వ ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితోపాటు మంత్రి పాల్గొన్నారు. సుదీర్ఘంగా జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా కన్‌స్ట్రక్షన్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం, జిల్లాల్లో స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేయడం, న్యాక్ భూముల్ని కాపాడటం, నిరుద్యోగులకు ఉపాధికల్పనకు నిర్వహించాల్సిన కోర్సులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. గత ప్రభుత్వం తెలంగాణ నిరుద్యోగులను నిర్లక్ష్యం చేసి లక్షల మంది యువత జీవితాలతో ఆడుకుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రచారాలు ఎక్కువన్నారు. వారు చెప్పిన ఏ ఒక్కటి కార్యరూపం దాల్చలేదన్నారు. దుబాయ్‌కు చెందిన నాఫ్కో కంపెనీ న్యాక్‌తో (ఎంఓయూ) ఒప్పందం చేసుకొని ఫైర్ సేఫ్టీ ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేస్తుందని చెప్పి ప్రచారం చేసుకున్నారని తీరా చూస్తే అసలు ఆ కంపెనీ ఊసేలేదని న్యాక్ సిబ్బంది చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. ప్రతీ సంవత్సరం కనీసం రెండు మూడుసార్లు జరపాల్సిన న్యాక్ గవర్నింగ్ బాడీ సమావేశాల్ని గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కేవలం ఒక్కసారి మాత్రమే జరిపారని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో, మండలాల వారిగా నిరుద్యోగులకి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. నాణ్యమైన ట్రైనింగ్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని నిరుద్యోగులకు భరోసా కల్పించారు. న్యాక్‌కు సంబంధించిన భూముల్ని పొందిన కొన్ని సంస్థలు పూర్తిగా కమర్షియల్ కార్యకలపాలకు వినియోగిస్తూ న్యాక్ ఆదాయానికి పెద్దయెత్తున్న గండికొడుతున్నాయని వాటిని సరిచేస్తామని ఆయన తెలిపారు. సమావేశంలో ఆర్ అండ్ బీ ఎంప్లాయిస్ అసోసియేషన్, న్యాక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో న్యాక్ డైరెక్టర్ జనరల్ కే.భిక్షపతి, డైరెక్టర్ శాంతి శ్రీతోపాటు ఇతర డైరెక్టర్లు, అధికారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సమావేశంలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయాలు

- అన్ని పూర్వ జిల్లా కేంద్రాల్లో స్కీల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు, వాటి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రత్యేక శిక్షణ ఔ అందించాలని నిర్ణయం.
- నల్గొండ జిల్లాలో స్కీల్ డెవప్‌మెంట్ కేంద్రాల నిర్మాణానికి రూ.20కోట్లకు ప్రతిపాదన చేశారు.
- అన్ని జిల్లాలో న్యాక్ అభివృద్ధికి మరింత కృషి
- నెలకు నాలుగైదు సార్లయినా న్యాక్ ఎగ్జిక్యూటీవ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని మంత్రి ప్రతిపాదన చేశారు.
- హైదరాబాద్‌లోని న్యాక్ క్యాంపస్‌లో అంతర్జాతీయ నిర్మాణ నైపుణ్య విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదన
- మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేటలో గిరిజన నైపుణ్యాభివృద్ధికి రూ.10కోట్ల ప్రతిపాదన
- ప్రతిపాదిత విశ్వవిద్యాలయంలో డిజిటల్ నిర్మాణం, ప్రీ క్యాస్ట్‌తో పాటు ఇతర ఆధునాతన సాంకేతికతో ప్రాజెక్టుల నిర్వహణపై న్యాక్‌లో సరికొత్త కోర్సులు ప్రారంభించేందుకు ప్రతిపాదనలు చేశారు.

టీఎన్జీవో డైరీ, క్యాలెండర్ సన్నహాక సమావేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణోత్సవ సన్నహాక సమావేశం, ఉద్యోగుల సమస్యలపై శుక్రవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని (ముజీబ్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ఈనెల 24న జరిగే సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణలో ఉద్యోగుల అన్ని సమస్యలను ప్రభుత్వం, రాష్ట్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుకుందామని డాక్టర్ ముజీబ్ తెలిపారు. అనంతరం ముజీబ్‌కి స్వామి వివేకానంద సేవా పురస్కార్ అవార్డు -2024 లభించిన నేపథ్యంలో టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ జిల్లా యూనిట్ అధ్యక్షుడు, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్. రాజ్ కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.డేవిడ్, ట్రెజరర్ ప్రేమ్ కుమార్ వారి కార్యవర్గంతో కలిసి జిల్లా కార్యదర్శి విక్రమ్ కుమార్, ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర, ఈసీ మెంబర్లు, శ్రీధర్, ముఖీమ్, స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ ఉపాధ్యక్షులు బి. రవి, జాయింట్ సెక్రటరీలు ఇసాక్, జయంతి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫెరోజ్, ఈసీ ముజాహిద్, మోయిన్, ప్రియాదేవ్ఠాకూర్ సమక్షంలో ఆయనకు పూలబొకే అందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సభ్యులు సూర్య, రమేష్, అరుణ, శివ, , సుదర్శన్, కె.పి.అనురాధ, సచ్చిదానంద చారి, జి.రాజ్‌కుమార్ విజయలక్ష్మి, ప్రవీణా, కనీజ్ ఫాతీమా, రేణుక, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు గడువు పెంపు..

నవతెలంగాణ-హాయత్ నగర్

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మూడవ,ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లింపు జనవరి 23 వరకు పొడిగించినట్టు హయత్ నగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల అధ్యాయన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ ఈ శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ యూనివర్సిటీ ద్వితీయ, తృతీయ సంవత్సరం ట్యూషన్ ఫీజు ఈనెల 23 తేదీలోపు చెల్లించిన వారికే పరీక్ష ఫీజు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 తర్వాత ట్యూషన్ ఫీజు చెల్లించిన వారికి ఫిబ్రవరి లో జరిగే సెమిస్టర్ పరీక్షలు రాసే అవకాశం లేదన్నారు. విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి 23వ తేదీ లోపు ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని కోరారు .వివరాల కోసం స్టడీ సెంటర్ నెంబర్ 7382929771ను సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

నగర ప్రజలకు ప్రయాణం మరింత సులభతరం

- వోల్టా ఆధ్వర్యంలో సురక్షితమైన రైడ్ షేరింగ్

VOLTA
"Mein Khush,Mera Driver Khush"

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రయాణికులకు, హైదరాబాద్ నగర వాసులకు శుభవార్త. నగరంలో మీ ప్రయాణాన్ని మరింత సులభ తరం చేసేందుకు ప్రముఖ రైడ్ షేరింగ్ స్టార్టప్ సంస్థ వోల్టా త్వరలో మీ ముందుకు రానుంది. ప్రయాణికుల సౌకర్యమే ధ్యేయంగా, (జీరో పర్సెంట్ కమిషన్) డ్రైవర్లకు తక్షణ చెల్లింపులే లక్ష్యంతో హైదరాబాద్‌లో వోల్టా సేవల్ని ప్రారంభించనుంది. మార్కెట్‌లోని ఇతర రైడ్ షేరింగ్ సర్వీసుల కంటే భిన్నంగా వోల్టా సంస్థ కస్టమర్లను వారి గమ్య స్థానాలకు చేర్చే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు శశికాంత్ కనపర్తి మాట్లాడుతూ ప్రయాణికులకు ఉన్నతమైన సేవల్ని అందించే లక్ష్యంతో వోల్టాను పరిచయం చేయడం సంతోషంగా ఉందన్నారు. రైడ్ షేరింగ్ ఇండస్ట్రీలో జీరో పర్సెంట్ కమీషన్ ప్లాట్‌ఫారమ్‌ను తీసుకొచ్చామన్నారు. డ్రైవర్లు వారు సంపాదించే ప్రతీ రూపాయిని తక్షణమే పొందచొచ్చని తెలిపారు. కొన్ని రైడ్ షేరింగ్ సంస్థల నుంచి డ్రైవర్లు తరచు ఎదుర్కొనే అధిక కమిషన్ భారం, ఆలస్యంగా చెల్లించే చెల్లింపుల భారం నుంచి విముక్తి కలిగించడంతోపాటు వారికి తక్షణ చెల్లింపు పద్ధతిని ప్రవేశ పెడుతున్నామన్నారు. రైడ్ ఛార్జీలు ఎక్కువగా ఉన్నాయని, తక్కువ ఛార్జీలు చెల్లించేలా మరో రైడ్ కోసం ఎదురు చూసే పనిలేదన్నారు. వోల్టా యాప్ ద్వారా తక్కువ ధరకు సురక్షితంగా తమ గమ్య స్థానాలకు చేరుకోవచ్చని వోల్టా సీఈఓ రాజా విక్రమ్ తెలిపారు. ప్రయాణికుల భద్రత కోసం సెక్యూరిటీ ఫీచర్లు, నిరంతర వోల్టా రైడ్ షేరింగ్ సేవల్ని వినియోగించుకోవచ్చని, రద్దీగా ఉండే ఉదయం, సాయంత్రం సమయాల్లో ఎలాంటి అదనపు ఛార్జీలు విధించమన్నారు. వోల్టా యాప్ ఐఓఎస్, ఆండ్రాయిడ్ యాప్ స్టోర్‌లో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు.

నవతెలంగాణ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో



నవతెలంగాణ-సిటీబ్యూరో

నవతెలంగాణ దినపత్రిక నూతన క్యాలెండర్, డైరీని హైదరాబాద్ విద్యాశాఖాధికారిణి(డీఈవో) ఆర్.రోహిణీ శుక్రవారం టీఎన్జీవోస్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ యూనిట్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, జాయింట్ సెక్రటరీ జయంతి రెడ్డి, సూపరిటెండెంట్ జి.రాజ్‌కుమార్, డీఎస్‌వో ధర్మేందర్ రావ్, రాకేష్‌తో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా డీఈవో రోహిణి మాట్లాడుతూ ప్రజాసమస్యలను వెలికితీసి ప్రజలకు న్యాయం జరిగే వరకు నవతెలంగాణ దినపత్రిక నిరంతరం పనిచేయడం అభినందనీయమన్నారు. నవతెలంగాణ ప్రజల మన్ననలు పొందుతూ మరింత అభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు.



లార్డ్స్ కాలేజీ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-గండిపేట

ఉస్మానియా యూనివర్శిటీ ఇంటర్ కాలేజ్ జూడో ఛాంపియన్‌షిప్ పురుషుల కోసం లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ద్వారా ఈ నెల 18న లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ రూమ్‌లో నిర్వహించింది. ఈ టోర్నీలో 15 కళాశాలల నుంచి 80 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ఉస్మానియా యూనివర్శిటీ ఐసీటీ సెక్రటరీ డా. కె.కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలు, పతకాలను అందజేశారు. ఎంజెసిఇటి పీడీ యూసుఫుద్దీన్, ఐఎస్ఎల్ ఇసి పీడీ మహమ్మద్ అలీ, మహేష్ ఓయు, డాక్టర్ సిద్ధిక్, అన్వర్-ఉల్-ఉలూమ్ కళాశాల పీడీ అనిల్ కుమార్ కూడా హాజరయ్యారు. లార్డ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ పీడీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, హబీబ్ ఖాన్ మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

పతకాలు సాధించిన విజేతలు :

ఈ టోర్నమెంట్‌లో లార్డ్స్ కాలేజీ విద్యార్థులు పతకాల పంట పండించారు. ఒమర్ మొహమ్మద్ దయానీ, సోహైల్ యూసుఫ్ ఖాసింఖాన్ బంగారు పతకాలు సాధించారు. మహ్మద్ షఉబ్ ఉద్దీన్, అబ్దుల్ అజీజ్ రంజాన్ షేక్ అబు సయీద్, సయ్యద్ అలీలు వివిధ విభాగాల్లో వెండి పతకాలు సాధించారు. మహ్మద్ ముజమ్మిల్ సిల్వర్ మెడల్ సాధించాడు. ఓవరల్‌గా లార్డ్స్ కళాశాల చాంపియన్‌గా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం విద్యార్థులను అభినందించింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ కార్యదర్శి రిజ్వానా బేగం, ప్రిన్సిపాల్ డా. రవి కిషోర్ సింగ్, వైస్ ప్రిన్సిపాల్ డా. ఆజం పాషా ఖాద్రీ, డాక్టర్. శశి కరణ్ సర్, డా. షేక్ షెవాలి కూడా ఫిజికల్ డైరెక్టర్లుగా హాజరయ్యారు.

డాక్టర్ ముజీబ్‌కు స్వామి వివేకానంద సేవా పురస్కార్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేషనల్ యూత్ డే, స్వామి వివేకానంద జయంతి ముగింపు వేడుకల సందర్భంగా శుక్రవారం టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేనికు(ముజీబ్) స్వామి వివేకానంద సేవా పురస్కార్-2024 లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మెన్ ఎమ్మెల్సీ బండా ప్రకాష్ జ్యోతి ప్రజల్వన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీలు బండా ప్రకాష్, బొగ్గరపు దయానంద్, విశిష్ట అతిథి సినీ నటుడు, మాజీ మంత్రి డాక్టర్ బాబు మోహన్, తెలంగాణ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు రాజ్ నారాయణ సమక్షంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ముజీబ్‌కు బిరుదు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముజీబ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి వేడుకల సందర్భంగా తనకు బిరుదు ఇవ్వడం చాలా సంతోషమని, తన తల్లిదండ్రులకు, తనకు విద్య నేర్పిన ఉపాధ్యాయులకు, తన కుటుంబ సభ్యులకు, ఇతర పెద్దలకు శిరసు వంచి కృతజ్ఞతలు చెబుతున్నట్టు తెలిపారు.

ఫార్చ్యూన్ లాడ్జ్‌లో హైటెక్ వ్యభిచారం గుట్టురట్టు

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

అబిడ్స్‌లో హైటెక్ వ్యభిచారం గుట్టురట్టైంది. గత కొంతకాలంగా కలకత్తా, ఢిల్లీ తదితర రాష్ట్రాల నుంచి అమ్మాయిలను తీసుకువచ్చి గుట్టుగా వ్యభిచారం నిర్వహిస్తున్న ఫార్చ్యూన్ లాడ్జ్‌పై సెంట్రల్ జోన్ టాస్క్ ఫోర్స్‌దాడులు నిర్వహించారు. శుక్రవారం అబిడ్స్ ఇన్ స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం.. 16 మంది కలకత్తా అమ్మాయిలతో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు విశ్వసనీయంగా సమాచారం అందింది. ఈ మేరకు గురువారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి లాడ్జిపై దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో 16 మంది అమ్మాయిలు, ఆరుగురు విటులు, ఇద్దరు ఆర్గనైజర్లను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామన్నారు. వీరి వద్ద నుంచి సెల్ ఫోన్స్, రికార్డ్స్‌లను సీజ్ చేసి లాడ్జ్‌ను సీజ్ చేశామని తెలిపారు. లాడ్జ్ యజ మాని అఖిలేష్, మేనేజర్ రఘుపతి, పట్టుబడిన అమ్మాయిలతో పాటు నలుగురు విటులను అరెస్టు చేసి చంచల్ గూడా జైలుకు తరలించామని, లాడ్జ్ యాజమాన్యంపై పిడి యాక్ట్ నమోదు చేశామని తెలిపారు. ఇదిలా ఉండగా ఈ లాడ్జ్ సికింద్రాబాద్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుని ముఖ్య అనుచరుడిగా తెలిసింది. అన్ని కోణాల్లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారిస్తున్నట్టు సమాచారం.

'ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి'

- అఖిల భారత సంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ)



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అఖిల భారత సంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసీ) చైర్మెన్ కౌశల్ సమీర్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం కేకేసీ ప్రతినిధి బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌశల్ సమీర్ మాట్లాడుతూ కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రతి నెల ఆటో డ్రైవర్ కు రూ.12 వేలు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. బైక్ ట్యాక్సీవాలాను రద్దు చేయాలని, ట్రాన్స్‌పోర్టు వ్యవస్థలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇప్పటికే తమ సమస్యలపై పలుమార్లు మంత్రికి విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు. ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ట్రాన్స్ పోర్టు కమిషనర్‌కు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. మంత్రిని కలిసిన వారిలో కేకేసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, పలు ఆటో సంఘాల నాయకులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని చెల్లించాలి

తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు ఇచ్చే గౌరవ వేతనాన్ని వెంటనే చెల్లించాలని అధికారులను ఆదేశించాలని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని న్యాయ వ్యవస్థలోని జిల్లా కోర్టులు క్రింది కోర్టులు పీపీలుగా, జీపీలుగా ఏజీపీలుగా స్టాండింగ్ కౌన్సిల్‌గా సేవలందిస్తున్న న్యాయ వాదులకు గత సంవత్సరం 2022 నుండి సెప్టెంబర్ మాసం నుండి వారికి వచ్చే గౌరవ వేతనాన్ని ఇవ్వడం లేదు వెంటనే ముఖ్యమంత్రి స్పందించి గౌరవ వేతనాలు చెల్లించే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఓబీసీల హక్కుల కోసం పోరాడాలి

రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్



నవతెలంగాణ-అంబర్‌పేట:

ఓబీసీలకు కోసం నిరంతరం పోరాడి వారి సంక్షేమం కోసం కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షునిగా గంధ మల్ల ఆనంద్ గౌడ్ నియమించిన తర్వాత జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ని మర్యాదకపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీల సంక్షేమ పట్ల నిర్లక్ష్యం వహించింది అనేక వాగ్దానాలను చేసి మభ్యపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వంలో కాకుండా తమ మేనిఫెస్టోలో ప్రకటించినట్లు 20వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించి బీసీల సంక్షేమానికి వినియోగించాలన్నారు. బీసీ హాస్టల్లో గురుకులాలు సొంత భవనాలలో కాకుండా సరియైన సౌకర్యాలు లేని అద్దె భవనాలలో ఏర్పడ్డాయి వీటన్నిటి పైన సరియైన నిర్ణయాలు తీసుకోకపోతే బీజేపీ ఓబీసీ తరపున పోరాటాలు తప్పవని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, సంజయ్, గనేట మల్లేష్, ఈశ్వర్ ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల జీవనోపాధిపై మోడీ ప్రభుత్వం అనాగరిక దాడులు

- ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్ విజయవంతం చేయండి
- కార్మిక ఉద్యోగ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశం కోసం శ్రమిస్తున్న కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తున్నదని కార్మిక ఉద్యోగ సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ నాయ కులు అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో హైదరాబాద్ జిల్లా కార్మిక, ఉద్యోగ, కిసాన్ మోర్చా సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కమతం యాదగిరి (ఏఐటీయూసీ), ఎస్. కుమార్ (సి.ఐ.టి.యు), శివ బాబు (ఐ.ఎఫ్.టి.యు), కె. శ్రీనివాస్ (హెచ్.ఎం.ఎస్), అరుణ (ఐ.ఎఫ్.టి.యు), ఆంజనేయులు (ఏ.ఐ.యు.టి.యు.సి)ల అధ్యక్షతన శుక్రవారం జిల్లా సదస్సును నిర్వహించింది. సీఐటీయూ నగర కార్యదర్శి ఎం. వెంకటేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తుందని మండిపడ్డారు. 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసి 4 కోడ్ లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు ప్రధాని మోడీ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా మోసం చేశాడని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వ కండ్లు తెరిపించేందుకు కార్మికులు, రైతులు కలసి ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా పారిశ్రామిక సమ్మె గ్రామీణ బంద్ నిర్వహిస్తున్నామని తెలిపారు. సామాన్య ప్రజలు, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, కార్మికులు, రైతులు పెద్దఎత్తున పాల్గొని బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహ మాట్లాడుతూ ప్రజా ఆస్తులను దోచుకోవడంతోపాటు దేశ ప్రజలను దగా చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని మండిపడ్డారు. అన్ని ప్రభుత్వరంగ సంస్థలతోపాటు రక్షణ వంటి వ్యూహాత్మక రంగాన్ని ప్రయివేటీకరించడం తీవ్రమైన ఆందోళనలను కలిగిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా పారిశ్రామిక/గ్రామీణ బంద్‌కు కేంద్ర కార్మిక సంఘాల పిలుపునకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఈ సదస్సులో ఏఐటీయూసీ నేతలు బొడ్డుపల్లి కిషన్, సిహెచ్. జంగయ్య, కొంరెల్లి బాబు, కాశయ్య, ఐ.ఎఫ్.టి.యు నాయకురాలు అనురాధ, హెచ్‌ఎంఎస్ నాయకులు అంజాద్, ఐఎఫ్‌టీయూ నాయకులు జనార్ధన్, ప్రవీణ్, ఏ.ఐ.యు.టి.యు.సి నేత భరత్ తదితరులు పాల్గొన్నారు.

శిశుసంరక్షణ కేంద్రాల్లోని పిల్లలకు అవసరమైన సర్టిఫికెట్లు

22 నుంచి 27వరకు ప్రత్యేక క్యాంపెయిన్

మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని శిశు సంరక్షణ కేంద్రాల్లోని పిల్లలందరికీ అవసరమైన సర్టిఫికెట్లు త్వరగా జారీ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆరు కేంద్రాలు, ఎన్జీవోల ఆధ్వర్యంలోని 44 కేంద్రాల్లో మొత్తం 4వేలకు పైగా పిల్లలు ఉండగా.. వీరిలో చాలామందికి జనన, కుల, ఆధార్, సదరం, అర్ఫన్ సర్టిఫికెట్లు లేవన్నారు. ఈ సర్టిఫికెట్ల జారీకి ఈనెల 22 నుంచి 27 వరకు ప్రత్యేకంగా క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. చదువు, ఉద్యోగం పొందాలన్నా ఈ సర్టిఫికెట్‌లు అవసరమని, సర్టిఫికెట్లు లేకపోవడం వారికి పెద్ద అవరోధంగా ఉందన్నారు. వీరిలో చాలామందికి కుటుంబం లేనందువల్ల వారికి మనమే సర్టిఫికెట్ల జారీ చేయాలని, దీనికోసం అన్ని శాఖలు ఒక టీంగా ఏర్పడి సమన్వయంతో పనిచేసి సర్టిఫికెట్‌లు త్వరగా జారీ చేయాలన్నారు. ఈ సర్టిఫికెట్లు చాలా విలువైనవని.. దానిపై మనందరం దృష్టి కేంద్రీకరించి త్వరగా జారీ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ చెప్పారు. సర్టిఫికెట్ల జారీ కోసం మండలాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించాలని, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించి త్వరగా పూర్తయ్యేట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్, ఆర్డీవోలు సూర్యప్రకాష్, రవికుమార్, జిల్లా సంక్షేమాధికారి అక్కేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, బీసీహెచ్ఎస్ డాక్టర్ సునీత, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జానపద, గిరిజన కళల సంస్కృతి కళాఖండాల మ్యూజియం ఏర్పాటుకు కృషి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆద్య కళ మ్యూజియంకు తన వంతు కృషి చేస్తానని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరం, మొదటి అంతస్తులో 'జానపద, గిరిజన కళలు - సంస్కృతి అధ్యయనం- పరిరక్షణ ప్రొఫెసర్. జయధీర్ తిరుమలరావు ఆధ్వర్యంలో జానపద, గిరిజన కళలు, ఆద్య కళ సంపదన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యంగా పాల్గొని ప్రదర్శనలో ఉంచిన వివిధ కళాఖండాలను, జానపద గిరిజన ఉపయోగించే వస్తువులను, గ్రంథాలను, ఉపకరణాల ను పరిశీలించారు. గత ప్రభుత్వం జానపద సంపా దన కాపాడాల్సింది పోయి వాటిని పట్టించుకోలేద న్నారు. గిరిజన జీవన విధానంలో వాడిన వస్తువులు, అన్ని వర్గాల సాంస్కృతిక సంపద కాపాడాల్సిన అవసరం ఉంద న్నారు. తెలంగాణ వారసత్వ సంపదకు మ్యూజియం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. మ్యూజియం ఏర్పాటు చేసేందుకు సీఎం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి తన వంతు కృషి చేస్తానన్నారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టి కూడా తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర కళాఖండాలను, సాంస్కృతిక సంపదకు మ్యూజియం ఏర్పాటు చేసేం దుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆంధ్రజ్యోతి ఎడిటర్ డా.శ్రీనివాస్, ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు, సుధాకర్, సాలార్జంగ్ మ్యూజియం సాధన, కవులు కళాకారులు పాల్గొన్నారు.

'యువకులపై హోమో సెక్స్‌కు పాల్పడుతున్న వైద్యుడు జవ్వాద్ ఆలీఖాజాను కఠినంగా శిక్షించాలి'

- అధిక వరకట్నం తీసుకురావాలని వేధింపులు
- నాకు, నా పిల్లలకు న్యాయం చేయాలి
- అంజుమ్ బేగం
- సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ యువకులకు మాయ మాటలు చెప్పి లోబర్చుకుని హోమో సెక్స్‌కు పాల్పడుతున్న వైద్యుడిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని, కఠినంగా శిక్షించాలని బాధితురాలు, వైద్యుడి భార్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మౌలాలికి చెందిన బాధితురాలు, భార్య అంజుమ్ బేగం, ఆమె సోదరుడు రహీమతుల్లా, తల్లి నజ్మా ఉన్నీసాలతో కలిసి మాట్లాడారు. మౌలాలి, హెచ్‌బీ కాలనీకి చెందిన డాక్టర్ జవ్వాద్ ఆలీఖాజాతో 2014 లో తనకు వివాహం జరిగిందని, తమకు ఇద్దరూ పిల్లలు ఉన్నారని అంజుమ్ బేగం తెలిపారు. వివాహ సమయంలో తమ తల్లిదండ్రులు జవ్వాద్ ఆలీ ఖాజాకు కట్నకానుకల కింద రూ.25 లక్షల నగదు, 30 తులాల బంగారం ఇవ్వడం జరిగిందన్నారు. పుట్టింటి నుంచి అధిక వరకట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఫిబ్రవరి 20న తన భర్త ఇంట్లో ఉన్న సీసీ కెమెరాలను ఆపివేసి పారి పోయాడని, దీంతో తమ ఇంటి పై అంతస్తులో కిరాయికి ఉంటున్న విష్ణు వర్ధన్ రెడ్డి అనే విద్యార్థి తన భర్త గురించి అడగడం జరిగిందని, ఒక గంట తరువాత ఆ విద్యార్థి ఆత్మ హత్య చేసుకోవడంతో పాటు సుసైడ్ లేఖలో జావ్వాద్ ఆలీఖాజా తనను లైంగికంగా వేధింపులకు పాల్పడ్డారని పేర్కొనడం జరిగిందన్నారు. కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా జవ్వాద్ ఆలీఖాజా తనకు ఉన్న పరిచయాలతో పోలీసులతో కుమ్మక్కై పరారు అయ్యారని ఆమె ఆరోపించారు. వైద్య వృత్తిలో ఉంటూ యువతను లక్ష్యంగా పెట్టుకుని హోమో సెక్స్‌కు పాల్పడుతున్న జవ్వాద్ ఆలీఖాజాపై ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసిశిక్షించి, న్యాయం చేయాలని ఆమె సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

డ్రగ్స్‌కు బానిసలై.. సరఫరా దారుల్లా అవతారం



- అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టురట్టు
- నలుగురు నిందితుల అరెస్టు
- 150గ్రాముల హెరాయిన్, 32గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

డ్రగ్స్ బానిసలైన నలుగురు నిందితులు డ్రగ్స్ సరఫరా దారులుగా అవతారమెత్తారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేస్తున్న అంతర్రాష్ట్ర డ్రగ్స్ ముఠా గుట్టును ఎస్‌వోటీ పోలీసులు రట్టు చేశారు. నలుగురు నిందితులను అరెస్టుచేసిన పోలీసులు వారిని నుంచి 150 గ్రాముల హెరాయిన్, 32 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తోపాటు రెండు వేయింగ్ మిషన్లు, రెండు ద్విచక్రవాహనాలు, ఆరు సెల్‌ఫోన్లతోపాటు రూ.2,500 నగదు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ విలువ రూ.1 కోటి ఉంటుందని పోలీసులు తెలిపారు. శుక్రవారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీపీ కే.మురళీధర్‌తో కలిసి రాచకొండ సీపీ జీ. సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన నరేంద్ర బీష్ణోయ్, ప్రవీణ్ బీష్ణోయ్, హేమరామ్, పక్కారామ్ దేవసీలు డ్రగ్స్‌కు అలవాటు పడ్డారు. హెరాయిన్‌కు బానిసలైన నిందితులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో డ్రగ్స్‌ను కొనుగోలు చేసి విక్రయించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు డ్రగ్స్ సప్లయ్ దారులతో చేతులు కలిపారు. వారి వద్ద హెరాయిన్ గ్రాముకు రూ.5 వేల నుంచి రూ.6వేలకు, ఎండీఎంఏ డ్రగ్స్‌ను రూ.2వేల నుంచి రూ.4వేల వరకు కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారం పేరుతో డ్రగ్స్‌ను బట్టలల్లో పెట్టి ప్రయివేటు బస్సులల్లో రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ కావాల్సిన వారికి, తెలిసిన వారికి డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నారు. గ్రాము డ్రగ్స్‌కు రూ.10వేల నుంచి రూ.12వేల వరకు విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్‌వోటీ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, మీర్‌పేట్ పోలీసులతో కలిసి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ ఎస్‌వోటీ పోలీసులు, మీర్‌పేట్ పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాయీ బ్రాహ్మణ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హనుమాన్ టెక్డి లోని బీసీ సాధికారత భవన్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గౌరవ అధ్యక్షురాలు అనుపమ, అధ్యక్షురాలు దుర్గారాణి, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, ప్రధాన కార్యదర్శి రేణుక, ఆర్గనై జ్ సెక్రెటరీ నవనీత, శిరీష, హరిత, ఉమారాణి అనురాధ, రాజేశ్వరిలు పాల్గొన్నారు. అధ్యక్షురాలు దుర్గారాణి మాట్లాడుతూ.. సంఘం సంస్థాగత నిర్మా ణం, భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలలో నాయి బ్రాహ్మణులు పడుతున్న ఇబ్బందులపై చర్చించామన్నారు. రాష్ట్ర కళ్యాణ ఘట్టాల్లో, పోలీస్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, జైల్లో శాఖ ఖాళీగా ఉన్న బార్బర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. నాయి బ్రాహ్మ ణులకు ఎమ్మెల్సీ, నామినేట్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్‌వాడీ కార్మికులపై ఏపీ ప్రభుత్వం విధించిన ఎస్మాను ఎత్తివేయాలి

- ఐఎఫ్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్
- రాంనగర్ చౌరస్తాలో ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా ర్యాలీ



నవతెలంగాణ - ముషీరాబాద్

ఆంధ్రప్రదేశ్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు తమ డిమాండ్స్ సాధనకై సమ్మె చేస్తున్నా కార్మికులపై జగన్ ప్రభుత్వం ఎస్మా ప్రయోగించడం అప్రజాస్వామికమని ఐఎఫ్‌టీయు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. శుక్రవారం రాంనగర్ చౌరస్తాలో ఐఎఫ్ టీయు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ కార్మికుల సమ్మెకు సంఘీభావంగా ర్యాలీ నిర్వహించి మద్దతు ప్రకటించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్ధన్, గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షు రాలు అరుణ, కార్యదర్శి డి. మల్లయ్య మాట్లాడు తూ అంగన్‌వాడీ వర్కర్స్‌కు రూ.11.500, హెల్పర్స్‌కు రూ.7000లతో జీవనాన్ని కొనసాగిం చడం ఎలా సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అంగన్వాడీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారని పేర్కొన్నా రు. ఆంధ్రాలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, ప్రజాస్వామ్య పద్ధతిలో కొనసాగుతున్న సమ్మెపై ఎస్మాను ప్రయోగించడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం పట్టించుకోలేని విధిలేని పరిస్థితులలో ఐఎఫ్‌టీయు, ఏఐటీయుసీ, సీఐటీయు జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మూడు సంఘాల అంగన్‌వాడీ యూనియన్స్ గత డిసెంబర్ 12 నుండి రాష్ట్ర వ్యాపితంగా సమ్మెకు పిలుపునిచ్చారని తెలిపారు. జనవరి 6న అప్రజా స్వామికంగా ఎస్మాను ప్రయోగించిందని, సమ్మెను 40 రోజులుగా సుమారు లక్ష మందికి పైగా అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్స్ ఎంతో దీక్షతో ముందుకు సాగుతున్నారని, అంగన్‌వాడీ కార్యకర్తలు సాగిస్తున్న న్యాయమైన సమ్మెకు ఐఎఫ్‌టీయు సంపూర్ణ మద్దతు, సంఘీ భావాన్ని ప్రకటిస్తుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరా బాద్ ఐఎఫ్‌టీయు గ్రేటర్ హైద రాబాద్ ఐఎఫ్‌టీయు నాయకులు కొర్ర మంగ్లా, మనక్క, సరో జ, లీల, వనజ, రాజమణి, కుమార్, సత్య నారా యణ, పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎం.మహేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం శ్యామ్, కే.శ్రీను, రంజాన్, సెమియా,మాల, ఫైమ తదితరులు పాల్గొన్నారు.

పోషకా విలువలు, ఆహారం చికిత్సపై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

ఆంటీజం పోషకాహారంపై అవగాహన కలిగి ఉండాలని ఫెర్నాండేజ్ హాస్పిటల్ డిపార్టుమెంట్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్ డైటిక్స్ ప్రధాన అధికారిని డాక్టర్ లత శశి అన్నారు. శుక్రవారం మహిళా విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ ప్రమాదాదేవి సెమినార్ హాల్‌లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్, హైదరాబాద్ చాప్టర్ డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ అండ్ న్యూట్రిషన్ ఆధ్వర్యంలో సెంటినరీ లెక్చర్ సిరీస్-ఏ క్లినిక్ న్యూట్రిషన్ ఆఫ్ డైట్‌పై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోషక విలువలు, ఆహారం చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. పిల్లల్లో నరాల బలహీనత వచ్చే చికిత్సలపై పోషక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా విశ్వ విద్యాలయం టీసీ డాక్టర్ విజ్ఞులత, యశోద హాస్పిటల్ ఏజీఎం డాక్టర్ కే.సునీత ప్రేమలత, మెడికోవర్ హాస్పిటల్ చీఫ్ క్లినికల్ డైటీషియన్ శ్రీలత, అపోలో హాస్పిటల్ సీనియర్ డైటీషియన్ కల్లూరి సౌమ్య, ఐఎస్‌సిఎ ప్రొఫెసర్ పి నాగరాజ రావు,ఫుడ్ అండ్ న్యూట్రిషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ హెచ్ ఓ డి పి సుమ, డాక్టర్ సంతోషి, డాక్టర్ శృతి,కోఆర్డినేటర్ డా.ప్రేమలత, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి కోటి ప్రత్యాంగీర మహాయాగం



నవతెలంగాణ-ముషీరాబాద్

జగద్గురు శ్రీ సిద్దేశ్వరానంద భారతిస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా శ్రీ సిద్దేశ్వర పీఠం కుర్తాళం ఆధ్వర్యంలో నగరంలోని ఇంద్ర పార్క్ ఎన్టీఆర్ స్టేడియంలో ఈనెల 21వ నుంచి 28వ తేదీ వరకు దేశంలోనే తొలిసారిగా 108 హోమ కుండాలతో 25వేల కిలోల ఎండుమిరపకాయలతో కోటి ప్రత్యాంగీర మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పీఠం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచెర్ల శశిబూషన్, దర్మాధికారి వల్లూరు శివకోటేశ్వర రాజు, కో ఆర్డినేటర్ మునివల్లే శ్రీనివాస్, వీర పురోహితులు మాచవోలు రమేష్ శర్మలు తెలిపారు. శుక్రవారం ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న యాగ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు యాగం, సాయంత్రం 6:30 గంటలకు భక్తి సంగీతం, శ్రీలలిత, శ్రీ విష్ణు, సౌందర్య లహరి, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణంలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు, ప్రముఖులను ఆహ్వానిస్తామని వారు తెలి పారు. ఈ కోటి ప్రత్యాంగీర మహాయాగం భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షుడిగా రమేష్ మంజల్కర్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షుడిగా రమేష్ మంజల్కర్ ను నియమించినట్లు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ వెల్లడించారు. శుక్రవారం బషీర్ బాగ్ లోని సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కు చెందిన రమేష్ మంజల్కర్ కు అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన విభాగం జాతీయ అధ్య క్షుడిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని గుంజ శ్రీనివాస్ అందజేశారు. ఆయన మాట్లాడుతూ అత్యం త వెనుకబడి ఉన్న వడ్డెర సామాజిక వర్గం అభివృద్ధికి, సంక్షేమానికి పాటు పడేందుకు యువతకు ప్రాధాన్యం ఇచ్చి వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రమేష్ మంజల్కర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సంఘం యువజన విభాగం జాతీయ అధ్యక్షుడిగా నియమించిన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్‌కు, నియామకానికి సహకరించిన వారందరి కీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్, జాతీయ మహిళా విభాగం అధ్యక్షురాలు వి. తిరుమల దేవి, ప్రధాన కార్యదర్శి జి.రేణుక, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.వి. నారాయణ, వర్కింగ్ ప్రెసిడెం ట్ పిట్ల మల్లేష్, నేతలు డి.రూప, మహేశ్వరి, ఆర్.గిరిబాబు, ఈ.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసైన తండ్రి, ఉరివేసుకొని చనిపోయిన కొడుకు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మద్యానికి బానిసైన తండ్రి తరచు తల్లితో గొడవ పడుతుండడంతో విసుగు చెందిన కొడుకు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది..మురళి, లీలావతి తనయుడు రాహుల్(15) ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. తల్లి పిర్యాదు మేరకు మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించడంతో పాటు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్ స్పెక్టర్ ఆంజనేయులు తెలిపారు.



ఐద్వా అదాలత్
సెల్: 9490098024

ఈ సమాజంలో మహిళల జీవితం అంటేనే సమస్యల వలయం. ఎటు నుండి ఎలాంటి సమస్య వచ్చి పడుతుందో ఊహించడం కష్టం. పెండ్లి తర్వాత చాలా మంది విషయంలో భర్త మంచిగా చూసుకుంటే అత్తమామలు, ఆడపడుచులు, తోటి కోడళ్ళు ఇలా ఎవరో ఒకరు సమస్యగా మారతారు. కానీ ఇక్కడ సమస్య అది కాదు. కుటుంబంలో అందరూ ఆమెను ప్రేమగా చూసుకుంటారు. ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతారు. కానీ అక్కున చేర్చుకోవల్సిన భర్త మాత్రం విచిత్రంగా ప్రవర్తిస్తున్నాడు. అలాంటి కష్టమే వచ్చింది 27 ఏండ్ల సుజాతకు. తన సమస్య నుండి ఎలా బయట పడిందో, భర్తను ఎలా మార్చుకుందో ఈ వారం తెలుసుకుందాం...

అతనిది మానసిక సమస్యే...

సుజాతది పెద్దలు కుదిర్చిన వివాహం. పెండ్లయి నాలు గేండ్లు అవుతుంది. భర్త పేరు విజయ్. వీరికి తొమ్మిది నెలల పాప ఉంది. విజయ్ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. కుటుంబంలో అందరూ కలిసి మెలిసి ఉంటారు. అత్త, మరిది ఆమెతో ఎంతో అప్యాయంగా ఉంటారు. తోటి కోడలు, బావ మాత్రం వేరేగా ఉంటారు. అయినా సుజాత అంటే ఎంతో అభిమానం. ఆడపడుచు కూడా అప్పుడప్పుడు వస్తూ పోతూ ఉంటుంది. ఆమె విజయ్ కంటే పెద్దది. సుజాతను సొంత చెల్లెల్లా చూసుకుంటుంది. ఆమెకు ఏం కావాలన్నా తనే ఇస్తుంది. అత్త కూడా కూతుర్ని ఎలా చూసుకుంటుందో కోడళ్లను కూడా అలాగే చూసుకుంటుంది. ఇప్పుడు సమస్య మొత్తం ఆమెకు భర్తతోనే.

పెండ్లయిన తర్వాత మూడు నెలలు అందరూ కలిసి మంచిగానే ఉన్నారు. తర్వాత విజయ్ 'నేను కూడా అన్నయ్యలా వేరే కాపురం పెడతా' అనడం మొదలుపెట్టాడు. అందరూ ఎంత వద్దని చెప్పినా వినిపించుకోలేదు. దాంతో అక్క వచ్చి 'అన్నయ్య కంటే వదినకు గవర్నమెంట్ ఉద్యోగం కాబట్టి ఇబ్బంది లేదు. కానీ నీ పరిస్థితి వేరు. వేరే కాపురం అంటే ఖర్చులు బాగా ఉంటాయి. నీ జీతం తక్కువ. అందులోనే ఇంటి కిరాయి కట్టుకోవాలి. ఇప్పుడంటే మీరిద్దరే. రేపు పిల్లలు పుడితే ఖర్చులు ఇంకా పెరుగుతాయి. ఇదంతా నీ వల్ల కాదు. నీకు అంతగా వేరు కాపురం పెట్టాలి అని ఉంటే తమ్ముడి పెండ్లి తర్వాత చూద్దాంలే. ఈలోపు నీ పెండ్లికి చేసిన అప్పు తీర్చుకో. ప్రతి నెలా ఐదు వేలు తెచ్చి అమ్మ చేతికివ్వు. అప్పు తీరిపోయిన తర్వాత ఓ చిన్న ఇల్లు కొనుక్కొని అందులో ఉండొచ్చు. ఇంటి అద్దె బదులు ఈఎంఐ కట్టుకోవచ్చు. అప్పుడు ఇల్లైనా మిగులుతుంది. ఇప్పుడు మాత్రం వేరు కాపురం అనే ఆలోచన పెట్టుకోకు' అని చెప్పి వెళ్ళిపోయింది.



అక్క ఎంత చెప్పినా విజయ్‌కి కలిసి ఉండటం నచ్చలేదు. ఎలాగైనా వేరే ఉండాలని మొండి పట్టుదల పట్టాడు. ఉద్యోగానికి వెళ్ళడం కూడా మానేశాడు. ఇంట్లో బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్నాడు. దాంతో 'ఈ ఇంట్లో మీరే ఉండండి, నేనూ, తమ్ముడు వెళ్ళి అన్నయ్య వాళ్ళ ఇంట్లో ఉంటాం' అని చెప్పి తల్లి వెళ్ళిపోయింది. కానీ విజయ్‌లో మాత్రం మార్పు రాలేదు. చిన్న మాట అన్నా ఉద్యోగం మానేస్తున్నాడు. పెండ్లి తర్వాత ఇప్పటికి నాలుగైదు సార్లు ఇలాగే చెప్పాపెట్టకుండా మానేశాడు. దాంతో ఈ సారి వాళ్ళ సార్ సుజాతకు ఫోన్ చేసి 'నువ్వు లెటర్ రాసి ఇస్తేనే, నేను విజయ్‌ని ఉద్యోగంలోకి తీసుకుంటాను' అన్నాడు.

తన కుటుంబం కోసం సుజాత భర్త తరపున లెటర్ రాసి ఇచ్చింది. కానీ అతనిలో మార్పు లేదు. పైగా సుజాత బంగారం మొత్తం తాకట్టు పెట్టాడు. అప్పులు కూడా బాగా చేశాడు. ఆరు నెలల నుండి ఇంటి అద్దె కూడా కట్టడం లేదు. ఇలాంటి సమస్యల మధ్యనే వాళ్ళకు పాప పుట్టింది. అయినా విజయ్‌లో మార్పు లేదు. ఉద్యోగం పూర్తిగా మానేశాడు. ఇక భరించలేక నాలుగు నెలల ముందు పెద్దల సమక్షంలో పంచాయితీ పెట్టారు. వాళ్ళ ముందు 'ఇకపై అప్పులు చెయ్యను. ఉద్యోగానికి కూడా వెళతాను' అని చెప్పాడు. కానీ అక్కడ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. ఆఫీస్‌కి వెళ్ళడం లేదు. సుజాతకు భర్తను ఎలా మార్చుకోవాలో అర్థం కాలేదు. వాళ్ళ ఖర్చులన్నీ ఆడపడుచే చూసుకుంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలిసిన వారు చెబితే సమస్య పరిష్కారం కోసం ఐద్వా లీగల్‌సెల్‌కు వచ్చింది. తన సమస్య మొత్తం చెప్పుకుని 'ఇలాంటి వ్యక్తితో నేను జీవితాంతం ఎలా ఉండాలి' అంటూ కన్నీరు పెట్టుకుంది.

మేము విజయ్‌తో పాటు ఆమె కుటుంబ సభ్యులందరినీ పిలిపించాము. సుజాత చెప్పినట్టు కుటుంబ సభ్యులందరూ ఆమెను ఎంతో బాగా చూసుకుంటున్నారు. 'మమ్మల్ని నమ్మి మా ఇంటికి వచ్చిన అమ్మాయిని మేము మంచిగా చూసుకోకపోతే ఎలా? నేను నా కోడళ్లను, కూతుర్ని ఒకేలా చూసుకుంటాను. అందుకే మేము ఉంటున్న ఇల్లు కూడా వదిలేసి మా పెద్దబ్బాయి దగ్గరకు వెళ్ళిపోయాము. సుజాత, తన బిడ్డ ఖర్చులన్నీ మా అమ్మాయే చూసుకుంటుంది. మా విజయ్ అసలేం పట్టించుకోవడం లేదు. మార్చాలని ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది. రోజు రోజుకు మరీ మొండిగా తయారవుతున్నాడు. ఎందుకిలా చేస్తున్నాడో అర్థం కావడం లేదు. ఇలా ప్రవర్తించే వారు మా కుటుంబంలో ఎవ్వరూ లేరు' అంటూ విజయ్ తల్లి చాలా బాధ పడింది.

మమ్మల్ని నమ్మి మా ఇంటికి వచ్చిన అమ్మాయిని మేము మంచిగా చూసుకోకపోతే ఎలా? నేను నా కోడళ్లను, కూతుర్ని ఒకేలా చూసుకుంటాను. అందుకే మేము ఉంటున్న ఇల్లు కూడా వదిలేసి మా పెద్దబ్బాయి దగ్గరకు వెళ్ళిపోయాము. సుజాత, తన బిడ్డ ఖర్చులన్నీ మా అమ్మాయే చూసుకుంటుంది. మా విజయ్ అసలేం పట్టించుకోవడం లేదు. మార్చాలని ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేకుండాపోయింది. రోజు రోజుకు మరీ మొండిగా తయారవుతున్నాడు. ఎందుకిలా చేస్తున్నాడో అర్థం కావడం లేదు. ఇలా ప్రవర్తించే వారు మా కుటుంబంలో ఎవ్వరూ లేరు

విజయ్‌తో మాట్లాడితే 'అతనిలో తప్పు చేస్తున్నాననే భావన ఏ మాత్రం కనిపించలేదు. ఏం అడిగినా మొండిగా సమాధానం చెబుతున్నాడు. 'మాకు ఏ అవసరం ఉన్నా మా అక్క చూసుకుంటుంది' అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడు. 'నీ భార్యా, బిడ్డలకు సంబంధించిన విషయాలు ఆమెందుకు చూసుకుంటుంది' అంటే వినిపించుకోడు. అలా కొద్దిసేపు అతనితో మాట్లాడితే ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నట్టు మాకు అనుమానం వచ్చింది. ఇదే విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు చెప్పాము. వారికి కూడా అదే అనుమానం వచ్చినట్టు చెప్పారు. వెంటనే విజయ్‌ని సైకాలజిస్ట్ దగ్గరకు తీసుకెళ్ళి కౌన్సెలింగ్ ఇప్పించమని, మంచి డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళి మందులు వాడమని చెప్పాము.

మేము చెప్పిన ప్రకారమే వాళ్ళు ఓ డాక్టర్‌ని కలిశారు. విజయ్ సైకాలజిస్ట్ దగ్గరకు వెళ్ళి కౌన్సెలింగ్ కూడా తీసుకుంటున్నాడు. ఇప్పటికి మూడు వారాలు అవుతుంది. విజయ్‌లో ఈ మధ్య కొద్దికొద్దిగా మార్పు వస్తుందని సుజాత చెప్పింది. భార్యా, బిడ్డల పట్ల బాధ్యతగా ఉంటున్నాడు. గతంలో వలె మొండిగా మాట్లాడడం లేదు. అయితే అతను పూర్తిగా మామూలు మనిషై ఉద్యోగానికి పోవడానికి ఇంకా మూడు నాలుగు నెలలు పట్టొచ్చని డాక్టర్ చెప్పారు. భర్తలో వస్తున్న మార్పుకు సుజాత చాలా సంతోషించింది. తమ్ముడి కుటుంబ ఖర్చులతో పాటు వైద్యం ఖర్చులు కూడా సుజాత ఆడపడుచే చూసుకుంటుంది. తమ్ముడి పట్ల ఇంత బాధ్యతగా ఉంటున్న ఆమెను మేము అభినందించాము. అందరూ ఇలా కోడలిని అర్థం చేసుకుంటూ, సొంత మనిషిలా భావిస్తూ, ఆమెకు అండగా నిలబడితే మహిళలు ఎలాంటి సమస్యలనైనా పరిష్కరించుకోగలరని సుజాత జీవితం నిరూపించింది.

- వై. వరలక్ష్మి,
9948794051

ఇంట్లోనే మొక్కలు పెంచండిలా...



చాలా మందికి మొక్కలు పెంచాలని అంత ఆసక్తి ఉన్నా, పెంచేందుకు స్థలం లేదని బాధపడి పోతుంటారు. అయితే అలా బాధపడే బదులు కాస్త ఆలోచించి చూస్తే... చక్కని ఆలోచనలతో చిన్న చిన్న జాగ్రత్తలతో మీ ఇంట్లో పచ్చదనాన్ని పరిచేయొచ్చు. అదెలాగంటే...

కొంత మందికి చిలుకలు, పిచుకలు పెంచుకునే అలవాటు ఉంటుంది. చిలుకల సంఖ్య పెరగడం వల్లనో ఏదైనా డామేజీ వల్లనో పక్కకు పడేసిన పంజరం ఉంటే దానిని మొక్కలు పెంచుకునేందుకు ఉపయోగించుకో వచ్చు. ఒకవేళ లేకున్నా, పంజరం బయట మార్కెట్‌లో ఉంటాయి కొని తెచ్చుకోవచ్చు. దానికి నచ్చిన రంగుల్ని వేయాలి. అందులో పట్టే పరిమాణంలో గాజు లేదా పింగాణీ పాత్రను ఎంచుకుని సారవంతమైన మట్టిని సేంద్రీయ ఎరువుతో కలిపి నింపాలి. ఆ పాత్రలో సోంపు, కొత్తిమీర, పుదీనా వంటివి మొక్కల కోసం విత్తనాలు నాటవచ్చు. దానిని ఒడి. చివరగా ఆ పంజరాన్ని ఎండతగిలే ప్రదేశంలో వేలాడదీస్తే సరి. చక్కని సువాసనతో పాటు వంటింటి అవసరాలు తీరతాయి. వీటికి బదులు తక్కువ ఎత్తులో పెరిగే పూల మొక్కల్నీ అందులో పెంచుకోవచ్చు. తీగజాతి రకాల్ని పెంచుకున్నా అందంగా కనిపిస్తాయి.

కొన్ని రకాల మొక్కలు కొద్దిపాటి ఎండ తగిలినా బతికేస్తాయి. అలాంటి మొక్కలతో పడకగదిలో పూల తోట ఏర్పాటు చేసుకోవచ్చు. ఇందుకు మాస్‌బాల్‌గా పిలిచే మట్టి ఉండల ద్వారా కావాలనుకున్న మొక్కల్ని గదిలోనే పెంచుకోవచ్చు. ముఖ్యంగా బోన్సాయ్ మొక్కల్ని ఈ తరహాలో పెంచుకోవడం చాలా సులభం. కాకుంటే వీటిని కాస్తయినా ఎండ తగిలేలా కిటికీకి దగ్గర్లో వేలాడదీస్తే సరి. అందంతో పాటు ఆరోగ్యంగానూ ఎదుగుతాయి.

ఇక పోతే వీటికి నీళ్ల సంగతి ఎలా.. ఇల్లంతా ఇబ్బందికరంగా మారుతుందేమో అనే అనుమానం రావచ్చు. అలాంటి ఇబ్బందే ఉండదు. ఇందుకోసం మాస్‌బాల్‌ను ఉపయోగించవచ్చు. ఎలాగంటే... మాస్ బాల్‌ను ఓ పావుగంట పాటు నీటిలో నానబెడితే తర్వాత యథాస్థానంలో వేలా డదీస్తే సరిపోతుంది. ఇది వారానికొకసారి చేస్తే సరి. మొక్కలకు నీటి సమస్య ఉండదు.



వీటితో పాటు పాత గాజుపాత్రలు వాడనివి చాలానే ఉంటాయి. వాటిని గ్లాస్ పెయింటింగ్‌తో అందంగా మార్చుకోవచ్చు. ఆరిన తర్వాత దాన్ని ఉంచేందుకు అందమైన ప్లేట్ ఒకదాన్ని తీసుకుని అమర్చుకుని, వాటిల్లో లక్కీ బాంబూ లేదా యారో హెడ్ వంటి తీగజాతి మొక్కలను పెంచుకోవచ్చు.

అది నిజంకాదు..

(మొదటిపేజి తరువాయి)

ఎకరాలకు నీరు వచ్చేది. పదేండ్లు దాటింది. మరో రూ.7500 ఖర్చుచేశారు. ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వలేదు. సీతారామ ప్రాజెక్టు వ్యయం పెంచి రూ.18 వేలకోట్లకు తీసుకొచ్చారు' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కృష్ణా జలాల గురించి బీఆర్‌ఎస్‌కు మాట్లాడే అర్హత లేదన్నారు. ఏ ప్రాజెక్టు చూసినా పైసల కోసమే తప్ప, నీళ్ల కోసం కాదని విమర్శించారు. నిబంధనలు పాటించని అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ హోదా అనేది దేశంలో ఎక్కడా ఇవ్వలేదని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ మాతో చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చుకుందే నీటికోసమని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి డిజైన్ చేసిన రాజీవ్‌సాగర్ ప్రాజెక్టు వ్యయం రూ.1681 కోట్లు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటికే రూ.889 కోట్లు ఖర్చుచేశారు. ఇందిరాసాగర్ మొత్తం వ్యయం రూ.1824 కోట్లు. ఉమ్మడి రాష్ట్రంలో దీనిపై ఖర్చు చేసింది రూ.1064 కోట్లు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తిచేసేందుకు ఇంకా ఖర్చు చేయాల్సింది కేవలం రూ.12 కోట్లు మాత్రమే. ఇది పట్టించుకోకుండా రీడిజైన్ పేరుతో కొత్తవి తీసుకొచ్చారు. దీనికి అదనంగా సీతమ్మసాగర్ బ్యారేజీ అని ప్రారంభించారు. దాని వ్యయం రూ.4481 కోట్లు. అంటే కేవలం రూ.1581 కోట్లతో పూర్తి కావాల్సిన ప్రాజెక్టుల వ్యయాన్ని రూ.22,981 కోట్లకు పెంచారు. వీటి కోసం టన్నెల్ అన్నారు. దాని పరిస్థితి ఏంటో తెలియడం లేదు.ఇంత దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజల సహకారం కావాలి' అని అభిప్రాయపడ్డారు.

రాహుల్ యాత్రపై అసోంలో కేసు

(మొదటిపేజి తరువాయి)

ఎఫ్ఐఆర్ దాఖలైంది. ఈ యాత్ర జిల్లా యంత్రాంగ నిబంధనలను పాటించలేదనీ, రోడ్డు భద్రత ప్రమాణాలను ఉల్లంఘించిందని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దీనిపై కాంగ్రెస్ స్పందించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేయటాన్ని తప్పుబట్టింది. దీనిని ఒక రాజకీయ ఎత్తుగడగా అసోంలో ప్రతిపక్ష నేత దేబబ్రత సైకియా అభివర్ణించారు. యాత్ర విజయవంతంతో బీజేపీ భయపడుతున్నదని తెలిపారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి రాహుల్ తలపెట్టిన 'భారత్ జోడో న్యాయ యాత్ర' గురువారం అసోంలోకి ప్రవేశించింది. కాగా, అసోంలో యాత్ర సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని రాహుల్ తీవ్రంగా విమర్శించారు. అసోంలోని హిమంత శర్మ సర్కారు బహుశా దేశంలోనే అత్యంత అవినీతి ప్రభుత్వమని ఆరోపించారు. అసోం సమస్యలను తమ యాత్రలో లేవనెత్తుతామని శివసాగర్ జిల్లాలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశిస్తూ అన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యల తర్వాతే యాత్రపై కేసు నమోదు కావటం గమనార్హం.

ఈ అంశంపై ఒక్కటిగా కొట్లాడదాం..

(మొదటిపేజి తరువాయి)

తేవాలన్న కేంద్ర ప్రతిపాదనను 2021లోనే మాజీ సీఎం కేసీఆర్ వ్యతిరేకించారని గుర్తు చేశారు. అప్పట్లో రాష్ట్ర ప్రభుత్వం తరపున తాము కొన్ని షరతులను విధించామనీ, ఇప్పటికీ కేంద్రం వాటిని ఒప్పుకోలేదని తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఇంకా తేలనప్పుడు ఉమ్మడి ప్రాజెక్టులను కేఆర్ఎంబీ పరిధిలోకి ఎలా తెస్తారు..? ఆపరేషన్ మాన్యువల్‌ను రూపొందించకుండా ఈ అంశంపై ఎలా ముందుకెళతారని ప్రశ్నించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులను తేవటాన్ని గుడ్డిగా ఒప్పుకున్నదనే వార్తలొస్తున్నాయని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదాపై కూడా రేవంత్ సర్కార్ ఇదే రకంగా వ్యవహరించిందని దుయ్యబట్టారు. కేఆర్ఎంబీ పరిధిలోకి ఉమ్మడి ప్రాజెక్టులను తెస్తే జల విద్యుత్ ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించారు. దాదాపు ఐదు వేల మిలియన్ యూనిట్ల జల విద్యుత్‌ను మనం కోల్పోవాల్సి వస్తుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీకి దరఖాస్తు పెట్టి, వాళ్ల అనుమతించే లోపు గ్రిడ్ కుప్పకూలుతుందని హెచ్చరించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులతోపాటు నాగార్జున సాగర్ ఎడమ కాల్వపై కేఆర్ఎంబీ ప్రభావం పడుతుందని తెలిపారు. హైదరాబాద్ తాగునీటి సరఫరాకు ఇబ్బందులేర్పడతాయని వివరించారు. ఇలా ఏ రకంగా చూసినా కేఆర్ఎంబీ పరిధిలోకి ప్రాజెక్టులను తీసుకురావటమనేది తెలంగాణకు ఆత్మహత్యా సదృశ్యమే అవుతుందని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమనీ, వాటి కోసం ఎంతకైనా తెగిస్తామని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

లోక్‌సభ ఎన్నికలకు ముందే జమిలిపై కమిటీ నివేదిక

(మొదటిపేజి తరువాయి)

మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మునీశ్వర్ నాథ్ భండారీని చైర్‌పర్సన్ కోవింద్ ఢిల్లీలో బుధవారం కలిశారు. అలాగే ఢిల్లీ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గొర్ల రోహిణి, మాజీ ప్రధాన ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్రతో గురువారం చర్చించారు.

జనవరి 15 వరకు కమిటీకి ప్రజల నుంచి ఈమెయిల్‌ల ద్వారా 15,000, వన్ నేషన్ వన్ ఎలక్షన్ వెబ్‌సైట్ ద్వారా మరో 12,000 ప్రతిస్పందనలు అందాయి. దాదాపు 70 శాతం మంది ప్రతిస్పందనదారులు ఏకకాల పోల్స్ ఆలోచనను సమర్థించారని తెలిపారు. ప్యానెల్ తన సూచనల కోసం ఈసీని కూడా సంప్రదించిందని, అయితే దానికి ఇంకా స్పందన రాలేదన్నారు.

గత ఏడాది అక్టోబర్‌లో జరిగిన రెండో సమావేశం తరువాత లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఏకకాలంలో మూడంచెల ఎన్నికలను నిర్వహించడంపై తమ సూచనలను కోరుతూ ఆరు జాతీయ పార్టీలు, 33 రాష్ట్ర పార్టీలకు కమిటీ లేఖ రాసిన విషయం తెలిసిందే. సూచనల సమర్పణకు గడువు గురువారంతో ముగిసింది. సీపీఐ(ఎం), సీపీఐ, డీఎంకే, టీఎంసీ, ఎంఐఎం, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్) వంటి అనేక పార్టీలు కమిటీకి సమర్పించిన ఆయా పార్టీల సూచనలలో జమిలి ఎన్నికల ప్రతిపాదనను వ్యతిరేకించాయి. కాంగ్రెస్ కూడా ఏకకాలంలో ఎన్నికలను వ్యతిరేకించింది. బీజేపీ, దాని మిత్రపక్షాలు కమిటీకి ఎటువంటి అధికారిక అభిప్రాయాన్ని వ్యక్తం చేయలేదు. అయితే గతంలో ఈ ప్రతిపాదనకు సూత్రప్రాయంగా మద్దతు ఇచ్చాయి.

జనవరి 21న కమిటీ మూడో భేటీ

ఇదిలా ఉండగా, ఆదివారం కోవింద్ ఆధ్వర్యంలో హెచ్ఎల్‌సీ మూడో అధికారిక సమావేశాన్ని నిర్వహించే అవకాశముంది. గతేడాది సెప్టెంబర్‌లో కేంద్రం ఏర్పాటుచేసిన కమిటీ గతంలో సెప్టెంబర్ 23, అక్టోబర్ 25 తేదీల్లో సమావేశమైంది.

మేం వ్యతిరేకం : మల్లికార్జున్ ఖర్గే

ఒకే దేశం, ఒకే ఎన్నిక అప్రజాస్వామ్యమని, ఆ ఆలోచన రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణానికి వ్యతిరేకమని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' అనే ఆలోచనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామనీ, ఇది ఫెడరలిజం హామీలకు విరుద్ధమైన అప్రజాస్వామిక ఆలోచన అని చెప్పారు. 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'పై కేంద్రం ఉన్నత స్థాయి కమిటీ కార్యదర్శి డాక్టర్ నితిన్ చంద్రకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాలుగు పేజీల లేఖను రాశారు.

'రాజ్యాంగం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని తారుమారు చేసేందుకు మాజీ రాష్ట్రపతి పదవిని దుర్వినియోగం చేయొద్దు' అని ప్యానెల్ చైర్‌పర్సన్ కోవింద్‌ను కోరారు. ఈ కమిటీలో ప్రతిపక్షానికి తగిన ప్రాతినిధ్యం లేదని అన్నారు. కమిటీలో వివిధ రాష్ట్రాల్లోని ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చోటు కల్పించలేదనీ, ఈ విషయంలో పక్షపాత ధోరణి అవలంబించారని విమర్శించారు. వన్ ఎలక్షన్ అనే ఆలోచనను ఉన్నత స్థాయి కమిటీ ఇప్పటికైనా విరమించుకోవాలని, దీనికి సంబంధించి ఏర్పాటైన హైపవర్ కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని విమర్శించారు. ఒకే ఎన్నికలంటూ బీజేపీ సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రయత్నిస్తోందని ఖర్గే ఆరోపించారు. రాజకీయ పార్టీల నిధుల విషయంలో పారదర్శకత పాటించాలని కోరారు.

సరెండర్ అవ్వండి

(మొదటిపేజి తరువాయి)

విధించబడింది. ఆ తర్వాత గుజరాత్ ప్రభుత్వం రెమిషన్‌ను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటంతో వారు విడుదలవటం, దీనిపై బిల్కిస్ బానో సుప్రీంకోర్టును ఆశ్రయించటంతో దోషులు తిరిగి లొంగిపోవాలని న్యాయస్థానం ఆదేశించిన విషయం విదితమే. దోషులు లొంగిపోవటానికి సుప్రీంకోర్టు విధించిన గడువు రేపటితో(జనవరి 21) ముగుస్తుంది. దోషులు దాఖలు చేసిన పిటిషన్లను సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బి.వి నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది.



ఈ కేసులో 11 మంది దోషులకు గుజరాత్ ప్రభుత్వం మంజూరు చేసిన రెమిషన్‌ను రద్దు చేస్తూ, రెండు వారాల్లోగా జైలు అధికారుల ముందు లొంగిపోవాలని సుప్రీంకోర్టు ఈ నెల 8న ఆదేశించింది. వేర్వేరు వ్యక్తిగత కారణాలతో లొంగిపోయేందుకు మరింత సమయం కావాలని ముగ్గురు దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి అభ్యర్థనలను తోసిపుచ్చిన కోర్టు.. సరెండర్ అవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.

యజమాని మోడీనా? మిశ్రానా?

(మొదటిపేజి తరువాయి)

ప్రధాని ఆలయ ప్రారంభోత్సవాన్ని రాజకీయం చేస్తున్నారని ఆరోపించిన విషయం విదితమే.

'మోడీ ప్రధాన కర్మలు నిర్వహిస్తారు'

ఈ నెల 22న జరిగే వేడుకకు మోడీ ప్రధాన కర్మలు నిర్వహిస్తారని ప్రధాన పూజారి లక్ష్మీకాంత్ దీక్షిత్ విలేకరులతో చెప్పారు. వేడుక సమయంలో ముఖ్య యజమాని ఎవరు అన్న ప్రశ్నపై ఆయన మాట్లాడుతూ.. 'మోడీ అన్ని రోజులూ ఆచారాల నిర్వహణకు అందుబాటులో ఉండరు. కాబట్టి ఈ బాధ్యత మనం మరెవరికైనా ఇవ్వాలి' అని ఆయన తెలిపారు.

'మొదటి రోజు యజమాని అయిన వ్యక్తే 22 వరకు ఉంటారు'

అయితే దీక్షిత్ వ్యాఖ్యలు మాత్రం ఆలయ నిర్మాణాన్ని పర్యవేక్షించే ట్రస్ట్ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్రకు చెందిన ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ చెప్పిన దానికి భిన్నంగా ఉన్నాయి. మోడీ యజమాని కాదనీ, ఎందుకంటే నియమించబడిన వ్యక్తి ఎనిమిది రోజుల పాటు కర్మలను నిర్వహించాల్సి ఉంటుందని డిసెంబరు 17న ఒక వార్తా ఛానెల్‌తో మాట్లాడుతూ చంపత్ రాయ్ స్పష్టం చేశారు. మొదటి రోజున యజమానిగా అయిన వ్యక్తే 22వ తేదీ వరకు యజమానిగా కొనసాగుతారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 16న ఆరెస్సెస్, ఆలయ ట్రస్ట్ సభ్యుడు మిశ్రాను యజమానిగా నియమించారు. ఆయన తన భార్య ఉషా మిశ్రాతో కలిసి ఆచారాలను నిర్వహించటం ప్రారంభించారు.

ప్రాణప్రతిష్ఠను పర్యవేక్షించే పూజారి గణేశ్వర్ శాస్త్రి మాట్లాడుతూ.. "బ్రాహ్మణ దంపతులు మిశ్రాలు యజమానులుగా ఉంటారు. అన్ని ఆచారాలను వారే నిర్వహిస్తారు. మిశ్రాతో పాటు మోడీ, ఇతరులు హాజరవుతారు" అని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. మిశ్రా 'ముఖ్య(ప్రధాన) యజమాని'గా ఉంటారనీ, మోడీ 'ప్రతీకాత్మక యజమాని'గా ఉంటారని పూజారులు శాస్త్రి, దీక్షిత్‌లు తెలిపారు. మోడీ ప్రధాన అతిథిగా ఉంటారనీ, పవిత్రోత్సవానికి ముందు వారం మొత్తం ప్రధాని అందుబాటులో లేనందున జనవరి 22కి ముందు ఆచారాలను మిశ్రా నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.

శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ప్రధాన పూజారి సత్యేంద్ర దాస్ మాట్లాడుతూ.. ముఖ్య యజమాని లేని సమయంలో ప్రధాన అతిథేయుడు ప్రాణప్రతిష్ఠ వేడుకకు కూర్చోవటానికి ముందు కొన్ని ఆచారాలను కూడా నిర్వహించాలి. మోడీ ఈ ఆచారాలను ఆచరించటం లేదనీ, అందుకే ఆయన ముఖ్య యజమానిగా ఉండరని అన్నారు. 'ప్రతి యజమానీ ప్రాయశ్చిత్ (పాపాలను వదిలించుకోవటానికి చేసే మతపరమైన చర్య), సంకల్పం(పూజలు నిర్వహించటానికి అనుమతిని అభ్యర్థించటం) ఆచారాలను నిర్వహించాలి. యజమాని కూడా గృహస్థుడై (కుటుంబాన్ని కలిగి ఉన్న వ్యక్తి) ఉండాలి. ఈ షరతులన్నింటినీ నెరవేర్చినందున మిశ్రాను ఎంపిక చేశారు' అని ఆయన తెలిపారు.

మోడీ కూడా ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగమవుతారనీ, అయితే కేవలం రాముడి విగ్రహం కండ్లను మాత్రమే ఆవిష్కరిస్తారని చెప్పారు. మిశ్రా అన్ని ఇతర కర్మలను నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగమైన పూజారులు, ఇతర వ్యక్తులు యజమాని విషయంలో విరుద్ధమైన ప్రకటనలు గందరగోళానికి దారి తీశాయి. ఇటు మీడియాలో కూడా యజమాని ఎవరు అనేదానిపై స్పష్టత కనబడటం లేదు.

తీవ్ర అధికార దుర్వినియోగం !

(మొదటిపేజి తరువాయి)

సీపీఐ(ఎం) తీవ్రంగా విమర్శించింది. ఇది అధికారాలను తీవ్రంగా దుర్వినియోగం చేయడం తప్ప మరొకటి కాదని పేర్కొంది. మధ్యాహ్నం 2.30గంటల వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కేంద్ర సంస్థలు, పారిశ్రామిక సంస్థలు మూతబడతాయని ప్రకటిస్తూ ప్రభుత్వం ఆఫీస్ మెమోరాండం జారీ చేసింది. బీజేపీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇదే విధమైన చర్యలు తీసుకున్నాయని తెలుస్తోంది. పూర్తిగా మతపరమైన కార్యక్రమంగా జరపడానికి బదులుగా ఇందులో ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే చర్యలివని పొలిట్‌బ్యూరో పేర్కొంది. తమ మత విశ్వాసాలు, వ్యవహార శైలికి సంబంధించి వ్యక్తిగత ఇష్టాలకు అనుగుణంగా ఎంపిక చేసుకునే హక్కు ఉద్యోగులకు వుంటుందని, కానీ ఇటువంటి సర్క్యులర్ జారీ చేయడం ద్వారా ప్రభుత్వం తన అధికారాలను తీవ్రంగా దుర్వినియోగం చేసిందని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ప్రభుత్వానికి ఎలాంటి మతపరమైన రంగు అంటరాదని పేర్కొంటున్న రాజ్యాంగానికి, సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రభుత్వం తీసుకుంటున్న ఇటువంటి చర్యలు వున్నాయని సీపీఐ(ఎం) పునరుద్ఘాటించింది.

మరణం లేని మహానేత అంబేద్కర్

విజయవాడ: సామాజిక చైతన్యాలవాడగా విజయవాడ కనిపిస్తున్నదని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సామాజిక సమతా భారీ బహిరంగ సభలో ఏపీ సీఎం జగన్ ప్రసంగించారు. విజయవాడ నగర నడిబొడ్డున 404 కోట్ల వ్యయంతో 125 అడుగుల అతి భారీ విగ్రహాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జగన్ శుక్రవారం ప్రసంగించారు. ఇది పేదల హక్కులకు, రాజ్యాంగ హక్కులకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని జగన్ అన్నారు. దళిత వర్గాలకు బలహీన వర్గాలకు అంబేద్కర్ గొంతుకగా నిలిచారని.. మరణం లేని మహానేత అంబేద్కర్ అని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. 'అంటరానితనం తన రూపం మార్చుకుందని.. పేదలను దూరంగా ఉంచడం మాత్రమే అంటరానితనం కాదన్నారు. పేదవారు ఇంగ్లీష్ మీడియం చదవొద్దని కోరుకోవడం కూడా అంటరానితనమేనన్నారు.

పేదలు తెలుగు మీడియంలోనే చదవాలనడం వివక్ష కాదా? అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పేదలు ఆత్మగౌరవంతో బతకొద్దని పెత్తందారు కోరుకుంటున్నారని.. పథకాల అమలులోనూ వివక్ష చూపడం అంటరానితనమేనన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద అంబేడ్కర్ విగ్రహం అని చెప్పడానికి గర్వపడుతున్నానని సీఎం జగన్ వెల్లడించారు. దళితులకు చంద్రబాబు సెంటు భూమి ఇవ్వలేదన్నారు. ఎస్సీ కులంలో ఎవరైనా పుట్టాలని అనుకుంటారా అన్న వ్యక్తి చంద్రబాబు అంటూ విమర్శలు చేశారు. దళితులంటే చంద్రబాబుకు నచ్చరని ఆయన చెప్పారు. పెత్తందారి పార్టీలకు పెత్తందారి నేతలకు పేదలు పట్టరని విమర్శించారు. 'వైసీపీ నుంచి శాసనమండలిలో 29 మంది సభ్యులు బలహీనవర్గాల వారేనని.. 8 మందిని రాజ్యసభకు పంపితే అందులో సగం ఎస్సీ, బీసీలే.. 13 జడ్పీ చైర్మెన్లలో 9 మంది బలహీనవర్గాల వారే.. ఇలాంటి సామాజిక న్యాయం మన ప్రభుత్వంలో తప్పితే ఎక్కడైనా చూశారా?.. ఎక్కడా లంచాలు లేవు, ఎక్కడా వివక్ష లేదు' అని ఏపీ సీఎం జగన్ స్పష్టం చేశారు.

చల్లారని హింస

ఇంఫాల్ : ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో అల్లర్లు చల్లారటం లేదు. ప్రతి రోజూ ఏదో ఒక రూపంలో హింస కొనసాగుతున్నది. సాయుధ దుండగులు జరిపిన దాడిలో ఇద్దరు పోలీసు సిబ్బంది మరణించిన ఒక రోజు తర్వాత మణిపూర్‌లో మళ్లీ అలజడి చెలరేగింది.రెండు వేర్వేరు కాల్పుల ఘటనల్లో మెయిటీ వర్గానికి చెందిన ఐదుగురు మరణించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. మెయిటీలు, కుకీల ప్రాబల్యం ఉన్న జిల్లాల సరిహద్దులో వేర్వేరు ప్రాంతాల్లో కాల్పులు జరిగాయి. ఫలితంగా రెండు వేర్వేరు సంఘటనల్లో కనీసం ఐదుగురు మెయిటీలు మరణించారు. బుధవారం రాత్రి లోయలోని తౌబాల్ జిల్లాలో పోలీసు సంస్థల నుంచి ఆయుధాలను దోచుకునే ప్రయత్నాలు జరిగాయి. ఇందులో ముగ్గురు బీఎస్ఎఫ్ సిబ్బందికి బుల్లెట్ గాయాలయ్యాయి.



ఆస్ట్రేలియన్ ఓపెన్ మొనగాడు, సెర్బియా యోధుడు నొవాక్ జకోవిచ్‌కు ఎదురు లేదు. మెల్‌బోర్న్ పార్క్‌లో ప్రత్యర్థులను చిత్తు చేస్తున్న సెర్బియా స్టార్ పురుషుల సింగిల్స్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరేట్లలో ఒకరు కొకొ గాఫ్ ముందంజ వేసింది. వరుస సెట్లలో విజయంతో నాల్గో రౌండ్‌కు చేరుకుంది. సిట్సిపాస్, జాన్ సిన్నర్ సహా సబలెంక సైతం మూడో రౌండ్లో అలవోక విజయాలు నమోదు చేశారు.

టైటాన్స్ ఓటమి నం.12

42-26తో బెంగళూర్ బుల్స్ గెలుపు

నవతెలంగాణ-హైదరాబాద్ : ప్రొ కబడ్డీ లీగ్ సొంత గడ్డకు చేరుకున్నా.. తెలుగు టైటాన్స్ రాత మారటం లేదు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో బెంగళూర్ బుల్స్ చేతిలో తెలుగు టైటాన్స్ 26-42తో ఏకంగా 16 పాయింట్ల తేడాతో పరాజయం పాలైంది. దీంతో ఈ సీజన్లో తెలుగు టైటాన్స్‌కు ఇది 12వ పరాజయం. మ్యాచ్ ప్రథమార్థంలో మెప్పించిన తెలుగు టైటాన్స్ కెప్టెన్ పవన్ శెరావత్ జోరుతో మూడు పాయింట్ల ముందంజలో నిలిచింది. కానీ ద్వితీయార్థంలో మూడుసార్లు కుప్పకూలిన టైటాన్స్.. వరుసగా పాయింట్లను కోల్పోయింది. బెంగళూర్ బుల్స్ తరఫున అక్షిత్, సుర్జీత్ సింగ్ రాణించారు. ఇక ప్రొ కబడ్డీ లీగ్ హైదరాబాద్ అంచె పోటీలను సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రారంభించారు.

తన్మయ్ అగర్వాల్ సెంచరీ

సిక్కిం తొలి ఇన్నింగ్స్ 79/10



హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ గ్రూప్‌లో హైదరాబాద్ హవా కొనసాగుతుంది. సిక్కింతో మ్యాచ్‌లో హైదరాబాద్ తొలి ఇన్నింగ్స్‌లో 302 పరుగుల భారీ ఆధిక్యంలో నిలిచింది. తొలి రోజు ఆటలో తొలుత సిక్కింను 27.4 ఓవర్లలో 79 పరుగులకే కుప్పకూల్చిన హైదరాబాద్.. బ్యాట్‌తో తొలి ఇన్నింగ్స్‌లో 381/3 పరుగుల భారీ స్కోరు చేసింది. తనయ్ త్యాగరాజన్ (6/25), చామ మిలింద్ (4/30) వికెట్ల జాతర చేశారు. తన్మయ్ అగర్వాల్ (137) సెంచరీతో చెలరేగగా.. రాహుల్ సింగ్ (83), రోహిత్ రాయుడు (75), తిలక్ వర్మ (70 నాటౌట్) అర్థ సెంచరీలు సాధించారు. తొలి ఇన్నింగ్స్ డిక్లరేషన్‌తో నేడే సిక్కింపై నెగ్గేందుకు హైదరాబాద్ దూకుడు ప్రదర్శించనుంది!.

సెమీస్‌లో ప్రణయ్

ఇండియా ఓపెన్ సూపర్ 750



న్యూఢిల్లీ : ఇండియా ఓపెన్ సూపర్ 750 టోర్నీలో భారత అగ్రశ్రేణి షట్లర్ హెచ్.ఎస్ ప్రణయ్ రాణిస్తున్నాడు. ఇటీవల వైఫల్యాల నుంచి కోలుకున్న హెచ్.ఎస్ ప్రణయ్ శుక్రవారం జరిగిన మెన్స్ సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లో మూడు గేముల పోరులో విజయం సాధించాడు. చైనీస్ తైపీ షట్లర్ వాంగ్ జువీపై 21-11, 17-21, 21-18తో ప్రణయ్ గెలుపొందాడు. 77 నిమిషాల పాటు సాగిన క్వార్టర్‌ఫైనల్ సమరంలో ప్రణయ్ చెలరేగాడు. తొలి గేమ్‌ను ఏకపక్షంగా గెల్చుకున్నాడు. రెండో గేమ్‌లో చైనీస్ తైపీ షట్లర్ పుంజుకుని లెక్క సమం చేశాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ప్రణయ్ చెలరేగాడు. ఆరంభంలో వెనుకంజ వేసినా.. కీలక సమయంలో ఊపందుకున్నాడు. 16-16 వద్ద స్కోరు సమం చేసి.. వరుస పాయింట్లు సాధించాడు. 21-18తో మూడో గేమ్‌ను, సెమీఫైనల్స్ బెర్త్‌ను కైవసం చేసుకున్నాడు. 8వ సీడ్ హెచ్.ఎస్ ప్రణయ్ నేడు సెమీఫైనల్లో ఆరో సీడ్ చైనా షట్లర్ షి యుకితో పోటీపడనున్నాడు.


ఉప్పల్ టెస్టుకు ఘనంగా ఏర్పాట్లు

ఇప్పటికే అమ్ముడైన 20 వేల టికెట్లు | హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

హైదరాబాద్: జనవరి 25 నుంచి ఉప్పల్ స్టేడియంలో జరుగనున్న భారత్, ఇంగ్లాండ్ తొలి టెస్టును విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు చెప్పారు. మ్యాచ్ ముంగిట, స్టేడియం ఆవరణలోని గణపతి ఆలయం, ప్రధాన పిచ్ వద్ద వేద పండితుల ఆధ్వర్యంలో అపెక్స్ కౌన్సిల్ సభ్యులతో కలిసి జగన్‌మోహన్‌రావు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. 'భారత్, ఇంగ్లాండ్ టెస్టు మ్యాచ్‌కు అభిమానుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇప్పటికే 20 వేల టికెట్లు అమ్ముడుపోయాయి.సుందరీకరణ పనులతో ఉప్పల్ స్టేడియం అభిమానులకు సరికొత్త అనుభూతి కలిగించనుంది. టెస్టు మ్యాచ్ సందర్భంగా ఎటువంటి



అసౌకర్యం కలుగకుండా కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేస్తున్నామని' జగన్‌మోహన్ రావు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌సీఏ కార్యదర్శి దేవరాజ్, ఉపాధ్యక్షుడు దల్జిత్ సింగ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బసవరాజు, చీఫ్ క్యూరేటర్ చంద్రశేఖర్ సహా గ్రౌండ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎదురులేని జకోవిచ్

- మూడో రౌండ్లో అలవోక విజయం
- సిట్సిపాస్, సిన్నర్ సైతం ముందంజ

ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

మెల్‌బోర్న్ (ఆస్ట్రేలియా)

వరల్డ్ నం.1, టాప్ సీడ్ నొవాక్ జకోవిచ్ (సెర్బియా) టాప్ గేర్‌లో దూసుకెళ్తున్నాడు. ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఇప్పటికే పది గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు సాధించిన జకోవిచ్.. రికార్డు 11వ గ్రాండ్‌స్లామ్ వేటలో వరుసగా మూడు విజయాలు నమోదు చేశాడు. మూడో రౌండ్ మ్యాచ్‌లో థామస్ మార్టిన్ (అర్జెంటీనా)పై 6-3, 6-3, 7-6(7-2)తో వరుస సెట్లలో అలవోక విజయం సాధించాడు. మెన్స్ సింగిల్స్ ప్రీ క్వార్టర్స్‌లోకి ప్రవేశించాడు. మహిళల సింగిల్స్‌లో నాల్గో సీడ్ కొకొ గాఫ్ సత్తా చాటుతోంది. స్టార్ ప్లేయర్లు ఓ వైపు నిష్క్రమిస్తున్నా.. అలవోక విజయాలతో మెప్పిస్తోంది. సహచర అమెరికా క్రీడాకారిణితో మూడో రౌండ్లో 6-0, 6-2తో కొకొ గాఫ్ ఏకపక్ష విజయం సాధించింది.

జోకర్ జోరు

పురుషుల సింగిల్స్‌లో నొవాక్ జకోవిచ్ జోరు కొనసాగుతుంది. టాప్-3 పాత ప్రత్యర్థులు ఎవరూ పోటీలో లేకపోవటంతో జకోవిచ్‌కు అంతా లాంఛనమే అన్నట్టు సాగుతోంది!. శుక్రవారం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో జకోవిచ్ వరుస సెట్లలో విజయం సాధించాడు. 6-3, 6-3, 7-6(7-2)తో అర్జెంటీనా ఆటగాడిని చిత్తు చేశాడు. మ్యాచ్‌లో 34 విన్నర్లు కొట్టిన జకోవిచ్.. 35 అనవసర తప్పిదాలు చేసినా ప్రీ క్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. తొలి రెండు సెట్లలో 30వ సీడ్ థామస్ మార్టిన్ నుంచి జకోవిచ్‌కు పెద్దగా పోటీ ఎదురు కాలేదు. కానీ మూడో సెట్‌లో మార్టిన్ గేర్ మార్చాడు. 13 గేముల మూడో సెట్‌లో 6-6తో జకోవిచ్‌తో సమవుజ్జీగా నిలిచాడు. టైబ్రేకర్‌లో 7-2తో పైచేయి సాధించిన జకోవిచ్.. మార్టిన్ కథ ముగించాడు. జకోవిచ్ 3 బ్రేక్ పాయింట్లు సాధించగా.. మార్టిన్ ఒక్క బ్రేక్ పాయింట్ కూడా నెగ్గలేదు. పాయింట్ల పరంగా జకోవిచ్ 104-80తో స్పష్టమైన ఆధిపత్యం చెలాయించాడు. 10 ఏస్‌లతో మెరిసిన జకోవిచ్ 128 నిమిషాల్లోనే లాంఛనం ముగించాడు. ఏడో సీడ్ స్టెఫానోస్ సిట్సిపాస్ (గ్రీసు) వరుస సెట్లలో గెలుపొందాడు. లుకా వాన్‌పై 6-3, 6-0, 6-4తో మూడో రౌండ్లో గెలుపొందాడు. 12 ఏస్‌లు కొట్టిన సిట్సిపాస్.. ఆరు బ్రేక్ పాయింట్లతో తిరుగులేని విజయం సాధించాడు. నాల్గో సీడ్ జానిక్ సిన్నర్ 6-0, 6-1, 6-3తో వరుస సెట్లలో సెబాస్టియన్ బేజ్‌ను ఓడించాడు. సిన్నర్ ఆరు ఏస్‌లు, ఏడు బ్రేక్ పాయింట్లతో మెరిశాడు. ఐదో సీడ్ ఆండ్రీ రూబ్లెవ్ సైతం వరుస సెట్లలో సత్తా చాటాడు. అమెరికా ఆటగాడు సెబాస్టియన్ కోర్డాను 6-2, 7-6(8-6), 6-4తో వరుస సెట్లలో మట్టికరిపించాడు. సెబాస్టియన్ 18 ఏస్‌లు కొట్టినా.. రూబ్లెవ్ 13 ఏస్‌లకు మూడు బ్రేక్ పాయింట్లను జత చేశాడు. పాయింట్ల పరంగా 106-84తో సెబాస్టియన్‌ను రూబ్లెవ్ చిత్తు చేశాడు. పదో సీడ్ లోకల్ స్టార్ అలెక్స్ 6-3, 6-3, 6-1తో కొబాలిపై గెలుపొందాడు. ఆరు బ్రేక్ పాయింట్లతో మెరిసిన అలెక్స్.. ప్రీ క్వార్టర్స్‌లో కాలుమోపాడు. 12వ సీడ్ ఆటగాడు టేలర్ ఫ్రిట్జ్ (అమెరికా) నాలుగు సెట్ల మ్యాచ్‌లో పైచేయి సాధించాడు. 3-6, 6-4, 6-2, 6-2తో ఫాబియన్‌పై విజయం సాధించాడు. 15వ సీడ్ కారెన్ కచనోవ్ 6-4, 7-6(7-4), 4-6, 7-6(7-5)తో థామస్‌పై విజయం సాధించాడు. మరో మ్యాచ్‌లో 16వ సీడ్ బెన్ షెల్టన్‌ను ఐదు సెట్ల పోరులో 20వ సీడ్ ఆడ్రియన్ మన్నారినో 7-6(7-4), 1-6, 6-7(2-7), 6-3, 6-4తో ఉత్కంఠ విజయం సాధించాడు.



కొకొ గాఫ్ గర్జన

మహిళల సింగిల్స్‌లో టైటిల్ ఫేవరేట్లు ఒకరొకరుగా టోర్నీ నుంచి నిష్క్రమిస్తుండగా నాల్గో సీడ్ కొకొ గాఫ్ మాత్రం వరుసగా ఏకపక్ష విజయాలు సాధిస్తోంది. శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌లోనూ కొకొ గాఫ్ గర్జించింది. సహచర అమెరికా క్రీడాకారిణి అలిసియ పార్క్స్‌పై 6-0, 6-2తో గెలుపొందింది. మూడు ఏస్‌లు సంధించిన గాఫ్.. ఐదు బ్రేక్ పాయింట్లతో చెలరేగింది. పాయింట్ల పరంగా 56-29తో గాఫ్ ఆధిపత్యం చెలాయించింది. రెండో సీడ్ అరినా సబలెంక సైతం ప్రీ క్వార్టర్స్‌కు చేరుకుంది. 6-0, 6-0తో 28వ సీడ్ లెసియను చిత్తుగా ఓడించింది. ఆరు బ్రేక్ పాయింట్లు సాధించిన సబలెంక.. రెండు సెట్లలోనూ ఒక్క గేమ్‌ను కూడా కోల్పోలేదు. వరుసగా ఆరు సర్వ్‌లు నిలుపుకుని, ఆరు సర్వ్‌లను బ్రేక్ చేసి లాంఛనం ముగించింది. 9వ సీడ్ చెక్ రిపబ్లిక్ భామ బార్బర క్రెజికోవ 4-6, 7-5, 6-3తో పోరాడి నిలిచింది. ఆసీస్ అమ్మాయి స్టార్మ్ హంటర్‌ను మూడు సెట్ల మ్యాచ్‌లో ఓడించింది. 8 ఏస్‌లు కొట్టిన బార్బరా.. నాలుగు బ్రేక్ పాయింట్లతో పైచేయి సాధించింది. అనస్తాసియ జకరోవపై 4-6, 7-5, 6-4తో ఫ్రెంచ్ మూడు సెట్ల పోరులో గెలుపొందింది. పదో సీడ్ బ్రెజిల్ అమ్మాయి మియాను 7-6(9-7), 6-3తో మరియా మట్టికరిపించింది. మహిళల సింగిల్స్‌లో మరో మ్యాచ్‌లో అమెరికా అమ్మాయి ఆమంద అనిసిమోవ 7-5, 6-4తో వరుస సెట్లలో స్పెయిన్ అమ్మాయి పౌలా బడోసాను ఓడించింది. ఆమంద నాలుగు ఏస్‌లు సంధించటంతో పాటు ఐదు సార్లు ప్రత్యర్థి సర్వ్‌ను బ్రేక్ చేసింది. మిర్రా ఆండ్రీవ 1-6, 6-1, 7-6(10-8)తో డయానె పెర్రీని ఓడించింది. తొలి రెండు సెట్లు ఏకపక్షంగా చెరోకరు సొంతం చేసుకోగా.. నిర్ణయాత్మక మూడో సెట్‌లో ఉత్కంఠ రేగింది. 6-6తో స్కోరు సమం అయ్యింది. సూపర్ టైబ్రేకర్‌లో 10-8తో పైచేయి సాధించిన మిర్రా ఆండ్రీవా ప్రీ క్వార్టర్‌ఫైనల్ బెర్త్ దక్కించుకుంది.

దేశాన్ని కదిలించిన సంఘటనతో మట్కా



వరుణ్ తేజ్

వరుణ్ తేజ్, కరుణ కుమార్ కాంబోలో రూపొందుతున్న చిత్రం 'మట్కా'. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన ఓ భారీ సెట్‌లో షూటింగ్ జరుగుతోంది. శుక్రవారం వరుణ్ తేజ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మట్కా ప్రిమైజ్‌ని చూపించడానికి ఓపెనింగ్ బ్రాకెట్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు.

కథానాయకుడు గ్రామోఫోన్‌లో మ్యూజిక్‌ని ప్లే చేయడంతో ఇది ఓపెన్ అవుతుంది. ఇది రెండు వేర్వేరు టైమ్‌లైన్‌లలో పాత్రలని ప్రజెంట్ చేస్తోంది. నవీన్ చంద్ర గ్యాంగ్‌స్టర్‌గా కనిపించగా, పి రవిశంకర్ పోలీస్ ఆఫీసర్‌గా కనిపించాడు. కథానాయకుడు చైల్డ్ వుడ్ పోర్షన్‌లో కబడ్డీ ఆడుతూ కనిపించారు. అతను గ్యాంబ్లింగ్ మాఫియాకు అధిపతిగా ఎదుగుతాడు. సిగార్ తాగుతూ ఎవరికో ఫోన్‌లో 'ప్రామిస్' అనడం ఆసక్తికరంగా ఉంది. క్లిప్‌లో వరుణ్ తేజ్‌ని పూర్తిగా చూపించనప్పటికీ, చాలా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌ను పోషించడానికి ఆయన పూర్తిగా మేకోవర్ అయినట్లు అర్థమైంది. డ్రెస్సింగ్ కూడా 80ల నాటి ఫ్యాషన్ స్టయిల్‌ని పోలి ఉంది. వరుణ్ తన హావభావాలు, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఇంటెన్స్‌ని తీసుకొచ్చారు.

1958, 1982 మధ్య జరిగే కథ కాబట్టి, 50ల నుండి 80ల వరకు ఉన్న వాతావరణాన్ని రీక్రియేట్ చేయడంలో దర్శకుడు కరుణ కుమార్ విజయం సాధించారు. మొత్తం మీద ఓపెనింగ్ బ్రాకెట్ క్యురియాసిటీని పెంచింది. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటన ఆధారంగా ఈ కథను రూపొందించారు. 24 ఏళ్లగా సాగే కథతో వరుణ్ తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌లలో కనిపించనున్నారు అని చిత్ర బృందం తెలిపింది.

వరుణ్ తేజ్ సరసన నోరా ఫతేహి, మీనాక్షి చౌదరి హీరోయిన్స్‌గా నటిస్తుండగా, నవీన్ చంద్ర, కన్నడ కిషోర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమా విడుదల కానుంది.



హన్సిక

హన్సిక హీరోయిన్‌గా రాజు దుస్సా దర్శకత్వంలో రుద్రాన్ష్ సెల్యులాయిడ్స్, మాంక్ ఫిలిమ్స్ పతాకాలపై బొమ్మక్ శివ నిర్మిస్తున్న సినిమా '105 మినిట్స్'. గతంలో విడుదలైన మోషన్, పోస్టర్ థీమ్ సాంగ్‌కి మంచి స్పందన లభించగా ఇప్పుడు విడుదలైన ట్రైలర్ సినిమా పైన అంచనాలను పెంచేస్తోంది. వినూత్న రీతిలో హన్సిక సినిమాలో చేసిన అదే క్యారెక్టర్ గెటప్‌లో స్టేజ్ పైకి వచ్చి ట్రైలర్‌ని రిలీజ్ చేయడం చాలా కొత్తగా అనిపించింది. ఒకే క్యారెక్టర్ని ఒకే షాట్లో చిత్రీకరించబడిన మొట్టమొదటి ప్రయోగాత్మక చిత్రంగా దీన్ని నిర్మించారు. పనోరమ స్టూడియో ద్వారా ట్రైలర్ రిలీజ్ చేయటంతోపాటు ఈనెల 26న సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్టు మేకర్స్ ప్రకటించారు.

భిన్న ప్రయోగాత్మక చిత్రం

ఈ సందర్భంగా కో ప్రొడ్యూసర్ సుమన్ మాట్లాడుతూ, 'మంచి కంటెంట్ ఉన్న థియేటర్ సినిమా ఇది. ప్రస్తుతం ఈ సినిమాని తెలుగులోనే వరల్డ్ వైడ్ రిలీజ్ చేసి తర్వాత డిఫరెంట్ లాంగ్వేజస్‌లో పాన్ ఇండియా లెవెల్‌లో తీసుకొస్తాం' అని తెలిపారు. 'ఈనెల 26న ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకొస్తున్నాం' అని దర్శకుడు రాజు దుస్సా అన్నారు. హీరోయిన్ హన్సిక మాట్లాడుతూ, 'ఇదొక కంప్లీట్ ఎక్స్‌పరిమెంటల్ ఫిలిం. 34 నిమిషాల షాట్‌ని సింగిల్ టేక్‌లో చేయడం అనేది నాకు ఒక కొత్త అనుభూతినిచ్చింది. ఇలాంటివి ఈ సినిమాలో చాలా ఉన్నాయి' అని అన్నారు.

నవచిత్రం

ప్రతీ అవకాశాన్ని వరంలా భావించా



నరేష్

'నటుడిగా 50 ఏళ్ళ సినీ ప్రయాణం పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇదంతా ప్రేక్షకులు ప్రేమాభిమానాలు వలనే సాధ్యమైంది. నా జీవితాంతం సినీ పరిశ్రమకు సేవ చేస్తాను' అని నటుడు నరేష్ వికె అన్నారు. నటుడిగా నరేష్ సినీ ప్రయాణం మొదలై విజయవంతంగా 50 ఏళ్ళు పూర్తవుతోంది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, '9 యేటా 'పండంటి కాపురం' లాంటి అద్భుతమైన చిత్రంతో ఆరంగేట్రం చేశాను. అనుకోకుండా అమ్మ 'ప్రేమ సంకెళ్ళు', జంధ్యాల 'నాలుగు నాలుగు స్తంభాలాట'లో హీరోగా నటించాను. 'నాలుగు స్తంభాలాట'తో నాకు అద్భుతమైన కెరీర్ స్టార్ట్ అయ్యింది. జంధ్యాల, అమ్మ(విజయనిర్మల), విశ్వనాథ్, బాపు, రమణ, ఈవీవీ సత్యనారాయణ, వంశీ, రేలంగి నరసింహరావు.. ఇలాంటి మహనీయులతో పని చేసే అదృష్టం దొరికింది. వీరందరూ నా విజయానికి పునాది వేశారు. రీసెంట్‌గా 'సామజవరగమన', 'మళ్ళీ పెళ్ళి', 'ఇంటింటి రామాయణం', 'మాయాబజార్' విజయాలు సాధించి మంచి బూస్టప్ ఇచ్చాయి. ఇకపై కూడా భిన్న పాత్రలతో అలరిస్తూనే ఉంటాను' అని అన్నారు.

విలాసం కన్నా అవసరం గొప్పది

అర్జున్ కళ్యాణ్, కుషిత కల్లాపు జంటగా నటించిన చిత్రం 'బాబు'. ట్యాగ్ లైన్ 'నెంబర్ వన్ బుల్ షిట్ గై'. డీడీ క్రియేషన్స్ బ్యానర్ పై దండు దిలీప్ కుమార్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎంఎల్ఆర్ (లక్ష్మణ్ వర్మ) ఈ సినిమాకు దర్శకుడు. విలాసం కన్నా అవసరం గొప్పది అనే కథాంశంతో ఈ సినిమాని తెరకెక్కించారు. ఫ్యామిలీ ఎమోషనల్ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉండబోతోంది. ప్రస్తుతం ఈ మూవీ అన్ని కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. త్వరలోనే విడుదలకు సిద్ధం కానుంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. తెలుగు, తమిళ్, కన్నడ భాషల్లో రాబోతోన్న ఈ చిత్రంలో ఎంఎల్ఆర్, సోనాలి, మురళీధర్ గౌడ్, భద్రం, జబర్దస్త్ అప్పారావు, రవి వర్మ, సునీత మనోహర్, అశోక్ వర్ధన్, భద్రి జార్జి తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం : పవన్, కెమెరామెన్ : పీఎస్ మణికర్నన్, ఎడిటర్ : డి.వెంకట్ ప్రభు.



కుషిత కల్లాపు, అర్జున్ కళ్యాణ్

ఈ స్థాయి కలెక్షన్లకు మహేష్‌బాబు ఇచ్చిన ధైర్యమే కారణం



సూర్యదేవర నాగవంశీ

'అతడు', 'ఖలేజా' వంటి కల్ట్ క్లాసిక్ సినిమాల తర్వాత మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో వచ్చిన మూడో సినిమా 'గుంటూరు కారం'. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ పతాకంపై ఎస్.రాధాకృష్ణ (చినబాబు) నిర్మించారు. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా నటించిన ఈ చిత్రం భారీ అంచనాలతో సంక్రాంతి కానుకగా ఈనెల 12న విడుదలైంది. మొదటి వారంలోనే ఈ సినిమా రూ.212 కోట్లకు పైగా గ్రాస్ రాబట్టి సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో నిర్మాత ఎస్.నాగవంశీ మీడియాతో మాట్లాడారు.

తప్పు అని నిరూపించింది.

మా సినిమా విడుదలై నిన్నటితో వారం రోజులు అయింది. కొందరి అంచనాలను తప్పు అని నిరూపిస్తూ ఈ సినిమా భారీ వసూళ్లను రాబట్టింది. ఈ సినిమా చాలా బాగా పర్ఫామ్ చేసింది. బయ్యర్లు అందరూ బ్రేక్ ఈవెన్‌కి చేరువయ్యారు. సినిమాకి ఇంత మంచి ఆదరణ లభిస్తుండటంతో చాలా మందిలో ఉన్న అపోహలను తొలగించాలని మీడియా ముందుకు వచ్చాను. రివ్యూలు సినిమాపై ఎటువంటి ప్రభావం చూపలేదు.

వసూళ్ళే చెబుతున్నాయ్..

విడుదలైన రోజు ఉదయం కొందరు సోషల్ మీడియా ద్వారా ప్రేక్షకులను గందరగోళానికి గురిచేసే ప్రయత్నం చేశారు. కానీ కుటుంబ ప్రేక్షకులు, సాధారణ ప్రేక్షకులు ఎప్పుడైతే సినిమాకి రావడం మొదలుపెట్టారో సాయంత్రానికి ఒక్కసారిగా టాక్ మారిపోయింది. ఇది నేను చెప్పడం కాదు.. ఇప్పటిదాకా సాధించిన వసూళ్లే చెబుతున్నాయి. కుటుంబ ప్రేక్షకులు సినిమాని బాగా ఎంజాయ్ చేస్తున్నారు. తల్లీకొడుకుల సెంటిమెంట్ బాగా వర్కౌట్ అయింది. అందుకే ఈ స్థాయి వసూళ్లు వస్తున్నాయి. సినిమాపై నెగటివ్ కోసం కొందరు కావాలని టార్గెట్ చేశారనే అభిప్రాయాలున్నాయి. అర్ధరాత్రి ఒంటి గంట షోలు వేయటం వల్ల కూడా కాస్త మిస్ లీడ్ అయ్యారని అనిపించింది. దీనిని ఫ్యామిలీ సినిమాగా ముందు మేము ప్రేక్షకుల్లోకి బలంగా తీసుకెళ్లలేదు. ఇది పక్కా మాస్ ఫిల్మ్ అనుకొని, అభిమానులు ఏమైనా కాస్త నిరాశ చెందరేమో అనిపించింది. ఇప్పుడు సినిమా ఫలితం పట్ల మేము చాలా సంతోషంగా ఉన్నాం. మా సినిమాని ఆదరిస్తూ బయ్యర్లను నిలబెట్టిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు.

ఏ మాత్రం ఆందోళన పడలేదు

ఇక మా హీరో మహేష్ బాబు మొదటి నుంచి ఈ సినిమా పట్ల చాలా నమ్మకంగా ఉన్నారు. మొదటి రోజు కొందరి నుంచి నెగటివ్ రివ్యూలు వచ్చినా ఆయన ఏమాత్రం ఆందోళన చెందలేదు. రేపటి నుంచి ఈ సినిమా వసూళ్లు ఎలా ఉంటాయో చూడండి అంటూ మాకు భరోసా ఇచ్చారు. ఆయన అంచనానే నిజమైంది. ఆయన ధైర్యమే ఈ సినిమాకి ఈ స్థాయి వసూళ్లు రావడానికి కారణమైందనిపించింది.

ఈ విజయాన్ని ఇచ్చిన ప్రేక్షకులకు ధన్యవాదాలు



హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరీస్ '#90'- 'ఏ మిడిల్ క్లాస్ బయోపిక్'. ఎంఎన్ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మించగా, నవీన్ మేడారం సమర్పించారు.

ఈటీవీ విన్ వేదికగా ఈనెల 5 నుంచి స్ట్రీమింగ్ అవుతున్న ఈ వెబ్ సిరీస్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించి ఘన విజయాన్ని సాధించింది.

ఈ నేపథ్యంలో మేకర్స్ నిర్వహించిన గ్రాండ్ సక్సెస్ మీట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూ, 'నేను చేసిన 'మిస్సమ్మ' అప్పటికీ ఇండియన్ టాప్ 50 సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇవాళ ఇండియన్ ఓటీటీలో టాప్5 లో ఉండటానికి అన్ని క్యాలిటీస్ వున్న వెబ్ సిరిస్ ఇది. ఈ ఒక్క సిరీస్‌తో ఐదు లక్షల సబ్‌స్క్రైబర్స్ రావడం మాములు విషయం కాదు. ఆదిత్య అద్భుతంగా రాశాడు. ఈ సక్సెస్ క్రెడిట్ తనదే. నా కెరీర్‌లో మెమరబుల్‌గా నిలిచిపోతుంది. అన్ని పాత్రలకు మంచి పేరు వచ్చింది. ఈటీవీ విన్‌కి, ఇంత గొప్ప విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు' అని అన్నారు. 'దర్శకుడు ఈ కథ చెప్పినపుడు తప్పకుండా అందరికీ కనెక్ట్ అవుతుందనే నమ్మకం కుదిరింది. అది ఈరోజు నిజం కావడం ఆనందంగా ఉంది' అని వాసుకి చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.